అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 07-08-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 219 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50

ప్రజల ఆకాంక్షలకు నిలువుటద్దం

9వ వార్షికోత్సవం



తెలంగాణలో ప్రజా చైతన్యం చాలా ఎక్కువ. 1948 సాయుధ రైతాంగ పోరాట కాలం నుంచే దానికి ఒక పూర్తి ప్రాతిపదిక లభించిందని చెప్పొచ్చు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత ఏర్పడిన నవతెలంగాణ పత్రిక... తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, ప్రయోజనాలను కాపాడటంలో, ప్రతిబింబించడంలో, ప్రజలను చైతన్యం చేయడంలోనే కాదు, ప్రజాసమస్యలను ప్రభుత్వాలకు తెలియజేయడంలోనూ జయప్రదమవుతోందని నేను భావిస్తున్నాను. దశాబ్దకాలంలో నవతెలంగాణ పత్రిక తన పేరుకు తగ్గట్టుగానే ఒక కొత్త తెలంగాణ నిర్మాణానికి కావాల్సిన భౌతిక, సైద్ధాంతిక, మేధోపరమైన ప్రాతిపదిక ఏర్పాటుచేయడంలో తనవంతు కృషి చేస్తోంది. వార్తల పరంగానే కాక విశ్లేషణలు, బ్యానర్ ఐటమ్స్, శీర్షికల్లో తెలంగాణతనం కనబడుతుంది. ఇది తెలంగాణ ప్రజలు పత్రికను ఓన్ చేసుకోవడానికి దోహదపడుతోంది. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. మరోవైపు ఫీచర్స్ ద్వారా సోపతి, దర్వాజల్లో ఇస్తున్న కథనాలు, వ్యాసాలు సాహిత్య లోకానికే కాక ప్రజలందరికీ ఉపయోగపడుతున్నాయి. మానవిలో ఉమెన్ ఏటీవర్స్ పరిచయాలు, ముఖ్యంగా తెలంగాణ మహిళల గురించి వచ్చిన కథనాలు గొప్ప చైతన్యాన్ని ప్రజలకందిస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు. జోష్‌లో ప్రచురించే కథనాలు యువతరాన్ని ఆలోచింపచేస్తున్నాయి.

ఇక ముందు కూడా నవతెలంగాణ యాజమాన్యం సైద్ధాంతికంగా ఏ ప్రజల కోసం, ఏ ఆశయాల కోసం కట్టుబడి ఉందో ఆ లక్ష్య సాధనలో మరింత పదునుగా కొనసాగుతుందని భావిస్తున్నాను. దానికి తోడు ఇప్పుడు కొనసాగుతున్న తెలంగాణ తత్వం మరింత లోతుల్లోకి వెళ్లి విస్తృతం అవుతుందని ఆశిస్తున్నాను. నవతెలంగాణ పూర్తి స్థాయి తెలంగాణ పత్రికగా రూపొందుతున్న స్థితికి నేనే ప్రత్యక్ష సాక్షిని. ఇలాంటి మార్పులకు కారణమైన సంపాదకులకు, సంపాదకవర్గ సభ్యులకు, యాజమాన్యానికి, విలేకర్లకు, ఉపసంపాదకులకు, అందరికీ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- మామిడి హరికృష్ణ సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ

కేరళ ప్రజల సమైక్యతా తీరు భేష్

ప్రశంసించిన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : కేరళలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ప్రజలంతా ఒకే తాటిపై నిలిచి పోరాడటాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ప్రశంసించింది.ఒకవైపు బాధితులకు సహాయ సహకారాలు అందిస్తూనే మరోవైపు ప్రజల పునరావాసం ...15లో

24వ పార్టీ మహాసభ

తమిళనాడులోని మదురైలో వచ్చే ఏడాది ఏప్రిల్ 2 నుంచి 6 వరకు సీపీఐ(ఎం) 24వ పార్టీ మహాసభలను నిర్వహించేందుకు పొలిట్‌బ్యూరో ఆమోదం తెలియచేసింది.



ఆర్సీఎం విస్తరణ

హైదరాబాద్‌లో మరిన్ని ఉద్యోగాలు

కంపెనీ ప్రతినిధులతో సీఎం బృందం చర్చలు సఫలం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీఎం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీఎం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలోని కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపింది. ఆర్సీఎం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే రెండేండ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనున్నది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీఎం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రయివేటు ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తున్నది. ప్రత్యేకంగా డేటా మేనేజ్‌మెంట్, డేటా స్ట్రాటజీలో ఆ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్‌ని కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ ...15లో

బంగ్లా పార్లమెంట్ రద్దు

నోబెల్ గ్రహీత యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం



ఢాకాలోని బంగ్లాదేశ్ ప్రధాని నివాసం వద్ద నిరసనకారులు

పలు ప్రాంతాల్లో అవామీ లీగ్ కార్యాలయాలకు నిప్పు

హసీనాకు భారత్ సాయం

ఢాకా : విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రధాని హసీనా రాజీనామా చేసి దేశం వీడివెళ్లడంతో బంగ్లాదేశ్‌లో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించేందుకు నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ అంగీకరించారు. "విద్యార్థులు తీవ్రంగా ఆందోళనలు చేస్తున్నారు. అందుకు వారు మూల్యం కూడా చెల్లించారు. విద్యార్థులే ఇంతలా త్యాగాలు చేస్తే, నేను కూడా కొంత బాధ్యత తీసుకుంటాను. ఈ తాత్కాలిక ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా వుంటాను." అని ఆయన పేర్కొన్నారు. ఆర్మీ నేతృత్వంలో లేదా ఆర్మీ మద్దతు గల ఏ ప్రభుత్వాన్ని ఆమోదించేది లేదని విద్యార్థి సంఘాలు స్పష్టం చేయడంతో యూనస్ నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. యూనస్ ఎంపికను విద్యార్థి సంఘాలు కూడా ఆమోదించాయి. తాత్కాలిక ప్రభుత్వ కూర్పుపై ...3లో

హోటల్‌కు నిప్పు

24మంది సజీవ దహనం



వివరాలు 3లో..

ఇది ప్రజా తిరుగుబాటు

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

నిరంకుశవాద, అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థుల నేతృత్వంలో ప్రజలు సాగించిన తిరుగుబాటుతో బంగ్లాదేశ్‌లో ప్రధాని షేక్ హసీనా పదవీచ్యుతురాలైదని, ఆమె ప్రభుత్వం కుప్పకూలిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పేర్కొంది. ప్రజా నిరసనలు, ఆందోళనలను దారుణంగా అణచివేయడం వల్ల 300మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. దేశంలో శాంతి సుస్థిరతలను పునరుద్ధరించేందుకు ప్రజాస్వామ్య, లౌకికవాద శక్తులు సమైక్యంగా కలిసి కృషి చేయాల్సి వుందనీ. విదేశీ శక్తుల మద్దతుతో లబ్ది పొందాలని చూస్తున్న మితవాద, ఛాందసవాద శక్తుల నీచపుటెత్తుగడలను తిప్పికొట్టాలంటే ఇది తప్పనిసరని సూచించింది.

ట్యాక్స్ టెర్రరిజం

ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ తగ్గించాలి

పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రజలపై భారాలు మోపటం తగదని, ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ప్రతిపక్ష ఇండియా ఫోరం పార్టీల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్ భవనం మకర ద్వారం ముందు 'ట్యాక్స్ టెర్రరిజం' ప్లకార్డులను ప్రదర్శించారు. జీఎస్టీ తగ్గించాలని నినాదాల హెూరెత్తించారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18 శాతం జీఎస్టీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, అమ్రారామ్, రాధాకృష్ణన్, వెంకటేషన్, టీఎంసీ, ఆప్, ఎస్పీ, ఆర్జేడీ, డీఎంకే తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, మల్లు రవి, రామసహాయం, చామల కిరణ్ కుమార్, అనిల్ కుమార్ యాదవ్‌లు పాల్గొని కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, టీఎంసీ నేత డెరిక్ ఒబ్రెయిన్ సోమవారం ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తిన విషయం తెలిసిందే. అధిక పన్ను ప్రజలకు భారంగా మారుతున్నట్టు రాజ్యసభలో జీరో అవర్‌లో ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఇదే రకమైన డిమాండ్ చేసినట్టు ఆయన ఆర్థిక మంత్రికి ...15లో

నోటిఫికేషన్ ప్రకారమే ఉపాధ్యాయ నియామకాలు?

ప్రస్తుత రిజర్వేషన్ల ఆధారంగానే డీఎస్సీ ఫలితాలు

పాఠశాల విద్యాశాఖ అధికారుల సమాలోచన

ఎస్సీ వర్గీకరణ మార్గదర్శకాలు వచ్చాక అమలుపై స్పష్టత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలవుతుందా? లేదా?అన్న ప్రశ్న అందరిలోనూ తలెత్తుతున్నది. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణను వర్తింపజేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. అవసరమైతే ఆర్డినెన్స్ తెచ్చి అమలు చేస్తామన్నారు. దీంతో డీఎస్సీ నోటిఫికేషన్‌కూ ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని అందరూ ఆశించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు మాత్రమే వచ్చింది. దాని ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందించి విడుదల చేయాలి. అయితే ఇప్పటి వరకు అవి విడుదల కాలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులు అమెరికా పర్యటనలో ఉన్నారు. వారు తిరిగి తెలంగాణకు వచ్చిన తర్వాతే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు ...15లో

వీరోచిత వినేశ్

అజేయ జపాన్ రెజ్లర్ సుసాకిపై అసమాన విజయం

ఫైనల్లో అడుగు..కనీసం రజతం ఖాయం



భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ చరిత్ర సృష్టించింది. రెజ్లింగ్‌లో మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగం ఫైనల్లోకి చేరుకుని భారత్‌కు కనీసం సిల్వర్ మెడల్ ఖాయం చేసింది. మూడోసారి ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్ నేడు పసిడి పోరులో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఫైనల్‌కు చేరుకునే క్రమంలో వినేశ్ ఫోగట్ అసమాన విజయాలు నమోదు చేసింది. ఒకే రోజు మూడు బౌట్లలో దిగ్గజ రెజ్లర్లను మట్టికరిపించింది. ఓటమెరుగని రెజ్లింగ్ శిఖరం, జపాన్ స్టార్ యు సుసాకిని ప్రీ క్వార్టర్స్‌లో పడగొట్టిన వినేశ్ ఫోగట్.. క్వార్టర్‌ఫైనల్లో ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానా, సెమీఫైనల్లో క్యూబా రెజ్లర్ లోపేజ్‌లపై మెరుపు విజయాలు నమోదు చేసింది. ఒలింపిక్స్ ముంగిట సాధన పక్కనపెట్టి.. బిజెపి మాజీ ఎంపీ, భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులపై నిరసన గళం ఎత్తిన వినేశ్ ఫోగట్ దాదాపుగా ఏడాదికి పైగా వీధుల్లోకి వచ్చి పోరాటం చేసింది. మహిళా రెజ్లర్లకు న్యాయం చేకూర్చే పోరాటంలో దేశ వ్యవస్థ ఫోగట్‌ను ఓడించినా... నేడు పారిస్‌లో దంగల్‌తో దేశం గర్వపడే ప్రదర్శన చేసింది వినేశ్ ఫోగట్. హ్యాట్సాఫ్ వినేశ్ ఫోగట్.

వివరాలు 16లో..

కవితతో కేటీఆర్, హరీశ్‌రావు

ములాఖాత్..

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బెయిల్ పిటిషన్ విత్ డ్రా

సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఎమ్మెల్సీ కవిత



(ఫైల్)

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్‌లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రౌస్ అవెన్యూ కోర్టుకు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకున్నారు. ఈ కేసులో ఆమె సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్టు సమాచారం. మంగళవారం తీహార్ జైల్‌లో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ కవితతో ములాఖత్ అయ్యారు. దాదాపు 15 నిమిషాలు వారు ఆమెతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కవిత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే న్యాయ పరంగా అందించాల్సిన సహాయంపై చర్చించారు.అయితే కవిత బెయిల్ పిటిషన్‌పై ఇప్పటికే రెండు సార్లు కేసు విచారణ వాయిదా పడింది. చివరిసారిగా సోమవారం విచారణ జరగాల్సి ఉండగా సీనియర్ న్యాయవాది రాలేదని, మరో తేదీన వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని కవిత తరఫున అడ్వొకేట్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై న్యాయమూర్తి అసంతృప్తిని వ్యక్తం చేశారు. మరోసారి వాయిదా వేయలేమని, ఆగస్టు 7న తుది వాదనలు ...15లో

9 జిల్లాల్లో ఇంజినీరింగ్ కాలేజీల్లేవు

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌లోనే కేంద్రీకృతం | మూడు జిల్లాల్లోనే 62 శాతం కళాశాలలు

- గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక విద్య దూరం
- చదవాలంటే పట్టణాలకు రావాల్సిందే
- సీఎస్ఈ అనుబంధ కోర్సులకే గిరాకీ
- సివిల్, మెకానికల్‌కు ఏటా తగ్గుతున్న ఆదరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో తొమ్మిది జిల్లాల్లో ఇంజినీరింగ్ కాలేజీలే లేవంటే అతిశయోక్తి కాదు. కానీ ఇదే నిజం. 24 జిల్లాల్లోనే ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య అందనిద్రాక్షగానే ఉన్నది. తెలంగాణ ఆవిర్భవించి పదేండ్లు దాటినా ఇంజినీరింగ్ విద్య గ్రామీణ ప్రాంతాలకు విస్తరించకపోవడం గమనార్హం. బీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నెలకొల్పింది. అదే తరహాలో జిల్లాకో ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీని మాత్రం స్థాపించలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ విద్యను అందుబాటులోకి తేవడం పట్ల గత ప్రభుత్వం వివక్షను ప్రదర్శించింది. 2023-24 విద్యాసంవత్సరంలో మొత్తం 178 ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. వాటిలో హైదరాబాద్‌లో 21, మేడ్చల్ మల్కాజిగిరిలో 45, రంగారెడ్డిలో 41 కాలేజీలు కలిపి 107 (60.11 శాతం) కాలేజీలు ఈ మూడు జిల్లాల్లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. ప్రస్తుత (2024-25) విద్యాసంవత్సరంలో మొత్తం 175 ఇంజినీరింగ్ కాలేజీలుంటే, హైదరాబాద్‌లో 20, మేడ్చల్ మల్కాజిగిరిలో 45, రంగారెడ్డిలో 44 కాలేజీలు కలిపి 109 (62.29 శాతం) కాలేజీలున్నాయి. మంచిర్యాల, జగిత్యాల, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, జనగామ, వనపర్తి వంటి తొమ్మిది జిల్లాల్లో ఒకటే ఇంజినీరింగ్ కాలేజీ ఉండడం గమనార్హం. మహబూబ్‌నగర్, నల్లగొండలో రెండు, పెద్దపల్లిలో మూడు, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డిలో నాలుగు, వరంగల్‌లో ఐదు, యాదాద్రి భువనగిరి, సూర్యాపేటలో ఆరు, కరీంనగర్‌లో ఎనిమిది, హన్మకొండ, ఖమ్మంలో తొమ్మిది చొప్పున ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఇంజినీరింగ్ ...15లో

గోదావరి ఫేజ్-2కు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ ప్రజలకు తీపికబురు 7లో..

ప్రాజెక్ట్ కోసం రూ.5,560 కోట్లు కేటాయింపు

ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

పెన్షన్ రూ.9 వేలు, డీఏ ఇవ్వాలి

ఈపీఎఫ్ పెన్షనర్ల ఆందోళన

సీపీఐ(ఎం), టీడీపీ, కాంగ్రెస్ ఎంపీల సంఘీభావం

వివరాలు 3లో

రుణమాఫీ కోసం ఆందోళన వద్దు

సాంకేతిక సమస్యలతోనే మాఫీ కాలేదు

పొరపాట్లు సరి చేసి అర్హులందర్నీ రుణవిముక్తుల్ని చేస్తాం

ఆగస్టు 14న రెండు లక్షల మాఫీ 15లో..

వైరాలో సీఎం ప్రారంభిస్తారు :మంత్రి తుమ్మల వెల్లడి

ఆర్టీసీ బస్సులు పెంచండి

- అన్ని రూట్లలో రద్దయిన బస్సులను పునరుద్ధరించండి : ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.నాగలక్ష్మి
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో గత ప్రభుత్వం తగ్గించిన ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించి జనాభా కనుగుణంగా మరిన్ని కొత్త బస్సులను వేయాలని ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి కె.నాగలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం చాలా సంతోషమన్నారు. అయితే నగరంలోని అన్ని రూట్లలో రద్దయిన బస్సులను పునరుద్ధరించడంతోపాటు మరిన్ని కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని బస్టాపుల్లో బస్సులను కచ్చితంగా ఆపాలని ఉత్తర్వులు ఇవ్వాలని, నగరంలోని అన్ని బస్టాపుల్లో ప్రయాణీకులు నిలబడేందుకు షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రైవర్లకు, కండక్టర్లలకు జెండర్ సెన్సిటైజేషన్ అవగాహన కల్పించాలని, మహిళలను కించపరిచే డ్రైవర్లు, కండక్టర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 3800 బస్సుల్లో వెయ్యి బస్సులను రద్దు చేయడంతో నగర అవసరాలకు అవి సరిపోవడం లేదన్నారు. అతితక్కువ బస్సుల్లో తీవ్రమైన రద్దీతో మహిళలే కాక పురుషులూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. బస్సులు సరిపడా లేకపోవడంతో ప్రయివేటు వాహనాలు పెద్ద సంఖ్యలో పెరిగిపోతూ ట్రాఫిక్ సమస్యలే కాక కాలుష్యమూ పెరుగుతున్నదని చెప్పారు. వెంటనే రద్దయిన రూట్లలో బస్సులను పునరుద్ధరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆర్టీసీ ఎండీని కలిసిన వారిలో.. ఆమెతో పాటు నగర కమిటీ సభ్యులు పి.విమల, షాబాన, లక్ష్మి, లావణ్య, రోజా ఉన్నారు.

ఎమ్మెల్యే విజయుడిపై అధికారుల తీరు పట్ల కేటీఆర్ ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే విజయుడిపై ప్రభుత్వాధికారులు వ్యవహరించిన తీరు పట్ల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్యే కే.తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకుల్ని గద్వాల జిల్లా యంత్రాంగం అధికారిక సమావేశాలకు, కార్యక్రమాలకు ఎందుకు ఆహ్వానిస్తున్నదనే దానిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని అడిగారు. ప్రజాపాలనలో ప్రజాప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా? అని ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అవమానించేందుకు ఈ ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాలను ఏమైనా మార్చిందా? అని నిలదీశారు.

Folio	Name of the share holder	Certificate No.	Distinctive Nos.	No. of shares
HLL3010572	Joshi Satyanarayana	5303587	1320193531 - 1320193900	370

కోర్సు	ECE	CSE	CSE (Ai &ML)	IT	EEE	ME	CE	CSE DS
ఇంటేక్	180	540	180	180	60	30	30	180
కేటగిరి 'బి' సీట్లు-30%	54	162	54	54	18	09	09	54

పోస్టులు 36.. అభ్యర్థులు 2 వేలు...

- ఆర్థికశాఖ ఆమోదించినా నోటిఫికేషన్ రాని వైనం
- ఆయుష్ డిపార్ట్‌మెంట్‌లో పరిస్థితి ఇదీ
- అభ్యర్థుల్లో ఆందోళన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆయుష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నోటిఫికేషన్ కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. రాష్ట్రంలో ఈ పోస్టులకు అర్హులైన వారు 2000 మంది ఉన్నారు. గత 12 ఏండ్లుగా పోస్టులు లేకపోవడంతో వీటి భర్తీపైనే వారు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే 36 ఆయుష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. దీంతో వైద్యారోగ్యశాఖ నుంచి నోటిఫికేషన్ వస్తుందని భావించిన అభ్యర్థులకు నిరాశే ఎదురవుతోంది. త్వరలోనే నోటిఫికేషన్ వస్తుందని వైద్యారోగ్యశాఖలో ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ...ఇంతకాలం ఎందుకు ఆపుతున్నారనేది అర్థం కావడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. ఈ క్రమంలో ఉద్యోగాల అర్హత వయస్సును బీఆర్ఎస్ సర్కారు పదేండ్లు సడలించినా, కాంగ్రెస్ సర్కారు రెండేండ్లు సడలించినా వీరికి మాత్రం ప్రయోజనం లేకుండా పోయింది. రాష్ట్రంలో ఉన్న రెండు ఆయుర్వేద కాలేజీల్లో సరైన టీచింగ్ ఫాకల్టీ లేక ప్రతి సంవత్సరం కండిషనల్ పర్మిషన్ మీద నెట్టుకొస్తున్నారు. మెడికల్ ఆఫీసర్లను డిప్యూటేషన్ మీద వాడుకొంటూ రికార్డుల్లో వారిని ఫాకల్టీ క్రింద చూపిస్తూ వైద్య విద్యను నడిపిస్తున్నారు. దీంతో మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్న చోట రోగులకు సరైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు .ఎక్కువ కాలం కాంట్రాక్టు, డిప్యూటేషన్‌తో వైద్యవిద్యలో నాణ్యత లోపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్య నియామకాల కోసం ప్రత్యేకంగా నెలకొల్పిన మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు ఇతర వైద్యవ్యవస్థల్లో నియామకాలు చేపట్టినా ఆయుర్వేదంలో మాత్రం ఒక్క రెగ్యులర్ నియామకం చేపట్టకపోవడం గమనార్హం. రెగ్యులర్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని అభ్యర్థులు పదే పదే గత, ప్రస్తుత ప్రభుత్వాల చుట్టు తిరుగుతున్నారు. గతంలో వైద్యారోగ్యశాఖ మంత్రులుగా పని చేసిన వారితో పాటు ప్రస్తుత వైద్యారోగ్యశాఖ మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నారు. ఆయుర్వేద విద్యలో పీజీ పూర్తి చేసిన తమను ఆదుకోవాలని కోరుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో 12 ఏండ్ల నుంచి నేరుగా నియామకాలు చేపట్టలేదు. 2008లో పోస్టుల భర్తీ కోసం పీజీలు అందుబాటులో లేరనే కారణంతో వన్ టైం ఆప్షన్ కింద అసిస్టెంట్ ప్రొఫెసర్లను నాన్-టీచింగ్ సైడ్ నుంచి తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆ డిప్యూటేషన్ అక్కడితో ఆగకుండా మరో రెండు సార్లు అదే విధంగా డిప్యూటేషన్‌ను 2010, 2012లో ప్రభుత్వం పొడిగించింది. అయితే మరోసారి అలాంటి ప్రయత్నం చేయకుండా ఆశావహ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయిం చడంతో పొడిగింపు ఆగిపోయింది. దీంతో ఆ 36 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రెండేండ్ల క్రితం కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేశారు. నాణ్యమైన విద్యనందించేందుకు ఇప్పటికైనా నేరుగా పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వయోపరిమితి దాటుతుండటంతో వీరిలో చాలా మంది అభ్యర్థులకు మరోసారి ఎంపికయ్యేందుకు కూడా అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్ర. సం.	ఇజిఎం నోటీసులో కనిపించిన పేరు & వివరణాత్మక స్టేట్‌మెంట్	ఈ విధంగా పేరును చదవాలి
1.	ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్	ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్ పిసిసి-యుబిలియా క్యాపిటల్ పార్ట్‌నర్స్ ఫండ్-1
2.	నార్త్ స్టార్ అపర్చ్యూనిటీస్ ఫండ్	నార్త్ స్టార్ అపర్చ్యూనిటీస్ ఫండ్ విసిసి- బుల్ వ్యాల్యూ ఇన్‌కార్పొరేటెడ్ విసిసి సబ్-ఫండ్
3.	ఎజి డైనమిక్ ఫండ్స్	ఏజి డైనమిక్ ఫండ్ లిమిటెడ్

నేడు అమెరికాకు మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బుధవారం అమెరికాకు వెళ్లనున్నారు. ఈమేరకు సన్నాహాలు పూర్తయ్యాయి. ప్రవాస భారతీయ లీడర్లతో జరిగే 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొననున్నారు. అలాగే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలకు సంబంధించి బేరింగ్ మెషినరీని సమకూర్చేందుకు ప్రయత్నాలు చేయనున్నారు. ఈనెల 12న ఓహియోలోని రాబిన్స్ టన్నెల్ బోరింగ్ మెషినరీ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ సీఈవో లాక్‌హోమ్‌తో భేటీకానున్నారు. ఇప్పటికే సీఎం, సీఎస్, మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు రాష్ట్రానికి పెట్టుబడులను రాబట్టేందుకు అమెరికాకు చేరుకున్న సంగతి తెలిసిందే.

14 జిల్లాలకు ఇన్‌చార్జీ డీఐఈవోల నియామకం

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 14 జిల్లాలకు ఇన్‌చార్జీ జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి (డీఐఈవో)/నోడల్ అధికారులను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ సంచాలకులు శృతి ఓజా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్లకే ఇన్‌చార్జీ డీఐఈవోలుగా బాధ్యతలను అప్పగిస్తున్నట్టు తెలిపారు. ములుగు- డి చంద్రకళ, వరంగల్- జి శ్రీధర్, మహబూబ్‌నగర్- జి ఉమా మహేశ్వర్, సిద్ధిపేట-కె రవీందర్‌రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి - బి వెంకన్న, జగిత్యాల- కె వెంకటేశ్వర్లు, సూర్యాపేట- వి భానునాయక్, భద్రాద్రి కొత్తగూడెం - హెచ్ వెంకటేశ్వరరావు, మహబూబాబాద్ - సి మదార్, జనగామ - కె జితేందర్‌రెడ్డి, వనపర్తి - ఎ అంజయ్య, రాజన్న సిరిసిల్ల - వై శ్రీనివాస్, మంచిర్యాల - కటకం అంజయ్య, కొమురం భీం ఆసిఫాబాద్ - కళ్యాణిని ఇన్‌చార్జీ డీఐఈవోలుగా నియమించామని వివరించారు.

తెలంగాణలో 2జీ బయో ఇథనాల్ ప్లాంట్

- రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టనున్న స్వచ్ఛ్ బయో
- 500 మందికి ఉపాధి కల్పన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. త్వరలోనే తెలంగాణలో సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్ నెలకొల్పనుంది. మొదటి దశలో దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్ నిర్మించనుంది. ఈ ప్లాంట్ ఏర్పాటులో 250 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు తెలంగాణ అధికార ప్రతినిధి బృందంతో స్వచ్ఛ్ బయో చైర్మెన్ ప్రవీణ్ పరిపాటి మంగళవారం చర్చలు జరిపారు. స్వచ్ఛ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న సుగనిత్ బయో రెన్యూవబుల్స్ కంపెనీ బయోమాస్, సెల్యులోజ్ నుంచి జీవ ఇంధనాలు మరియు జీవ రసాయనాలను ఉత్పత్తి చేసే పేటెంట్ పొందటంతో పాటు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఆ కంపెనీ పెట్టుబడులు రాష్ట్రంలో సుస్థిర, పర్యావరణ అనుకూల వృద్ధికి దోహదపడనున్నాయి. అందుకే పెట్టుబడులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ వికేంద్రీకృత అభివృద్ధి దృక్పథం తమను ఆకట్టుకుందని కంపెనీ చైర్మెన్ ప్రవీణ్ పరిపాటి అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటం తమకు ఆనందంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని బయో ఫ్యూయల్స్ హబ్‌గా మార్చాలనే తమ ఆలోచనలను అధికారులతో పంచుకున్నారు.

క్ర. సం.	రుణ ఖాతా నెం. మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనత రకం
3.	TCHHL0453000100162338, TCHIN0453000100171215 & TCHHF0453000100177567	శ్రీ. తన్నీరు అనిల్ కుమార్ శ్రీమతి తన్నీరు కవిత	రుణ ఖాతానెం.TCHHL0453000100162338 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.3396502/- మరియు రుణ ఖాతానెం.TCHIN0453000100171215 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.133811/-మరియు రుణ ఖాతానెం.TCHHF0453000100177567 క్రింద మీ బకాయి మరియు చెల్లించాల్సినవి మొత్తం రూ.2567402/- సదరుది మొత్తం: రూ.6097715/- & 21-09-2023	రూ. 69,45,000/- (రూపాయలు అరవైతొమ్మిది లక్షల నలభైఐదు వేలు మాత్రమే)	రూ.6,94,500/- (రూపాయలు ఆరు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందలు మాత్రమే)	భౌతికంగా

బంగ్లా పార్లమెంట్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)


పార్లమెంట్ బయట...

విద్యార్థి సంఘాల నేతలతో ఆర్మీ చీఫ్ ఈ రోజు చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. అంతకుముందే బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ రద్దు చేశారు. ఎన్నికలకు మార్గం సుగమం చేశారు. పార్లమెంట్‌ను మంగళవారం రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు అల్టిమేటం జారీ చేశాయి. ఆ నేపథ్యంలో అధ్యక్షుడు చర్యలు తీసుకున్నారు.

హసీనాకు భారత్ సాయం

ఇదిలా వుండగా, సోమవారం సాయంత్రం భారత్ చేరుకున్న పదవీచ్యుతురాలైన బంగ్లా ప్రధాని హసీనాకు సాయమందిస్తామని భారత్ హామీ ఇచ్చింది. మంగళవారం నాటి అఖిల పక్షంలో విదేశాంగ మంత్రి జై శంకర్ ఈ విషయం వెల్లడించారు. ప్రస్తుతం షాక్‌లో వున్న హసీనా తన భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకునేందుకు కొంత సమయం ఇచ్చినట్లు తెలిపారు. బంగ్లాదేశ్‌లో వున్న 10వేల మందికిపైగా భారతీయ విద్యార్థులు, 19వేలమందికి పైగా భారత పౌరుల భద్రతపై అక్కడి ఆర్మీతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. అక్కడి పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. హసీనా ఒకటి రెండు రోజుల కన్నా భారత్‌లో వుండకపోవచ్చునని భావిస్తున్నారు. బ్రిటన్‌లో ఆశ్రయం కావాలని ఆమె కోరారని, దానికి ఆమోదముద్ర రాగానే ఆమె వెళ్ళిపోతారని అధికారులు చెబుతున్నారు.

అమెరికా సుద్దులు !

దేశంలో కల్లోల పరిస్థితులు నెలకొన్న సమయంలో ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వం ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా వుండాలంటూ అమెరికా సుద్దులు చెప్పింది. బంగ్లాదేశలో హసీనా ప్రభుత్వాన్ని కూలదోయడానికి తెర వెనుక నుండి చేయాల్సినదంతా చేసిన బైడెన్ సర్కార్ బయటకు మాత్రం వేదాలు వల్లిస్తోంది. దేశ ప్రజల సంకల్పానికి తగినట్లుగా, చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పడాలని చెబుతోంది. ప్రభుత్వ భవితవ్యాన్ని నిర్ణయించేది అక్కడి ప్రజలేనని వ్యాఖ్యానిస్తూ, తాత్కాలిక ప్రభుత్వాన్ని స్వాగతించింది.

వైట్ మ్యాన్ ఆఫర్ !

ఒప్పుకోకపోవడం వల్లే హసీనాకు ఈ కష్టాలా?



ధాకా : తన ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రలు జరుగుతున్నాయని, తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ తరహాలోనే తాను కూడా హత్యకు గురి కావచ్చని బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కొద్ది మాసాలు ముందు వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్, మయన్మార్‌ల నుంచి కొత్త క్రిస్టియన్ దేశాన్ని రూపొందించేందుకు 'వైట్ మ్యాన్' కుట్ర పన్నుతున్నారని ఆమె ఆరోపించారు. జనవరి మాసంలో తాను సులభంగా తిరిగి ఎన్నికవడానికి అవసరమైన సాయం చేస్తామని తనకు ఒక ఆఫర్ వచ్చిందని చెప్పారు. ఆ ఎన్నికల్లో హసీనా చాలా సులభంగానే విజయం సాధించారు. తన ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా పార్టీ ఎన్నికలను బహిష్కరించడంతో ఎన్నిక అంతా ఏకపక్షంగా సాగింది. బంగ్లాదేశ్‌లో వైమానిక స్థావరాన్ని నిర్మించుకునేందుకు విదేశీ ప్రభుత్వాన్ని అనుమతించాలన్నది వారి షరతుగా వుందని, దాన్ని తాను అనుమతించకపోవడం వల్లనే ఈనాడు తన ప్రభుత్వం సమస్యల్లో పడుతోందని చెప్పారు.

"బంగ్లాదేశ్‌లో ఎయిర్‌బేస్‌ను నిర్మించుకోవడానికి ఒక దేశాన్ని తాను అనుమతించినట్లైతే అప్పుడు నాకు ఎలాంటి సమస్యలు వుండేవి కావు." అని ఆమె మే మాసంలోనే వ్యాఖ్యానించారు. ఆ ఆఫర్ కూడా 'వైట్ మ్యాన్' నుండే వచ్చిందన్నారు. ప్రత్యేకంగా ఏ దేశమన్న పేరును మాత్రం ఆమె వెల్లడించలేదు. ఇంకా సమస్యలు మరిన్ని చుట్టుముడతాయని ఆమె ఆనాడే హెచ్చరించారు. బంగ్లాదేశ్, మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు తీసుకుని తూర్పు తైమూర్ మాదిరిగా, వారు క్రిస్టియన్ దేశాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. అయితే అలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గేది లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు.

హోటల్‌కు నిప్పు

సైనిక పాలనలో వున్న బంగ్లాదేశ్‌లో విధ్వంసం, అల్లర్లు, హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. తాజాగా జషోర్ జిల్లాలో అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కి చెందిన జబీర్ ఇంటర్నేషనల్ హెూటల్‌కు అల్లరి మూకలు నిప్పంటించారు. ఈ ఘటనలో 24మంది సజీవ దహనమయ్యారని మీడియా పేర్కొంది. పైగా అగ్నిమాపక సిబ్బంది హెూటల్‌కు రాకుండా అల్లరి మూక అడ్డుకోవడంతో పరిస్థితి మరింత బీభత్సంగా తయారైంది. 21 రోజులుగా కొనసాగుతున్న అల్లర్లు, ఆందోళనల్లో ఇప్పటివరకు వందలాదిమంది మరణించగా, తాజా ఘటనతో మృతుల సంఖ్య 440కి చేరుకుంది. చాలాచోట్ల అవామీ లీగ్ పార్టీ కార్యాలయాలకు నిప్పంటించారు. లూటీలు, గృహ దహనాలు కొనసాగుతున్నాయి. హసీనా రాజీనామా చేసి దేశం వీడిన రోజునే దేశంలో 109మంది మరణించారు.మాజీ ప్రధాని, కీలక ప్రతిపక్ష నేత ఖలీదా జియాతో సహా పలువురు ఖైదీలను విడుదల చేస్తూ అధ్యక్షుడు షహబుద్దీన్ ఆదేశాలు జారీ చేశారు.

బంగ్లాదేశ్ పరిస్థితిపై నిశితంగా పరిశీలిస్తున్నాం

అఖిలపక్ష సమావేశానంతరం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వంతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. మంగళవారం తొలుత రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లోక్‌సభలో కూడా మంత్రి ప్రకటన చేశారు. బంగ్లాదేశ్ అంశంపై ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరంఉభయ సభల్లో విదేశాంగ మంత్రి పరిస్థితిని వివరించారు.

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన భద్రతపై కేబినెట్ కమిటీ సమావేశమై బంగ్లాదేశ్‌లో పరిస్థితిని అంచనా వేసింది. మోడీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. మంత్రి జైశంకర్ బంగ్లాదేశ్ పరిస్థితిపై ప్రధానికి వివరించారు. అలాగే లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కూడా మంత్రి సమావేశమయ్యారు. బంగ్లాదేశ్‌లోని అత్యున్నత భద్రతా బలగాలతో సంప్రదింపులు జరిపిన తరువాత షేక్ హసీనా రాజీనామాకు సిద్ధంగా ఉన్నారని విదేశాంగ మంత్రి రాజ్యసభలో తెలిపారు. చివరి నిమిషంలో ఆమె భారత్ రావాలనుకుంటున్నట్టు సమాచారం. బంగ్లాదేశ్‌లోని దౌత్య కార్యాలయాల ద్వారా అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి జైశంకర్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో దాదాపు 19,000 మంది భారతీయులు ఉన్నారని, వీరిలో దాదాపు తొమ్మిది వేల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. జులైలో చాలా మంది విద్యార్థులు ఇప్పటికే దేశానికి తిరిగి వచ్చారని, అక్కడి మైనార్టీల స్థితిగతులను కూడా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నాలుగు ఆలయాలకు స్వల్ప నష్టం వాటిల్లిందని, మైనారిటీల రక్షణ కోసం వివిధ సంఘాలు, సంస్థలు చొరవ తీసుకుంటున్నాయని అన్నారు. శాంతి భద్రతలను



పునరుద్ధరించే వరకు ఈ విషయంలో ఆందోళన చేస్తామన్నారు. సరిహద్దు దళాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

షేక్ హసీనాకు భారత్ అన్ని విధాలా సాయం

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాకు భారత్ అన్ని విధాలా సాయం చేసిందని మంత్రి జైశంకర్ అఖిలపక్ష సమావేశంలో తెలిపారు. 'పొరుగు దేశంలో పరిస్థితి క్షీణిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపింది. భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునేందుకు వారికి సమయం ఇచ్చారు. ఇప్పుడు వారు షాక్‌లో ఉన్నారు. దాన్ని తొలగించిన తరువాత ప్రభుత్వం వారితో మాట్లాడి భవిష్యత్తు ప్రణాళికలతో సహా నిర్ణయం తీసుకుంటుంది. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల వెనుక విదేశీ శక్తుల జోక్యాన్ని కొట్టిపారేయలేం' అని జైశంకర్ అన్నారు. భద్రతా దళాల నేతలతో చర్చలు జరిపిన తర్వాతనే షేక్ హసీనా రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందని మంత్రి వెల్లడించారు. చాలా తక్కువ సమయంలోనే .. ఇండియాకు వచ్చేందుకు ఆమె రిక్వెస్ట్ చేసినట్టు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆమె ఢిల్లీ చేరుకున్నట్టు చెప్పారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల గురించి వివరిస్తూ.. అక్కడ జరిగిన హింస, అస్థిరతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. 2024 జనవరి ఎన్నికల నాటి నుంచి బంగ్లాదేశ్‌లో పరిస్థితి ఆందోళనకంగా ఉందన్నారు. బంగ్లా రాజకీయాల్లో వర్గ పోరు పెరిగిందన్నారు. జూన్‌లో విద్యార్థి సంఘాల ఉద్యమం ఊపందుకుందని ఆయన తెలిపారు. రోజు రోజుకూ హింస పెరిగిందని, పబ్లిక్ ఆస్తులను ధ్వంసం చేశారని, జులై నెలలోనూ హింస కొనసాగినట్టు మంత్రి చెప్పారు. ఈ సమయంలోనే చర్చలు నిర్వహించాలని బంగ్లాను కోరినట్టు ఆయన వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా.. ప్రజలు మాత్రం ఆందోళనలు విరమించలేదన్నారు. షేక్ హసీనా వైదొలగాలన్న డిమాండ్ పెరిగిపోయిందన్నారు. ఆగస్టు 4న ఆందోళనలు మరింత హింసాత్మకంగా మారినట్టు చెప్పారు. పోలీసులు, పోలీసు స్టేషన్లపై దాడులు పెరిగినట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వంతో సంబంధం ఉన్న నేతలకు చెందిన ప్రాపర్టీలను ఆందోళనకారులు నాశనం చేసినట్టు పేర్కొన్నారు. మైనార్టీలకు చెందిన వ్యాపారాలు, ఆలయాలపై కూడా దాడి జరిగినట్టు మంత్రి జైశంకర్ తెలిపారు. ఆగస్టు 5న కర్ఫ్యూ ఉన్నా.. జనం రోడ్లపైకి వచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఆరోగ్య మంత్రి జెపి నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రతిపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, డీఎంకే ఎంపీ టిఆర్ బాలు, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సులే, ఆర్‌జెడి ఎంపీ మీసా భారతి, జేడీయూ ఎంపీ, కేంద్ర మంత్రి లలన్ సింగ్, ఎస్‌పి ఎంపీ రామ్‌గోపాల్ యాదవ్, టీఎంసీ ఎంపీలు సుదీప్ బందోపాధ్యాయ, డెరెక్ ఒబ్రెయిన్, శివసేన ఎంపీ అరవింద్ సావంత్, బీజేడీ ఎంపీ సస్మిత్ పాత్ర, టీడీపీ ఎంపీ, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆప్‌కు అందని ఆహ్వానం

అఖిల పక్ష సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి ఆహ్వానం అందలేదు. దీంతో ఆప్ రాజ్యసభ పక్షనేత సంజయ్ సింగ్ ప్రశ్నించారు. ఆప్ 10 మంది ఎంపీలతో రాజ్యసభలో మూడో అతిపెద్ద పార్టీగా ఉందని, లోక్‌సభలో ముగ్గురు ఎంపీలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తమను సమావేశానికి మినహాయించి ఉండకూడదని అన్నారు.

ధాకాలో నాటకీయ పరిణామాల వెనుక విదేశీ శక్తుల కుట్ర ? : రాహుల్

ధాకాలో ప్రభుత్వ మార్పిడితో దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమైనా ఉందా..? అని కేంద్ర ప్రభుత్వాన్ని రాహుల్ ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి బదులిస్తూ.. ప్రభుత్వ ఏర్పాటుకు జరుగుతున్న పరిస్థితుల్ని కేంద్రం నిశితంగా విశ్లేషిస్తున్నట్టు చెప్పారు. తద్వారా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక షేక్ హసీనాను గద్దె దింపేందుకు గత కొన్ని వారాలుగా ధాకాలో జరిగిన నాటకీయ పరిణామాల వెనుక విదేశీ శక్తుల కుట్ర.. ప్రత్యేకించి పాకిస్థాన్ ప్రమేయం ఏమైనా ఉందా..? అని రాహుల్ ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. ఈ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొఫైల్ పిక్‌ను నిరంతరం మారుస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బంగ్లాదేశ్‌లో నాటకీయ పరిణామాలను ఢిల్లీ ముందుగానే ఊహించిందా? అని కూడా కాంగ్రెస్ నేత కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి విదేశాంగ మంత్రి స్పందిస్తూ.. పరిస్థితిని భారత్ పర్యవేక్షిస్తోందని బదులిచ్చారు. ఇక అఖిల పక్ష సమావేశంలో పొరుగు దేశంలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ పూర్తి మద్దతును ప్రకటించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.


ప్రపంచదేశాల ఆందోళన

ధాకా : రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్‌కు చేరుకున్నారు. అదే సమయంలో సోమవారం బంగ్లాదేశ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. మరో వంద మందికిపైగా మరణించగా, వేలాదిమంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో అత్యధిక శాతం మంది బుల్లెట్ గాయాలయ్యాయి. కాగా, బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ప్రపంచ దేశాలు ప్రకటించాయి. హసీనా రాజీనామా ప్రజల శక్తిని రుజువుచేస్తోందని ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) అధ్యక్షుడు తారిఖ్ రెహమాన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛకు భద్రత కల్పించే ప్రజాస్వామ్య అభివృద్ధి చెందిన దేశంగా బంగ్లాదేశ్‌ను పునర్‌నిర్మించాలని కోరారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్‌లో ప్రవాసంలో ఉన్నారు.

భారత్ : భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌తో ఉన్న 4,096 కి. మీ సరిహద్దుల్లో హైఅలర్ట్ జారీ చేసింది.

ఐరాస : బంగ్లాదేశ్ ప్రజల పక్షాన నిలిచామని, వారికి పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఐరాస పేర్కొంది. హింసాత్మక పరిస్థితులపై పూర్తి స్వతంత్ర, నిష్పాక్షికమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని పిలుపునిచ్చింది.


బంగ్లాదేశ్ నాయకురాలు షేక్ హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ విగ్రహంపై నిరసకారుడు



బ్రిటన్ : బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితుల మృతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రతినిధి పేర్కొన్నారు. ఇది పూర్తిగా ఆమోదయోగ్యం కాదని అన్నారు. శాంతియుత నిరసనల హక్కుని రక్షించాలని, హింసకు తావివ్వకూడదని అన్నారు. అరెస్టయిన ఆందోళనకారులను విడుదల చేయాలని అధికారులకు సూచించారు. విచారణ కోసం తగిన ప్రక్రియను అనుసరించాలని ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై ఐరాస నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ పేర్కొన్నారు.

జర్మనీ : దేశంలో నెలకొన్న అశాంతి దృష్ట్యా బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించడం ముఖ్యమని ఫెడరల్ విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

యూరోపియన్ యూనియన్ : బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనకు "క్రమబద్ధమైన మరియు శాంతియుతమైన" మార్పు రావాలని పిలుపునిచ్చింది.

కెనడా : బంగ్లాదేశ్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనను ఖండిస్తున్నట్లు కెనడా విదేశాంగ శాఖ పేర్కొంది. ఆందోళనకారులపై సైన్యాన్ని ప్రయోగించడం, నిర్బంధ అరెస్టులు, మరణాలు, చిత్రహింసలను ఖండిస్తున్నామని తెలిపింది.

'నవతెలంగాణ' మరింత ఎదగాలని ఆశిస్తున్నా..

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

- వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

9వ వార్షికోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

నవతెలంగాణ దినపత్రిక భవిష్యత్తులోనూ మరింత ఎదగాలని ఆశిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా జోగిపేటలో మంగళవారం ఓ ప్రయివేటు కార్యక్రమానికి హాజరైన మంత్రి.. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నవతెలంగాణతో మాట్లాడారు. యాజమాన్యానికి, విలేఖరులకు, అభిమానులకు తొమ్మిదో వార్షికోత్సవ శుభాభివందనాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. చక్కటి వార్తలు, ఎడిటోరియల్స్, మంచి సారం, ఉన్నతమైన భాషా పాండిత్యంతో ప్రజలకు వాస్తవ సమాచారం, విజ్ఞానం అందించాలన్నారు. తొమ్మిదేండ్లుగా కృషి చేస్తున్న యాజమాన్యానికి, భవిష్యత్తులో ఇదే విజన్‌తో ముందుకు వెళ్లాలని ఆశిస్తూ, అభినందిస్తున్నానని తెలిపారు.

పెన్షన్ రూ.9 వేలు, డీఏ ఇవ్వాలి

ఈపీఎఫ్ పెన్షనర్ల ఆందోళన

సీపీఐ(ఎం), టీడీపీ, కాంగ్రెస్ ఎంపీల సంఘీభావం



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

డీఏతో సహా రూ.9 వేలు పెన్షన్ చెల్లించాలని ఈపీఎఫ్ పెన్షన్‌దారులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జంతర్ మంతర్ వద్ద ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆలిండియా కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు చేబూని పెద్ద ఎత్తున నినాదాల హోరెత్తించారు. ఈ ఆందోళనకు సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, టీడీపీ ఎంపీ అప్పలనాయుడు, కాంగ్రెస్ ఎంపీ మల్లురవి తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, మహరాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఢిల్లీ, పుదుచ్చేరి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వేలాది మంది పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి అతుల్ దిఘే మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 75 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షనర్లు ఉంటే వారిలో 35 లక్షల మందికి కనీసం పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా పొందని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డిఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 609ని రద్దు చేయాలని, మొత్తం వేతనానికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పదవీ విరమణ తరువాత భార్యతో కలిసి ప్రయాణించేందుకు రైల్వే రాయితీ ఇవ్వాలని అన్నారు. వైద్య సదుపాయం కల్పించాలని, నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని కోరారు. ఈపీఎఫ్ నిధిని ప్రైవేటీకరణ చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డి. మోహనన్, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఏపి ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

మీడియా నోటికి తాళం

బ్రాడ్‌కాస్టింగ్ బిల్లుపై ప్రియాంక మండిపాటు

న్యూఢిల్లీ : ప్రతిపాదిత బ్రాడ్‌కాస్టింగ్ సేవల నిబంధనల బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, వ్యక్తులను నియంత్రించేందుకు ప్రయత్నిస్తోందని, వారి నోటికి తాళం వేయాలని చూస్తోందని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. 1995వ సంవత్సరం నాటి కేబుల్ టీవీ నెట్‌వర్కుల చట్టం స్థానంలో ఈ బిల్లును తీసుకొచ్చి దేశంలోని బ్రాడ్‌కాస్టింగ్ రంగాన్ని నియంత్రించాలని మోడీ ప్రభుత్వం భావిస్తోంది. మీడియా సంస్థలు, వ్యక్తులు, ప్రజల అభిప్రాయం కోరింది. ముసాయిదా బిల్లుపై నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



అమర వీరులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు పౌర, పత్రికా స్వేచ్ఛలు లభించాయని ప్రియాంక తెలిపారు. పౌరులకు కల్పించిన స్వేచ్ఛను హరించాలని ఏ ప్రభుత్వం కూడా ఆలోచించదని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆమె పోస్ట్ చేశారు. 'ఇవాళ ఒకవైపు మీడియా మొత్తం ప్రభుత్వానికి బాకా ఊదుతోంది. మరోవైపు డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఓటీటీ వేదికలు, వ్యక్తుల నోటికి తాళం వేయాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది' అని మండిపడ్డారు. ప్రతిపాదిత బిల్లు ఎంతమాత్రం అంగీకారయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను దేశం అనుమతించదని ప్రియాంక తెలిపారు. కాగా బిల్లు ఇప్పటికీ ముసాయిదా దశలోనే ఉన్నదని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ చెప్పారు. ప్రస్తుతం సంబంధీకులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు.


ఐదున్నరేండ్లలో 132 మంది రాజకీయ నేతలపై మనీలాండరింగ్ కేసులు

కేవలం ఐదుగురిపైనే ట్రయల్ పూర్తి... అందులో ఒకరికే శిక్ష : రాజ్యసభలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

రాజకీయ నేతలను బెదిరించడానికి మాత్రమే పీఎంఎల్ఏను కేంద్ర ప్రభుత్వం ఉపయోగిస్తోన్నట్లు తేటతెల్లం అయింది. ఐదున్నరేండ్లలో 132 మంది ప్రస్తుత, మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై మనీలాండరింగ్ కేసులు నమోదు చేశారు. అందులో కేవలం ఐదుగురిపైనే విచారణ పూర్తి అయింది. అందులోనూ ఒకరికే శిక్ష పడిందని కేంద్రం తెలిపింది. అంటే దీని ప్రకారం పీఎంఎల్ఏను రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని స్పష్టం అయింది.

ఐదున్నరేండ్లలో 132 మంది రాజకీయ నేతలపై మనీ లాండరింగ్ కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. మంగళవారం రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 మధ్య 15 మంది, 2020లో 28 మంది, 2021లో 26 మంది, 2022లో 34 మంది, 2023లో 26 మంది, 2024 జనవరి 1 నుంచి జూలై 31 వరకు ముగ్గురు రాజకీయ పార్టీ నేతలపై మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయి. మొత్తం 132 కేసుల్లో కేవలం ఐదుగురిపైనే ట్రయల్ పూర్తయిందని, అందులో ఒకరి నేరం రుజువై శిక్ష పడిందని తెలిపారు.



ఎయిమ్స్‌లో 19,252 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీ

దేశవ్యాప్తంగా ఉన్న 20 ఎయిమ్స్‌ల్లో 19,252 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 20 ఎయిమ్స్‌ల్లో 2,114 ఫ్యాకల్టీ, 17,138 నాన్ ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మంగళగిరి ఎయిమ్స్‌లో 125 ఫ్యాకల్టీ, 477 నాన్ ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే మూడేండ్లలో దేశంలోని ఉన్న 20 ఎయిమ్స్‌ల్లో 422 మంది డాక్టర్లు రాజీనామా చేశారు. అందులో మంగళగిరి ఎయిమ్స్‌లో 38 మంది డాక్టర్లున్నారు.

తొమ్మిదేండ్లలో 8,719 యూఏపీఏ కేసులు

తొమ్మిదేండ్లలో 8,719 యూఏపీఏ కేసులు నమోదయ్యాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2014 నుంచి 2024 వరకు పీఎంఎల్ఏ కేసులు 5,297 నమోదు చేశారు. 2014 నుంచి 2022 వరకు 8,719 పీఎంఎల్ఏ కేసులు నమోదు చేశారు.

విశాఖ పోర్టు సామర్థ్యం ఉపయోగంలో పెరుగుదల, 15 ప్రాజెక్టులను పూర్తి

విశాఖపట్నం పోర్టు 15 ప్రాజెక్టులను పూర్తి చేసిందని కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బనంద సోనివాల్ తెలిపారు. రాజ్యసభలో వైసీపీ ఎంపీ వైవి సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విశాఖ పోర్టు రూ.1,354.73 కోట్ల విలువైన మొత్తం 26 ప్రాజెక్టులను చేపట్టగా, అందులో 15 ప్రాజెక్టులను పూర్తి చేసిందని, ఇంకా 11 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. అలాగే విశాఖ పోర్టు సామర్థ్యం ఉపయోగం (కెపాసిటీ యుటిలైజేషన్)లో పెరుగుదల ఉందని, 2020-21లో 52 శాతం నుంచి ప్రస్తుతం 59.1 శాతానికి సామర్థ్యం ఉపయోగం జరిగిందని తెలిపారు.



రాహుల్ గాంధీతో ఎస్‌కేఎం నేతల భేటీ

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నేతలు మంగళవారం భేటీ అయ్యారు. రాహుల్ గాంధీనికి కలిసిన ఎస్‌కేఎం నేతల్లో హన్నన్ మొల్లా, రామిందర్ సింగ్, బల్బీర్ సింగ్ రాజేవాల్, సత్యవాన్, ప్రేమ్‌సింగ్, గెహ్లాట్, తజేంద్రర్ సింగ్ విర్క్, దర్శన్‌పాల్, సునీలం, రాజన్ కషిర్‌సాగర్, అవిక్ సాహా ఉన్నారు. ఈ సందర్భంగా దేశంలోని రైతులు సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై చర్చించారు. అలాగే ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీలు జైరాం రమేష్, కేసీ వేణుగోపాల్, స్వరాజ్ ఇండియా నేత యోగేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

శారీరక సౌందర్యం ఎంత ఉన్నా, హృదయ సౌందర్యం లేకపోతే అదంతా వ్యర్థమే - స్వామి వివేకానంద

బుధవారం 7 ఆగస్టు 2024
www.navatelangana.com

సంపాదకీయం

భ(ర)క్షకులు...!



నాలుగేండ్ల కిందట హత్రాస్‌లో 27 ఏండ్ల దళిత మహిళపై పోలీసుల అఘాయిత్యం ఇంకా మన గుండెలను మెలిపెడుతూనే ఉంది. మూడేండ్ల కిందట నల్గొండలో పోలీసుల హింస తాళలేక లాకప్‌లోనే జీవచ్ఛవంగా మారిన మరియమ్మ శరీరం కండ్ల ముందు కదలాడుతూనే ఉంది. నిత్యం ఇలాంటి ఘటనలు మానని గాయాలుగా మనసును సలుపుతూ ఉండగానే... మొన్నటికి మొన్న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సునీత అనే దళిత మహిళపై పోలీసుల దాష్టికం ఆలస్యంగా బయటకొచ్చింది. 1978లో రమిజాబీపై జరిగిన సమూహిక లైంగిక దాడి మొదలుకొని నేటి షాద్‌నగర్ ఘటన వరకు మహిళలపై పోలీసుల పైశాచిక క్రీడ కొనసాగుతూనే ఉంది.

దొంగతనం ఒప్పుకోవాలంటూ పోలీసులు సునీతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. మహిళ అని కూడా చూడకుండా అమానవీయంగా ప్రవర్తించారు. బూటు కాళ్లతో తన్నారు. తన పదమూడేండ్ల కొడుకునూ హింసించారు. ఇక్కడ విచిత్రమేమిటంటే దొంగతనం కేసులో ఆమెపై 13 రోజుల కిందటే నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేశారు. కానీ ఇప్పటి వరకు అరెస్టు చేయలేదు. అరెస్టు చేయకముందే తీవ్రంగా కొట్టి హింసించారు. ఆస్పత్రికి తీసుకెళితే అసలు నిజాలు బయటపడతాయని భయం కాబోలు. అందుకే మూడోకంటికి తెలియకుండా ఇంటికి పంపించేశారు.

> **బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా ఇలాంటి దాడుల సంఖ్య పెరిగిపోయింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే పాలకుల అండ చూసుకొని దళితులు, మైనార్టీలపై పోలీసులు విరుచుకుపడుతున్నారు. బీజేపీ ముందుకు తెస్తున్న కులతత్వ, మతతత్వ, మనువాదమే దీనికి కారణం. అధికారిక లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా ఏడాదిలో యాభై వేలకు పైగా కేసులు నమోదవుతున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.**

ఇలా రక్షించాల్సిన పోలీసులే దాడులకు పాల్ప తుంతే మహిళలకు దిక్కెవరు? ఇప్పుడిది బుద్ధిజీవుల మెదళ్లను తొలిచేస్తున్న ప్రశ్న. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో దళితుల రక్షణ బాధ్యత పూర్తిగా తామే స్వీకరిస్తామని ఎన్నికల్లో ప్రచారం చేశారు. 'ఇందిరమ్మ' రాజ్యంలో మహిళలపై ఎలాంటి దాడులు జరగవని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు నిండాయో లేదో ఓ దళిత మహిళపై పోలీసులు తమ ప్రతాపం చూపారు. అంటే పార్టీలు ఏవైనా, ప్రభుత్వాలు ఎవరివైనా బలయ్యేది అణగారిన వర్గాలే. అందునా దళితులు, మహిళలు, మైనార్టీలే అనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి?


దళితుల రక్షణ కోసం తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు మొదటి నుండి నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నాయి. అందుకే ఇలాంటి దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినా సరిగ్గా విచారణ చేయడంలేదు. ప్రజా సంఘాల పోరాటాలతో విచారణ మొదలు పెట్టినా శిక్షలు ఆలస్యం చేస్తున్నారు. కొందరైతే అసలు శిక్షలే పడకుండా తప్పించుకుంటున్నారు. కులం, ధనం, అధికార బలంతో తామేం చేసినా చెల్లుతుందనే ధోరణి కొనసాగుతోంది. చుండూరులో జరిగిన దళితుల ఊచకోత నుంచీ ఇది మనకు అనుభవమే. ఈ కేసులో అసలు హంతకులను నిర్దోషులుగా వదిలేశారు. దేశాన్ని అతలాకుతలం చేసిన అంతటి దారుణ ఘటనలోనే అధికారులు ఇలా వ్యవహరిస్తే ఇక మిగిలిన కేసుల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీన్ని బట్టి అధికారుల్లోని ఆధిపత్య ధోరణి కూడా ఇలాంటి ఘటనలకు ఓ కారణమని అర్థమవుతోంది. షాద్‌నగర్ ఘటనలోనూ మనం గమనిస్తే అగ్రకుల దురహంకారం స్పష్టంగా కనిపిస్తుంది.

ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు అధికారులపై చర్యలు తీసుకున్నంత మాత్రాన బాధితులకు పూర్తి న్యాయం జరగదు. ఇవి కేవలం తాత్కాలిక ఉపశమనాలు మాత్రమే. అంతకుముందు కూడా పలు కేసుల్లో పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన సంఘటనలనేకం. కానీ దాడులు మాత్రం ఆగడం లేదు. మరీ ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా ఇలాంటి దాడుల సంఖ్య పెరిగిపోయింది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే పాలకుల అండ చూసుకొని దళితులు, మైనార్టీలపై పోలీసులు విరుచుకుపడుతున్నారు. బీజేపీ ముందుకు తెస్తున్న కులతత్వ, మతతత్వ, మనువాదమే దీనికి కారణం. అధికారిక లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా ఏడాదిలో యాభై వేలకు పైగా కేసులు నమోదవుతున్నా యంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇలాంటి వివక్షను నిర్మూలించాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వాలదే. తమ బాధ్యతను విస్మరించడం ప్రభుత్వాలకు మంచిది కాదు. షాద్‌నగర్ ఘటనకు కారణమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. మరో అధికారి ఇలా ప్రవర్తించకుండా చట్టాలను పటిష్టంగా అమలు జరిగేలా చూడాలి. అలాగే కులవివక్షపై ప్రభుత్వమే ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. కులవివక్ష, లింగ వివక్ష వంటివి సరైనవి కావని ప్రచారం చేయాలి. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల్లో దీని గురించి స్పష్టంగా ఉంది. ప్రతి నెలలో ఒకరోజు పౌర హక్కుల దినోత్సవంగా పాటించాలి. ఆ రోజు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం గ్రామాలు, బస్తీల్లోకి వెళ్లాలి. అంటరానితనం, లింగ వివక్షపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు పూర్తిగా నిర్మూలించబడతాయి.

హీరో..షిమా..!

యురేనియం పొట్టనిండా తినేసిన
లిటిల్ బాయ్‌ని పొమ్మని
మేఘాల్లోంచి తోసేశారు..
యుద్ధగాళ్లు!
వాడు ఆగమేఘాలమీద
పడిపోతున్నాడు
కొద్ది క్షణాల్లో జరగబోయేది తెలీక...
కింద, పిల్లలు కేరింతలు కొడుతున్నారు
డాక్టర్లు వైద్యం చేస్తున్నారు
నిరుద్యోగులు భవిష్యత్తు కలగంటున్నారు
ఉదయం వేళ అమ్మలు కమ్మని
వంట చేస్తున్నారు...
అంతే! దిగ్మండలం బద్దలైంది!!
పిల్లల నవ్వులు భస్మీపటలమయ్యాయి
ప్రాణాలు పోయినా నిరుద్యోగుల



కళ్లల్లో ఆశలు అలాగే ఉండిపోయాయి
ప్రాణదాతలే ఊపిరొదిలేశారు
అమ్మలు ప్రాణం లేని బొమ్మలయ్యారు
హిరోషిమా కాలుతున్న
చితై చింతిస్తుంటే...
అనుకున్నన్ని శవాలు రాలేదంటూ
లెక్కలేస్తున్నారు..
విమానాల్లో యుద్ధగాళ్లు!!
యుద్ధంలో విజయం
ఉండదు విరామం తప్ప
జపాన్‌ని ఓడించినా
అమెరికా నైతికత ఓడిపోయింది!
అంతా కోల్పోయినా
బూడిదలోంచి ఫీనిక్స్‌లా
హిరోషిమా పునరుజ్జీవించింది...
యుద్ధం ఏ సమస్యనీ
పరిష్కరించిన దాఖలేవ్!
అది మిగిల్చిన సమస్యలు కోకొల్లలు
ప్రపంచ శాంతి వర్ధిల్లాలి!!

(హిరోషిమాపై అణుదాడికి నిరసనగా)

-భీమవరపు పురుషోత్తమ్
సెల్ :9949800253

హసీనా పతనం... అమెరికా హస్తం?



ఎం కోటేశ్వరరావు
8331013288

ఆకస్మిక, అనూహ్య, నాటకీయ పరిణామాల మధ్య సోమవారం నాడు బంగ్లాదేశ్‌లో రాజకీయ అనిశ్చితికి తెరలేచింది. రాజీనామా కోరుతూ జనం పెద్ద సంఖ్యలో ప్రధాని షేక్ హసీనా నివాసం మీదకు దండెత్తటం, తరువాత పార్లమెంటుపై దాడి, దేశం విడిచి పోవాల్సిందిగా మిలిటరీ ఆదేశించటం, పదవికి రాజీనామా చేసి ఆమె మిలిటరీ హెలికాప్టర్‌లోనే సోదరితో కలసి ఢిల్లీ రావటం, మిలిటరీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ తానే అధికారాన్ని చేపడుతున్నట్లు ప్రకటించటం అంతా కొద్ది గంటల్లోనే జరిగిపోయాయి. మంగళవారం నాడు వెలువడిన వార్తల ప్రకారం నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనిస్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్ప డాలని ఆందోళనకారులు కోరుతున్నారు. డెబ్బయారేండ్ల షేక్ హసీనా వరుసగా జనవరిలోనే నాలుగోసారి అధికారానికి వచ్చారు. ఏడాది కూడా గడవకముందే దేశం విడిచి వెళ్లాల్సి వచ్చింది. పార్లమెంటును రద్దు చేసిన దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ త్వరలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించాడు.ప్రతిపక్ష నాయకురాలు బేగం ఖలీదా జియాను జైలు నుంచి విడుదల చేశారు. అవినీతి కేసులో పదిహేడేండ్లుగా జైలు శిక్షను అనుభవిస్తున్న 78 ఏండ్ల మాజీ ప్రధాని ఖలీదా అనారోగ్యంతో ప్రస్తుతం జైలు ఆసుపత్రిలో ఉన్నారు. హసీనా రాజీనామా తరువాత కూడా నిరసనలు కొనసాగుతున్నట్లు వార్తలొచ్చాయి.ఇది రాసిన సమయానికి హసీనాకు ఏ దేశం రాజకీయ ఆశ్రయం ఇచ్చేది స్పష్టం కాలేదు. గ్రామీణ బ్యాంకుతో దారిద్ర్య నిర్మూలనకు స్వల్ప మొత్తంలో రుణాలిచ్చే మైక్రోక్రెడిట్ పథకంతో ముందుకొచ్చి మహమ్మద్ యూనిస్ ప్రాముఖ్యత పొందిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 83 ఏండ్ల వయసులో అదే యూనిస్, మరో 13మందిని రెండు నెలలక్రితం అవినీతి కేసులో దోషులుగా తేల్చి ఆరునెలల జైలు శిక్ష వేశారు, బెయిలు మీద ఉన్నాడు. తన టెలికాం కంపెనీ సిబ్బంది సంక్షేమ నిధుల్లో రెండు కోట్ల డాలర్లమేరకు విదేశాలకు తరలింపు, దుర్వినియోగం చేసినట్లు ఆరోపణ. అయితే తన మీద తప్పుడు కేసులు పెట్టినట్లు అంటున్నాడు.అతని మీద ఇంకా వందకేసులు ఉన్నాయి.తాజా పరిణామాల వెనుక ఏం జరిగిందనేది వెల్లడి కావాల్సి ఉంది.అమెరికా హస్తం ఉన్నట్లు చెబుతున్నారు.

జనం,ప్రతిపక్షాల అసంతృప్తిస్వరం

రద్దయిన పార్లమెంటులో 350కి గాను అవామీ లీగ్‌కు 306 స్థానాలున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి), పరిమితమైన బలం కలిగిన కమ్యూనిస్టు, ఇతర వామపక్షాలతో కూడిన కూటమి, ఇతర చిన్న పార్టీలు ఈ ఎన్నికలను బహిష్కరించాయి. ఎన్నికలను తటస్థ ప్రభుత్వ ఆధ్వర్యంలో జరపాలని, ప్రతిపక్షాల అణచివేతకు నిరసనగా తాము పోటీ చేయటం లేదని అవి ప్రకటించాయి.2018లో జరిగిన ఎన్నికల్లో 80.2, అంతకుముందు 61.29శాతం ఓట్లు పోలుకాగా ఈ ఏడాది 41.8శాతమే నమోదై జనం అసంతృప్తి వెల్లడైంది. పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోసం సాగించిన పోరు ఫలించి 1971లో స్వతంత్ర బంగ్లాదేశ్ ఏర్పడింది. ఆ విముక్తి పోరాటానికి నాయకత్వం వహించి బంగ బంధుగా పేరు తెచ్చుకున్న తొలి ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ కుమార్తె షేక్‌హసీనా. 1975లో జరిగిన మిలిటరీ తిరుగుబాటులో ముజిబుర్ రహమాన్‌తో పాటు కుటుంబ సభ్యులందరినీ చంపివేశారు. ఆ సమయంలో విదేశాల్లో ఉన్న హసీనా, ఆమె సోదరి రెహనా, హసీనా భర్త ఎంఎ వాజెద్ మియా ఢిల్లీలో అణుశాస్త్రవేత్తగా పనిచేస్తుండటతో అతను, వారి పిల్లలు కూడా హత్యా కాండ నుంచి తప్పించుకున్నారు. తొలుత వారు జర్మనీలో, తరువాత మనదేశంలో ఆశ్రయం పొందారు. ఆమె ప్రవాసంలో ఉండగానే 1981లో అవామీలీగ్ నేతగా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష నేతగా ఆ తరువాత 1996నుంచి 2001వరకు తొలిసారి ప్రధానిగా పనిచేశారు. రెండవసారి 2009లో బాధ్యతలు చేపట్టి సోమవారం నాడు రాజీనామా చేసేవరకు అదే పదవిలో కొనసాగారు. మొత్తంమ్మీద ఇప్పటివరకు ఆమెమీద పందొమ్మిది సార్లు హత్యాప్రయత్నాలు జరిగినట్లు చెబుతారు. మత తీవ్రవాదులను అణచివేసిన నేతగా పేరుతెచ్చుకున్నారు.ముజిబుర్ రహమాన్ హత్య తరువాత మిలిటరీ నియంత జియావుర్ రహమాన్ అధ్యక్షుడిగా అధికారానికి వచ్చాడు. 1978లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీని ఏర్పాటు చేశాడు.1981లో మిలిటరీ తిరుగుబాటులో హతమయ్యాడు. తరువాత ఆ పార్టీకి భార్య ఖలీదా జియా నేతృత్వం వహించటమే కాదు, రెండుసార్లు ప్రధానిగా పనిచేశారు.తాజా ఎన్నికలను బహిష్కరించారు. జియావుర్ రహమాన్ అధికారంలో ఉండగా ముస్లిం ఛాందసవాదులను ప్రోత్సహించి ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు చూశాడు. బిఎన్‌పి మితవాద పార్టీ, దానికి జమాయతే ఇస్లామీ పార్టీ మద్దతు ఇస్తున్నది. మరో మిలిటరీ నియంత ఎర్షాద్ అధికారాన్ని చేజిక్కించుకోవటంతో అతగాడిని గద్దెదించేందుకు షేక్ హసీనా-ఖలీదా జియా ఇద్దరు చేతులు కలిపి ఆందోళనలు నిర్వహించారు. ఎర్షాద్ పదవి నుంచి దిగిన తరువాత ఇద్దరూ ప్రత్యర్థులుగా మారారు.



> **బంగ్లా పరిణామాలు మరోసారి అమెరికాకు అనుకూలంగా మారితే అది చైనాను దెబ్బతీయాలని కోరుకొనే శక్తులకు సంతోషం కలిగిస్తుందని వేరే చెప్పనవసరం లేదు. అయితే అదే సమయంలో మనకూ ఇబ్బందే. ఉక్రెయిన్ సంక్షోభంలో తటస్థంగా ఉన్నందుకు మనమీద కసితో ఉన్నా, ఇతర అంశాలలో మద్దతిస్తున్న కారణంగా మింగా కక్కలేకుండా ఉంది. ప్రతిపక్ష బిఎన్‌పికి మతోన్మాద జమాతే ఇస్లామీ మద్దతు, దానికి పాకిస్థాన్‌తో సంబంధాలున్నందున షేక్ హసీనా గెలవటం మన దేశానికి ఊరట కలిగించే అంశంగా భావించారు. ఇప్పుడు అమెరికా అనుకూల మిలిటరీ లేదా బిఎన్‌పి అధికారానికి వస్తే మనకు తలనొప్పి వ్యవహారమే. మన మీద ఒత్తిడి తెచ్చేందుకు, ఇరకాటంలో పెట్టేందుకు అమెరికా చూస్తుంది.**

అనేక సవాళ్లను ఎదుర్కొన్న హసీనా

షేక్ హసీనా పదవీకాలంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. కరోనా ముందువరకు మెరుగ్గా కనిపించిన ఆర్థికస్థితి తరు వాత ఇప్పటివరకు కోలుకోలేదు.దాంతో 470 కోట్ల డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. ధరలు ప్రత్యేకించి ఆహారద్రవ్యోల్బణం చాలా ఎక్కువగా ఉంది.కరెన్సీ విలువను తగ్గించటంతో జనజీవితాలు అతలాకుతలమయ్యాయి. బంగ్లాదేశ్‌లో ఉన్న ఏకైక అణువిద్యుత్ కేంద్రాన్ని నిర్మించిన రష్యా రానున్న రోజుల్లో మరింతగా సహకరిస్తామని ప్రకటించింది. చైనా ఇస్తున్న అప్పులతో అది మరొక శ్రీలంకగా మారుతుందని ప్రచారం చేశారు. ఇటీవలి కాలంలో రెండు దేశాలు మరింతగా సన్నిహితం కావటమే దీనికి ప్రధాన కారణం. గంగోత్రి నుంచి ప్రారంభమైన గంగానదిని బంగ్లాదేశ్‌లో పద్మ అంటారు. దాని మీద కట్టిన పెద్ద వంతెన నిర్మాణంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారంటూ ప్రపంచబ్యాంకు బహిరంగంగా ప్రకటించి నిధులు నిలిపివేసింది. బంగ్లా ప్రభుత్వం చైనాను సంప్రదించగా 2012లో 360 కోట్ల డాలర్లు ఇచ్చి దాన్ని పూర్తి చేయించింది. రాజధాని ఢాకాతో 21 జిల్లాలను అది అనుసంధానం గావించింది. బిఆర్ఐ పథకంలో చేరి విద్యుత్ కేంద్రాలు, రైల్వే లైన్లు,రోడ్లు, రేవులు, సొరంగాల వంటి పదిహేడు ప్రాజెక్టులకు రుణాలు పొందింది. అంతే కాదు, తనకు అవసరమైన ఆయుధాల్లో 74శాతం చైనా నుంచి పొందుతున్నది. పశ్చిమ దేశాలతో ప్రత్యేకించి అమెరికా పోల్చుకుంటే ఎంతో లాభసాటిగా ఉండటమే చైనా పెట్టుబడుల వైపు మొగ్గుకు కారణం.

'బంగ్లా'పై అమెరికా అస్త్రం!

తన దారికి రాని దేశాల మీద మానవహక్కుల ఉల్లంఘన పేరుతో అమెరికా దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ మీద కూడా అదే అస్త్రాన్ని ప్రయోగించింది. ఈ కారణంగా కూడా హసీనా సర్కార్ చైనాకు మరింత చేరువైంది.2021లో అమెరికా నిర్వహించిన ప్రజాస్వామ్య సదస్సుకు బంగ్లాదేశ్‌ను ఆహ్వానించలేదు. అప్పుడు చైనా రాయబారి బంగ్లాకు మద్దతుగా నిలిచారు.తన ఇండో-పసిఫిక్ వ్యూహం(క్వాడ్)లో చైనాకు వ్యతిరేకంగా కలసిరావాలని జోబైడెన్ తెచ్చిన ఒత్తిడిని బంగ్లా తిరస్కరించింది. అలీన విధానంతో స్వతంత్ర వైఖరిని అనుసరిస్తామని ప్రకటించింది. కొల్‌కతాకు 212 నాటికల్ మైళ్ల దూరంలో బంగాళఖాత తీరంలోని కాక్స్‌బజార్ రేవు ప్రాంతంలో నిర్మించిన జలాంతర్గామి కేంద్రానికి చైనా 120 కోట్ల డాలర్ల సాయం చేసినంత మాత్రాన భారత్ రక్షణకు ఎలాంటి ముప్పు లేదని బంగ్లాదేశ్ ప్రకటించింది. చైనా తమకు ఆర్థిక భాగస్వామి తప్ప రక్షణకు కాదని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌లో చైనా నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలతో భారత్ కూడా లబ్ధిపొందుతుందని, ఈశాన్య భారతానికి వేగంగా భూ, జలమార్గాల ద్వారా సరకు రవాణా చేయవచ్చని కొందరు నిపుణులు చెప్పారు. చైనా పెట్టుబడులతో బంగ్లాదేశ్‌కు ఎలాంటి ముప్పు లేదని వాటి మీద పెట్టుబడికంటే లాభాలు ఎక్కువ అని జహంగీర్ నగర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సాహెబా నామ్ ఖాన్ చెప్పారు. బంగ్లాదేశ్ మీద అమెరికా తెస్తున్న ఒత్తిడి, సృష్టించిన పరిస్థితిని చైనా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నదని మన నరేంద్రమోడీ సర్కార్ అమెరికాకు నివేదించినట్లు 2023 ఆగస్టు 28వ తేదీ హిందూస్థాన్ టైమ్స్ పత్రిక రియాజుల్ హెచ్ లస్కర్ పేరుతో రాసిన ఒక సమీక్ష పేర్కొన్నది.

భారత్‌కు తలనొప్పి వ్యవహారమే!

బంగ్లా పరిణామాలు మరోసారి అమెరికాకు అనుకూలంగా మారితే అది చైనాను దెబ్బతీయాలని కోరుకొనే శక్తులకు సంతోషం కలిగిస్తుందని వేరే చెప్పనవసరం లేదు. అయితే అదే సమయంలో మనకూ ఇబ్బందే. ఉక్రెయిన్ సంక్షోభంలో తటస్థంగా ఉన్నందుకు మనమీద కసితో ఉన్నా, ఇతర అంశాలలో మద్దతిస్తున్న కారణంగా మింగా కక్కలేకుండా ఉంది. ప్రతిపక్ష బిఎన్‌పికి మతోన్మాద జమాతే ఇస్లామీ మద్దతు, దానికి పాకిస్థాన్‌తో సంబంధాలున్నందున షేక్ హసీనా గెలవటం మన దేశానికి ఊరట కలిగించే అంశంగా భావించారు. ఇప్పుడు అమెరికా అనుకూల మిలిటరీ లేదా బిఎన్‌పి అధికారానికి వస్తే మనకు తలనొప్పి వ్యవహారమే. మన మీద ఒత్తిడి తెచ్చేందుకు, ఇరకాటంలో పెట్టేందుకు అమెరికా చూస్తుంది. బంగ్లా పరిణామాల గురించి వివరించేందుకు ప్రధాని నరేంద్రమోడీ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ప్రతిపక్షాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు విదేశాంగ మంత్రి జై శంకర్ ప్రకటించారు. మిలిటరీ అధికారాన్ని స్వాధీనం చేసుకోవటాన్ని అమెరికా స్వాగతించింది.

అనధికారిక చొరబాట్లను నిరోధించేందుకు మన ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళాలను అప్రమత్తం చేసింది. బంగ్లాదేశ్‌లో జరిగిన అనేక పరిణామాల వెనుక గతంలో అమెరికా హస్తం ఉన్నందున ఇప్పుడు కూడా ఆ కోణాన్ని తోసిపుచ్చలేము. హసీనా ప్రభుత్వ వైఫల్యాలతో నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిన కారణంగా అసంతృప్తి తలెత్తింది.ఈ స్థితిలో బంగ్లా విముక్తిపోరులో పాల్గొన్నవారి వారసులకు 30శాతం రిజర్వేషన్లు ప్రకటించటం ప్రభుత్వ వ్యతిరేకులకు కలసివచ్చింది. సుప్రీంకోర్టు దాన్ని ఐదుశాతానికి, మొత్తంగా రిజర్వేషన్లను ఏడు శాతానికి పరిమితం చేయటంతో యువత ఆందోళన సద్దుమణిగింది. అయితే అనూహ్యంగా హసీనా రాజీనామా డిమాండ్‌తో మరోసారి వీధులకు ఎక్కారు. వారిని అధికార అవామీలీగ్ మద్దతుదారులు ఎదుర్కోవటంతో మరోసారి నెత్తురోడింది. అప్పటివరకు ప్రభుత్వ ఆదేశాలను అమలు జరిపిన మిలిటరీ ఆది, సోమవారాల్లో జరిగిన పరిణామాల్లో వ్యతిరేకంగా మారింది. హసీనా జాతి నుద్దేశించి టీవీలో మాట్లాడ కూడదని ఆదేశించటంతో పాటు రాజీనామా చేసి 45 నిమిషాల్లో దేశం వదలిపోవాలని అల్టిమేటం జారీచేసినట్లు వార్తలు వచ్చాయి. కేవలం నెలన్నర క్రితమే మిలిటరీ నూతన అధికారిగా బాధ్యతలు చేపట్టిన వాకర్ ఉజ్ జమాన్ తన స్థానాన్ని పటిష్టపరుచుకొనేందుకు ఇన్ని వారాలు చూసినట్లు కనిపిస్తోంది.

నాటి ఉద్యమ స్ఫూర్తియే... నిజమైన చేనేత దినోత్సవం

నాటి బ్రిటీష్ పాలకులపై మిల్లు వస్త్రాలకు వ్యతిరేకంగా గ్రామీణ ఉపాధి రంగమైన చేనేతను కాపాడుకోవాలని ఆగస్టు 7న ఒక మహత్తర ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైన రోజు. నేడు స్వతంత్ర భారతదేశ పాలకులు అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలపై నాటి ఉద్యమ స్ఫూర్తిని తలుచుకొని ఉద్యమించాల్సిన అవసరం చేనేత కార్మికులపై, అభిమానులపై ఉన్నది. ఆ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన చేనేత దినోత్సవం.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల రాకతో భారత ఆర్థిక వ్యవస్థ, అందునా టెక్స్‌టైల్ రంగం ధ్వంసమైంది. బ్రిటన్‌లో బట్టల పరిశ్రమ పెద్ద ఎత్తున పురోగమించేందుకు ఇది దోహదపడింది. మన దేశం నుండి లక్షల బేళ్ల పత్తి ఇంగ్లాండ్‌కు దిగుమతి చేసుకున్నారు. అక్కడి మిల్లుల్లో తానుల కొద్దీ బట్ట తయారు చేసి భారతదేశంపై డంప్ చేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ పాలకులు అవలంబించిన ద్వంద్వ విధానం వల్ల, అంటే మన దేశం నుండి ఇంగ్లాండులోకి దిగుమతయ్యే బట్టపై విపరీతమైన సుంకాలు విధించడం, ఇంగ్లాండ్ నుండి భారతదేశంలోకొచ్చే బట్ట తక్కువ సుంకాల్లో రావడంతో మన చేనేత రంగం కూసాలు విరిగిపోయాయి. ఈస్టిండియా కంపెనీ కాలం నుండి సాగిన ఈ దోపిడీ మన చేనేత రంగాన్ని ధ్వంసం చేసింది.


ఈ విపత్కర పరిణామాల వలన నేత రంగం నుండి వైదొలిగే వారి సంఖ్య అనివార్యంగా పెరిగింది. పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు తగ్గిపోయారు.1919 జాతీయ కాంగ్రెస్ సభలు చేనేతపై ఒక తీర్మానం చేశాయి. నూలు కరువును పోగొట్టి మార్కెట్ సౌకర్యం కల్పించి చేనేత సంక్షోభాన్ని నివారించాలని తీర్మాన ప్రధాన ఉద్దేశం. మహాత్మాగాంధీ పిలుపునిచ్చిన విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమంలో చేనేత కార్మికులు పెద్దఎత్తున కదిలారు. స్వాతంత్రోద్యమంలో చేనేత ఉద్యమం అంతర్భాగమైన ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం మొదటిసారిగా 1920లో చేనేతపై రాయల్ కమిషన్ వేసింది. ప్రయివేటు పెట్టుబడిదారుల నుండి చేనేతను రక్షించి అభివృద్ధి చేయాలంటే సహకార వ్యవస్థ అవసరమనే అభిప్రాయానికి కమిషన్ రాక తప్పలేదు.1934లో ప్రభుత్వం తొలిగా రాష్ట్రానికి రూ.5 లక్షల చొప్పున సబ్సిడీని అందించింది. 1940లో చేనేత మహాసభ సిఫార్సుల మేరకు నిజ నిర్ధారణ కమిటీ వచ్చింది. కోట్లాదిమంది ప్రజల జీవనోపాధి దృష్ట్యా చేనేత రంగాన్ని సజీవంగా ఉంచాలని ఈ కమిటీ ప్రథమంగా ప్రభుత్వానికి సూచించింది.



కూరపాటి రమేష్
9490098048

చేనేత సంక్షోభం...ఆకలియాత్రలు

స్వాతంత్రానంతరం 1949లో చేనేత అభివృద్ధికై హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ బోర్డ్‌ను ఏర్పాటు చేశారు. ఈ బోర్డు ద్వారా 1953లో మిల్లు బట్టలపై సెస్సు వసూలు చేసి తద్వారా చేనేత అభివృద్ధికి చర్యలు చేపట్టారు. కాంగ్రెస్ పాలకులు పైకి ఎన్ని మాటలు చెప్పినా ఆచరణలో వస్త్ర మిల్లుల యాజమాన్యాలకు కొమ్ముకాశారు. అందుకే పదేండ్లలోపే 1954లో చేనేత పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది. చేనేత కార్మికుల ఆకలికేకలు వినిపించాయి. గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన దుస్థితి వచ్చింది. ఈ సంక్షోభ కాలంలో చేనేత కార్మికులు ఆకలి యాత్రలను నిర్వహించారు. చేనేత రక్షణకై కదిలిన పెద్ద ఉద్యమం అది. రాజాజీతో చర్చించారు. చేనేతను కేవలం వస్త్ర ఉత్పత్తి దృష్టితోనే చూడకూడదు, ఉపాధిని కల్పించే రంగంగా చూడాలని పేర్కొంటూ మొట్టమొదటిసారిగా ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఆయన చేనేత రిజర్వేషన్లను ప్రవేశపెట్టారు. అప్పుడు కానుంగో కమిటీ పేరుతో టెక్స్‌టైల్ ఎంక్వైరీ కమిటీని వేశారు. పెట్టుబడిదారుల ఒత్తిడితో ఈ కమిటీ మరో ఇరవైయేండ్లలో చేనేత మగ్గాలన్నీ మిల్లులుగా మార్చాలని చెప్పింది. అంటే మిల్లుల ప్రవేశంతో చేనేతను సమాధి చేయాలనే యోచన ఇది. 1974లో శివరామన్ అధ్యక్షతన ఏర్పడిన హైపవర్ కమిటీ చేనేత అభివృద్ధికై జౌళి విధాన మార్పులకు సూచనలు చేసింది. నూటికి 80 మంది చేనేత కార్మికులు ప్రయివేటు రంగంలో ఎలాంటి భద్రత లేకుండా జీవిస్తున్నారని పేర్కొంటూ వారిని రక్షించేందుకు సహకార వ్యవస్థను ఆధారంగా చేసుకోవాలని చెప్పారు. ఐదో ప్రణాళిక అంతానికల్లా అరవై శాతం మందిని సహకార రంగంలోకి తీసుకురావాలని సూచించింది. అలాగే చేనేతకు అవసరమైన ముడిసరుకు, చిలప నూలును సహకార మిల్లుల్లో విధిగా ఉత్పత్తి చేయాలని చెప్పింది.



> **నాటి బ్రిటీష్ పాలకులు అనుసరించిన చేనేత వ్యతిరేక విధానాలతో పాటు స్వతంత్ర భారతదేశ పరిపాలనలో చేనేతను ధ్వంసం చేసేలా రూపొందిన విధానాలను నేడు బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్నది. చేనేత రంగానికి కేటాయించిన పదకొండు రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకుండా చేనేత రిజర్వేషన్ చట్టంలోని ఉత్పత్తులకు మిల్లుల్లో అవకాశాలను కల్పిస్తున్నది. నేడు పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ చీరలు, కరీంనగర్ చెద్దర్లు, వరంగల్ దర్రీస్, సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల కాటన్ చీరలు, ధర్మవరం, కంచి, బెనారస్, మంగళగిరి, వెంకటగిరి మొదలగు వస్త్రాలు మిల్లులపై తయారవుతున్న వాటిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం చూస్తే చేనేతను ధ్వంసం చేసే ఆలోచనలే కనబడుతున్నాయి.**

చేనేతను మింగిన పవర్‌లూమ్ పాలిస్టర్

1978లో జనతా ప్రభుత్వం సమగ్ర జౌళి విధానం తీసుకువచ్చింది. చేనేతను ప్రాధాన్యత గల రంగంగా గుర్తిస్తూనే చేనేత, మిల్లు రంగాలను రెండింటినీ ఆధునీకరించాలని చెప్పింది. సహజమైన నూలుతో పాటు కృత్రిమ ధారాన్ని చేనేతకు అందించాలని పేర్కొంది. 1985వ సంవత్సరంలో నూతన జౌళి విధానాన్ని రాజీవ్ గాంధీ తీసుకువచ్చారు. ఈ జౌళి విధానం పైకి ఎన్ని తీయటి మాటలు చెప్పినా లోపల చేదు వాస్తవాలు ఉన్నాయి. ఉపాధి ప్రాధాన్యతను తొలగించి ఉత్పత్తికి ఉత్పాదకతకు పెద్దపీట వేయడం, నూలు, కృత్రిమ దారాల వస్త్ర నిష్పత్తిని 70-25 శాతం నుండి, 50-50 శాతానికి మార్చడం, పత్తి, పత్తి నూలు ఎగుమతిని అనుమతించడం, కృత్రిమ నూలు (పాలిస్టర్ ఫైబర్) దిగుమతులకు భారీగా సుంకాలను తగ్గించి యథేచ్ఛగా అనుమతించడం, ఆధునీకరణ పేరుతో వందల కోట్ల రూపాయల రాయితీలు ధీరుబాయ్ అంబానీకి (రిలయన్స్) కట్టబెట్టారు. లైసెన్స్‌తో పనిలేకుండా మిల్లులు విచ్చలవిడివ్యాప్తికై 1985 జౌళి విధానం ఉపయోగపడింది. ఈ పరిణామాల వల్ల పదేండ్లలోనే నూలు ధరలు రూ.53 నుండి రూ.225లకు పెరిగాయి. పాలిస్టర్ ధరలు రూ.350ల నుండి రూ.53లకు తగ్గాయి. నూలు ఎగుమతుల వలన చేనేత నూలు కొరత ఏర్పడింది. పవర్‌లూమ్ పాలిస్టర్ బట్టల పోటీకి చేనేత నిలబడలేకపోయింది. చేనేతను ఈ ప్రమాదమే మింగింది. 1976లో ప్రారంభమైన జనత వస్త్ర పథకాన్ని ఈ జౌళి విధానంలో ఉద్ధరిస్తామని చెప్పి 1996వ సంవత్సరానికల్లా రద్దు చేశారు. 22 రకాల చేనేత రిజర్వేషన్ చట్టంపై మిల్లు యాజమానులు స్టేను తీసుకొస్తే ఆ స్టేను తొలగించుకోవడానికి ఎనిమిదేళ్లు పట్టింది. ఆ తర్వాత మీరాసేత్ కమిటీ 22 రకాలను 11 రకాలకు కుదించింది. 1989 వరకు ఉన్న రిబేట్ పథకానికి తూట్లు పొడిచారు. 1998లో నూతన జౌళి విధానం పున: సమీక్ష పేరుతో బీజేపీ ప్రభుత్వం ఎస్సార్ సత్యం కమిటీని ఏర్పాటు చేయగా, చేనేత పరిశ్రమకు గొడ్డలి పెట్టు లాంటి సిఫార్సులను ఈ కమిటీ చేసింది. చేనేతకు కావలసిన చిలపల నూలును మిల్లులు తయారు చేయొద్దని, చేనేత రిజర్వేషన్ చట్టం అవసరం లేదని, దానికి అర్థం లేదని, చేనేతకు సంక్షేమ పథకాలు అక్కర్లేదని, చేనేత వృత్తిని మానుకోవాలంటూ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సత్యం కమిటీ దారుణమైన సిఫార్సులను చేసింది.

చేనేతను ధ్వంసం చేసేలా బీజేపీ విధానాలు

స్వాతంత్ర్యోద్యమ సమయంలో 1905ఆగస్టు 7న కలకత్తాలో మొదలైన స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్ర నినాదంతో పెద్దఎత్తున ఉద్యమం జరిగింది. ఆ రోజును గుర్తు చేసుకుంటూ జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నాము. కానీ నాటి బ్రిటిష్ పాలకులు అనుసరించిన చేనేత వ్యతిరేక విధానాలతో పాటు స్వతంత్ర భారతదేశ పరిపాలనలో చేనేతను ధ్వంసం చేసేలా రూపొందిన విధానాలను నేడు బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్నది. చేనేత రంగానికి కేటాయించిన పదకొండు రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకుండా చేనేత రిజర్వేషన్ చట్టంలోని ఉత్పత్తులకు మిల్లుల్లో అవకాశాలను కల్పిస్తున్నది. నేడు పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ చీరలు, కరీంనగర్ చెద్దర్లు, వరంగల్ దర్రీస్, సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల కాటన్ చీరలు, ధర్మవరం, కంచి, బెనారస్, మంగళగిరి, వెంకటగిరి మొదలగు వస్త్రాలు మిల్లులపై తయారవుతున్న వాటిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం చూస్తే చేనేతను ధ్వంసం చేసే ఆలోచనలే కనబడుతున్నాయి. చేనేత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ చేనేత బోర్డును రద్దు చేయడం, మహాత్మా గాంధీ బునకర్ బీమా యోజన, ఐసిఐసిఐ లాంబార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, చేనేత కార్మికుల హౌస్ కం వర్క్‌షెడ్ లాంటి పథకాలను బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేయడంతో పాటు, చేనేత ముడిసరుకులైన యారన్‌పై ఐదుశాతం, రంగులు, రసాయనాలపై 5-12శాతం జీఎస్టీని విధించి చేనేత కార్మికులకు ముడి సరుకులు అందుబాటులోకి లేకుండా చేసింది. అదే విధంగా చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీని విధించి చేనేత వస్త్ర వినియోగదారులకు, చేనేత వస్త్రాలు అందుబాటులో లేకుండా దూరం చేసి చేనేత వస్త్ర మార్కెట్‌ను దెబ్బ తీసింది. చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధి సంక్షేమం,అభివృద్ధి కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మిల్లు రంగాలకే పెద్దఎత్తున నిధులను కేటాయించి చేనేత విధ్వంస విధానాలను రూపొందించి అమలు చేస్తున్నది.

TCI FINANCE LIMITED

Regd Office: Plot No 20, Survey No 12, 4th Floor, Kothaguda, Kondapur, Hyderabad - 500081. CIN: L65910TG1973PLC031293, www.tcifl.in
Phone No : 040-71204284 & Fax No : 040-23112318

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికానికి కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
	30-06-2024 ఆడిట్‌చేయనివి	31-03-2024 ఆడిట్‌చేసినవి	30-06-2023 ఆడిట్‌చేయనివి	31-03-2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	0.07	-	65.09
పన్ను తరువాత సాధారణ కార్యకాలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(49.79)	(48.69)	(28.05)	(47.97)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(49.79)	(48.69)	(28.05)	(47.97)
కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కంప్రైజింగ్ లాభం/(నష్టం) మరియు కాలవ్యవధిలో ఇతర సమగ్ర ఆదాయం)	283.52	(482.59)	457.90	(50.67)
ఈక్విటీ వాటామూలధనం	1287	1287	1287	1287
రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				(7,756)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) బేసిక్ :	(0.39)	(0.38)	(0.22)	(0.37)
డైల్యూటెడ్ :	(0.39)	(0.38)	(0.22)	(0.37)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) బేసిక్ :	(0.39)	(0.38)	(0.22)	(0.37)
డైల్యూటెడ్ :	(0.39)	(0.38)	(0.22)	(0.37)

గమనికలు:

1. పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 6 ఆగష్టు, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికానికి వివరించిన ఫార్మాట్ యొక్క పై పేర్కొన్న వాటికి సారాంశం. 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన పూర్తి వివరాలు www.tcifl.in, www.bseindia.com & www.nseindia.com వద్ద పెట్టుబడిదారుల కొరకు అందుబాటులో ఉంటాయి.
3. చట్టబద్ధమైన ఆడిటర్లు వారి సమీక్ష రిపోర్టులో క్వాలిఫైడ్ కన్‌క్లూజన్‌కు రిఫర్ చేశారు.

బోర్డు తరపున మరియు కొరకు
TCI Finance Limited
సం/-
మీరా మధుసూదన్ సింగ్
డైరెక్టర్
(DIN - 00415866)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06 ఆగష్టు, 2024

Canara Bank

A Government of India Undertaking
సిండికేట్ Syndicate

ఎఆర్ఎం బ్రాంచ్: గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, ఎంసిహెచ్ నెం.10-3-163/ఎ, ప్లాట్ నెం.85, సర్వే నెం.625, రైల్ నిలయం పక్కన, సికింద్రాబాద్-500 026.
PH : 040- 27725260, 27725259.
E MAIL : cb2752@canarabank.com

విక్రయ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్,2002 మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8(6)తో పాటుగా 9(1) ప్రకారం స్థిరాస్తులను ఇ-వేలం ద్వారా విక్రయ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)కు మరియు హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద తాకట్టుపెట్టబడిన/చార్జ్‌చేయబడిన దిగువ పేర్కొన్న స్థిర ఆస్తిని **అధీకృత అధికారి, స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, సోమాజిగూడ బ్రాంచ్ వారు నిర్మాణాత్మకంగా** తమ స్వాధీనంలో తీసుకోవడం జరిగింది. దీని తదనంతరం ఎఆర్ఆర్ బ్రాంచ్, కెనరా బ్యాంక్ వారికి బదిలీ చేయబడింది. సదరు ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" "ఎక్కడైతే ఉన్నదో అదే విధంగా"** విధానంలో బకాయి ఉన్న మొత్తం **రూ.1,27,97,554.71/-** (30-06-2024 తేదీ నాటికి కాంట్రాక్చువల్ బకాయి) రాబట్టుకునేందుకు **28-08-2024** తేదీన ఇ-వేలం నిర్వహించనున్నారు. మెసర్స్ జయంత్ కన్‌స్ట్రక్షన్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న పార్ట్‌నర్స్ మరియు హామీదారుడు/లు శ్రీ అట్లూరి చంద్రశేఖర్, తండ్రి: శ్రీ ఎ.భగత్ సింగ్ మరియు (బి) శ్రీ అట్లూరి ప్రవంతి, భర్త: శ్రీ ఎ.చంద్రశేఖర్ వారు పైన పేర్కొన్న మొత్తాన్ని స్పెషలైజ్డ్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, సోమాజిగూడ బ్రాంచ్ వారికి బకాయి ఉన్నారు.

ఇ.-వేలం తేది & సమయం: 28-08-2024, ఉ.గం.11-30 నుంచి మ.గం.12-30
(విక్రయం ముగిసేంత వరకు 10 నిమిషాల నిడివితో అపరిమిత పొడిగింపుతో కూడినది)
ధరావత్తును (ఇఎండి) 23-08-2024 తేదిన సా.గం.5-00 లోపు లేదా అంతకంటే ముందుగా జమ చేయాల్సి ఉంటుంది.

స్థిరాస్తుల యొక్క పూర్తి వివరాలు

ఎల్‌ఓటి నెం.1: ఆస్తికి సంబంధించి భవనంతో కూడిన డోర్ నెం.3-71, విస్తీర్ణం 484చ.గ. (399 చ.గ. వాస్తవిక ప్రకారం) ఆర్ఎస్ నెం.371, పొట్టిపాడు గ్రామం& జిపి, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521286, శ్రీమతి ఎ.ప్రవంతి పేరిట సేల్ డీడ్ నెం.7244/2011తో ఉన్నది, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం మరియు హద్దులు: ఉత్తరం: శ్రీ కిషోర్‌కు చెందిన సైట్, తండ్రి పేరు: పి.వెంకట సుబ్బయ్య, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: కిషోర్‌కు చెందిన స్థలం, పి.వెంకట సుబ్బయ్య యొక్క మనుపడు, పడమర: పంచాయతీ రోడ్డు.

రిజర్వ్ ధర: రూ.91,14,000/- **ఇఎండి: రూ.9,11,400/-** **బిడ్ మల్టిపుల్స్: రూ.1,00,000/-**

ఎల్‌ఓటి నెం.2: ఆస్తికి సంబంధించి భవనంతో కూల్చబడిన ఇంటి నెం.3-149/ఎతో పాటుగా భవనం యొక్క విస్తీర్ణం 2904చ.గ, ఆర్ఎస్ నెం.95/3, నెమాలి గ్రామం& జిపి, గంపలగూడెం మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521401, సదరు ఆస్తి ఎ.ప్రవంతి పేరిట ఉన్నది, సేల్ డీడ్ నెం.3983/2010, తిరువూరు స్ రిజిస్ట్రార్ కార్యాలయం జ్యూరిస్డిక్షన్ మరియు హద్దులు: ఉత్తరం: శ్రీ బెల్లం నాగేశ్వర రావుకు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: శ్రీ గరిడేపల్లి రామ కృష్ణకు చెందిన స్థలం, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: పామర్తి వెంకట్‌కు చెందిన ఖాళీ స్థలం.

రిజర్వ్ ధర: రూ.1,12,16,000/- **ఇఎండి: రూ.11,21,600/-** **బిడ్ మల్టిపుల్స్: రూ.1,00,000/-**

బ్యాంక్ వారికి ఉన్న పరిజ్ఞానం మేరకు ఎలాంటి తాకట్టులు లేవు. ఏదేమైనప్పటికీ, వేలంలో పాల్గొనే బిడ్డర్లంతా ఆస్తి యొక్క టైటిల్‌తో పాటుగా తాకట్టులకు సంబంధించి స్వతంత్ర విచారణ చేపట్టాలి మరియు ఇ-వేలంలో పాల్గొనాలి.
విక్రయానికి సంబంధించిన వివరణాత్మక షరతులు మరియు నిబంధనల కోసం కెనరా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్‌లో (www.canarabank.com) "E-Auction" లింక్‌ను క్లిక్ చేయాలి లేదా **అధీకృత అధికారి,** కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, ఫోన్ నెం.040-27725283/ 27725285 నెంబర్లలో అన్ని పనిదినాల్లో కార్యాలయ వేళల్లో సంప్రదించవచ్చును.

తేది:06-08-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు..
కనీస వేతనం రూ.24వేలకు పెంచాలి



- ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.24వేలకు పెంచాలని, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ ఉద్యోగ, కార్మిక సంఘాల గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో లిబర్టీలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని కోటి మంది ప్రజానీకానికి పారిశుధ్య నిర్వహణలో జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులు 25ఏండ్లుగా సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. జీహెచ్ఎంసీలో వేతనాలు పెరిగి మూడేండ్లు అవుతున్నదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పేరుతో వేతనాలు పెంచడంలో జాప్యం చేశారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పోయి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిందన్నారు. జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల్లో అధిక సంఖ్యలో మహిళలే పనిచేస్తున్నారని, మహిళా కమిషనర్ అర్థం చేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు ఆఫ్‌లతోపాటు ఏడాదికి 15రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్తగా తీసుకొచ్చిన వేలి ముద్రలు, బయోమెట్రిక్ విధానంతో సమస్యలు తలెత్తుతున్నాయని, దాన్ని తీసేసి.. బుక్‌లోనే హాజరు తీసుకోవాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జె.వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని, పురుష కార్మికులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హాజరులో, వేతనాల చెల్లింపులో జరుగుతున్న అవినీతిని అరికట్టాలన్నారు. చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు వీవీ మంగపతి మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు అనారోగ్యపాలైనా పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైరయ్యే కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోకపోవడంతో ఉన్న సిబ్బందిపైనే పని భారం తీవ్రంగా పెరుగుతున్నదన్నారు. ఇ.అంజయ్య మాట్లాడుతూ.. రెక్కాడితేగానీ డొక్కాడని కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ (పరిపాలన) నళినీ పద్మావతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు యేసురత్నం, వనంపల్లి జయపాల్‌రెడ్డి, రెబ్బా రామారావు, హెచ్ఎంఎస్ నాయకులు పి.నర్సయ్య, సి.మహేష్, బీఆర్‌టీయూ నాయకులు జి.కుర్మన్న, వి.మారన్న, టీఎన్‌టీయూసీ నాయకులు ఎంకే.బోస్, వెంకటేశ్వరావు, ఐఎఫ్‌టీయూ నాయకులు శివబాబు, ఏఐయూటీయూసీ నాయకులు బాబూరావు, అంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

SRI INDU Institute of Engg. & Tech.

(An Autonomous Institution under UGC, New Delhi)
Estd. 2007
Accredited by NBA & NAAC with A+ Grade | Recognized under 2(f) of UGC Act 1956
Approved by AICTE, New Delhi. | Affiliated to JNTUH, Hyderabad.
Main Road, Sheriguda (V), Ibrahimpatnam (M), R. R. Dist. | Ph: 9347187999, 9640590999.
College Code **INDI**
A Non Minority Institution

ADMISSION NOTIFICATION For B.Tech Management Quota (B Category Seats) 2024-25

Applications are invited for Management (Category B) Seats for the academic year 2024-25.

Course	CIVIL	ECE	CSE	CSE-AI&ML	CSE-CS	CSE-IOT	CSE-DS	AI & DS
Category 'B' Seats	09	18	90	45	09	09	27	09

The application form and instructions to the candidates are available on institute's official website **www.siiet.ac.in**. Candidates are required to submit the application form along with all supporting documents in person. The application fee for Registration is **Rs. 2,000/-** (Non Refundable). The last date for submission of filled in application along with documents in **03.00 PM of August 14th, 2024.** The seats will be filled as per the guidelines of State Council of Higher Education, Govt. of Telangana. The Tuition fee payable is **Rs. 95,000/-** per Annum. For updates on the admission process, the applicants are advised to regularly visit the college website **www.siiet.ac.in.**

Dated 05.08.2024 **Sd/- Principal**

ప్రవేశ ప్రకటన

2024-2025 సంవత్సరానికి "బి" కేటగిరీలోని 30 శాతం కొరకు బి.ఫార్మసీ/బి.ఇ./బి.టెక్. కోర్సులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. , గోకరాజు రంగరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ చేత స్థాపించబడిన నాన్-మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌లోని క్రింద పేర్కొన్న సెల్ఫ్-ఫైనాన్సింగ్ కొరకు. కాంపిటెంట్ అథార్టీ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రవేశాలు చేయబడును. ఆమోదం పొందిన ఎన్ఆర్ఐ సీట్లు, 30 శాతం బి-కేటగిరీ సీట్లలో లభించును.

గోకరాజు రంగరాజు కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధమైనది.
WWW.grcp.ac.in
బి.ఫార్మసీ-30 శాతం సీట్లు అనగా 30 సీట్లు.
బి.ఫార్మసీ ట్యూషన్ మరియు స్పెషల్ ఫీజు, ప్రభుత్వం మరియు కాంపిటెంట్ అథార్టీచే నిర్ణయించబడినది.
రూ.75,000/- + 5,500/- + రూ.3000/- అక్రిడిటెడ్ కోర్సు కొరకు.
ఎన్ఆర్ఐ : 5,000/- యుఎస్ డాలర్లు ఏడాదికి + 5,500/- + రూ.3000/- అక్రిడిటెడ్ కోర్సు కొరకు.

గోకరాజు లైలావతి ఇంజనీరింగ్ కాలేజ్, ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధమైనది.
WWW.glwec.in
బి.ఇ. 30 శాతం సీట్లు సిఎస్ఇ-108, సిఎస్ఇ-ఎఐఎంఎల్-36
బి.ఇ. ట్యూషన్ మరియు స్పెషల్ ఫీజు, ప్రభుత్వం మరియు కాంపిటెంట్ అథార్టీచే నిర్ణయించబడినది.
రూ.75,000/- + 5,500/-
ఎన్ఆర్ఐ : 5,000/- యుఎస్ డాలర్లు ఏడాదికి + 5,500/-

గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ, జెఎన్‌టియుహెచ్ క్రింద అటానమస్.
WWW.griet.ac.in
బి.టెక్. 30 శాతం సీట్లు ఇఇఇ-9, మెకా-9, ఇసిఇ-18, సిఎస్ఇ-180, సిఎస్ఇ-డిఎస్-63, సిఎస్ఇ-ఎఐఎంఎల్-90, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్-18 & సివిల్-9.
బి.టెక్. ట్యూషన్ మరియు స్పెషల్ ఫీజు మరియు ఎన్‌బిఎ, ప్రభుత్వం మరియు కాంపిటెంట్ అథార్టీచే నిర్ణయించబడినది.
రూ.1,30,000/- + 5,500/- + రూ.3000/- అక్రిడిటెడ్ కోర్సు కొరకు.
ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ స్పాన్సర్ చేసిన ఫీజు కొరకు :- సిఎస్ఇ, సిఎస్ఇ-ఎఐఎంఎల్, సిఎస్ఇ-డిఎస్, సిఎస్ఇ-బిఎస్ & ఇసిఇ కోర్సులు : 5,000/- యుఎస్ డాలర్లు ఏడాదికి + 5,500/- + రూ.3000/- అక్రిడిటెడ్ కోర్సు కొరకు.
మెకా, సివిల్ & ఇఇఇ కోర్సులకు ఫీజు : 2,500/- యుఎస్ డాలర్లు ఏడాదికి + 5,500/- + రూ.3000/- - అక్రిడిటెడ్ కోర్సు కొరకు.

దరఖాస్తు ఫారంను వ్యక్తిగతంగా కాలేజీ ఆఫీసు నుంచి పొందవచ్చును/సంబంధిత వెబ్‌సైట్ల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పూర్తి చేసిన ఫారంలను సంబంధిత సర్టిఫికెట్ కాపీలతోపాటు వ్యక్తిగతంగా సంబంధిత కాలేజీల అడ్మిన్ ఆఫీసుల్లో 07-08-2024 నుంచి 13-08-2024 వరకు ఉ.10.30 గం. నుంచి సా.3 గం.ల మధ్యలో.. దరఖాస్తు ఫీజు : రూ.3,000/- డిడి రూపంలో/నగదు ప్రిన్సిపాల్ జిఆర్‌సిపి పేరిట/ ప్రిన్సిపాల్ జిఎల్‌డబ్ల్యుఇసి/ప్రిన్సిపాల్ జిఆర్ఐఇటి. పూర్తి చేసిన దరఖాస్తు సమర్పణకు చివరి తేది : 13-08-2024 సా.3 గం.

సం./-
సెక్రటరీ,
తేది : 06.08.2024 గోకరాజు రంగరాజు ఎడ్యుకేషనల్ సొసైటీ.

కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానామస్ ఇన్స్టిట్యూషన్)

నారాయణగూడ, హైదరాబాద్-500029. ఫోన్ నెం:23261407. www.kmit.in
AICTE ద్వారా ఆమోదించబడింది మరియు JNTU-H కు అనుబంధం,
నాన్-మైనారిటీ ఇన్స్టిట్యూషన్

కేటగిరీ బి- సీట్లు (ఎన్ఆర్ఐ/ మేనేజ్‌మెంట్ కోటా), CSE 162, CSM-90 కింద 2024-2025 విద్యా సంవత్సరానికి I-Year B.Tech లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
అడ్మిషన్ల కోసం దరఖాస్తులను కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు నుండి లేదా వెబ్‌సైట్ నుండి ఆన్‌లైన్‌లో అన్ని పని రోజులలో ఉ.10.00గం.ల నుండి మ.3.00గం.ల వరకు పొందవచ్చు. పూర్తిచేసిన దరఖాస్తు మరియు రూ.4,000/- ప్రాసెసింగ్ ఫీజుతో కళాశాల కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో సమర్పించాలి. మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి మరియు తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు చేయబడతాయి. దరఖాస్తుకు చివరి తేది: 13-08-2024.
బి-టెక్ ట్యూషన్ ఫీజు: రూ.1,03,000/- + జెఎన్‌టియు అనుబంధ ఫీజు, NRI ఫీజు: 5000 USD.
ఏదేని అప్‌డేట్స్ కొరకు రెగ్యులర్‌గా కాలేజ్ వెబ్‌సైట్: www.kmit.in ను దర్శించండి.

తేదీ: 07-08-2024 సెక్రటరీ

pnb Housing Finance Limited

Ghar Ki Baat

అనుబంధం-IV.A- స్థిరాస్తు/ల యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమంతో చదవబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

రిజిస్టర్డ్ ఆఫీసు: 9వ అంతస్తు, అంత్రిక్ష భవన్, 22, కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూ ఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచ్ చిరునామా: పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, హార్లీ డేవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి కాలమ్ (ఎ)లో పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం(డి)లో వివరించిన దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినవి/ చార్జిచేయబడినవి, వాటిని మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్)/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే కాలం (సి)లో వివరించినట్లు నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసుకోబడినవి, వాటిని దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే ప్రాతిపదికన" విక్రయించబడుతుంది.
ఇందుమూలంగా రుణగ్రహీత/ తాకట్టుదారు(లు)/చట్టబద్ధ వారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసు(లు) మరియు సదరు రుణగ్రహీతలు/తాకట్టుదారులు (మరణించిన) వారి అసైనీలకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) & 9 క్రింద కాలం (ఎ)లో సూచించినట్లు, అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి, మెసర్స్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్)/ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ అనగా www.pnbhousing.com లో ఇవ్వబడిన లింకును చూడగలరు.

రుణంనెం.,రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుల (లు)/ చట్టబద్ధమైన వారసుల పేరు (ఎ)	డిమాండ్ చేసిన మొత్తం&తేదీ (బి)	స్వాధీనతా స్వభావం (సి)	తాకట్టుపెట్టిన ఆస్తుల వివరణ	రిజర్వు ధర (ఆర్‌పి)	ధరావత్తు (ఆర్‌పిలో 10%) (ఎఫ్)	బిడ్‌దాఖలు చేయు చివరి తేది(జి)	బిడ్ పెంపుదల రేటు (హెచ్)	తనిఖీ తేది & సమయం (ఐ)	వేలంతేది & సమయం (జె)	తెలిసిన రుణభారాలు/కోర్టు కేసులు ఏవైనా ఉన్నట్లో (కె)
NHL/HYD/0719/721107 గోగినేని బాలకృష్ణ, దగుబాటి బేబీ లక్ష్మి ప్రసన్న, బి.ఓ. బంజారాహిల్స్	Rs. 3,76,95,480.69 27.01.2022	(భౌతికంగా)	ఆస్తికి సంబంధించి ఆఫీస్ నెం.4, ఫ్లాట్ నెం.1 2 7 8 9 10 11, మున్సిపల్ నెం.7 1 58, సర్వే నెం.191 192 130/2, వంశీ ఎంపరర్ నేమ్డ్ సురేఖ్స్ ఛాంబర్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.	Rs. 2,29,64,000/-	Rs. 22,96,400/-	26.08.2024	Rs. 2,00,000/-	13-08-2024 ఉ.గం.11-00 నుంచి సా.గం.5-00 వరకు	27-08-2024 మ.గం.1-00 నుంచి మ.గం.2-00 వరకు	నిల్/ తెలియదు

★ చెల్లింపు తేది నాటికి మరియు/ లేదా సంపూర్ణ తేదినాటికి చెల్లించిన వర్తించు విధంగా వార్షికంగా 18% తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొదలైన వాటితోసహా. పిఎన్‌బి హౌసింగ్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి ఉన్నంత సమాచారం మేరకు, కాలమ్ నెం.కె లో వివరించినవి మినహా పై పేర్కొన్న స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించిన ఇతర రుణభారాలు/ క్లెయింలు లేవు. తదుపరిగా, సదరు రుణభారాలున్నట్లో సఫలీకృత కొనుగోలుదారు/ బిడ్డరుదారువే చెల్లించబడును. పేర్కొన్న రుణభారాలకు వాస్తవికతకు సంబంధించి నిర్ధిత కొనుగోలుదారు/ బిడ్డరుదారులను స్వతంత్రంగా విచారణ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.
1) తేది నాటికి, కాలమ్ నెం.జెలో పేర్కొన్న స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించుట, అలినేటింగ్ మరియు/లేదా డిస్పోసింగ్ నుండి PNBHFL యొక్క అధీకృత అధికారి/ PNBHFL కోర్టు ఇంజక్షన్ లేదా మరియు/ ఇతర నిషేధిస్తున్న ఆదేశాలు లేవు. 2) కాలమ్ నెం.జెలో సూచించిన ఏదేని ఉన్నట్లో ప్రొసీడింగ్స్/ జారీచేసిన ఉత్తర్వులలో స్టేటింగ్ యొక్క కలిపి చేయుటకు నిర్ధిత కొనుగోలుదారు/ బిడ్డరుదారు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా విచారణ జరుపుకోవాలి. అందుకు సంబంధిత టైటిల్ యొక్క పత్రాల యొక్క టైటిల్‌కు పరిమితంకాకుండా PNBHFL వద్ద అందుబాటులో కలవు మరియు బిడ్డరుదారులు చేయుట/బిడ్ దరఖాస్తుఫారం లేదా ఆఫర్లు చేయుటకు ముందుగా అన్ని అంశాలన పరిమాణ సంతృప్తి చెందవలెను. బిడ్ ఫారంతోసహా ఈ వేలం యొక్క నియమనిబంధనలకు బిడ్డరుదారులు సంతకంచేయాలి. 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(3) నియమాలను దయచేసి గమనించాలి. అదేరోజున లేదా మరుసటి పనిరోజున (ధరావత్తుతోసహా) అమ్మకపు ధరలో 25%ను బిడ్డరుదారు/ కొనుగోలుదారు చట్టబద్ధంగా డిపాజిట్ చేయాలి. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(2)ను అనుసరించి సెక్యూర్డ్ క్రెడిటర్‌చే అమ్మకం ధరలో 25% స్వీకరణ తరువాత మాత్రమే బిడ్డరుదారు/ కొనుగోలుదారు పేరున అమ్మకం నిర్ధారించబడును. అమ్మకం నిర్ధారణ మొత్తంలో మిగిలిన 75%ను అమ్మకం నిర్ధారణ లేఖ అక్నాలెడ్జ్‌మెంట్ తేది నుండి 15 రోజుల్లోపు కొనుగోలుదారు డిపాజిట్ చేయాలి. సదరు డిపాజిట్ విఫలం చెందితే, ఆస్తి/సెక్యూర్డ్ అసెట్ తిరిగివిక్రయించబడును. 4) ఇ-వేలం అమ్మకం ద్వారా అమ్మకం నిర్వహించుటకు అధీకృత అధికారికి మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దీని కార్పొరేట్ ఆఫీసు: ప్లాట్ నెం.68, 3వ అంతస్తు, సెక్టార్ 33, గుర్గాంవ్, హర్యానా-122003, వెబ్‌సైట్: www.bankeauctions.com సహాయం అందిస్తుంది. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం లేదా బిడ్ పత్రాలను పొందుటకు మరియు ఏదేని ఇతర ప్రశ్నలు లేదారిజిస్ట్రేషన్ కొరకు, మీరు పిఎన్‌బిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత వ్యక్తులైన, శ్రీ.మాధవ్/ విజయ్, మొబైల్ నెం.9948562888/ 7428193765 వారితో కోఆర్డినేట్ చేసుకోండి, ఇమెయిల్ ఐడి:auction@pnbhousing.com లేదా www.pnbhousing.com ను రిఫర్ చేయండి.

ప్రదేశం: బంజారాహిల్స్, తేది:06-08-2024 సం/- అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

OFFER OPENING PUBLIC ANNOUNCEMENT UNDER REGULATION 18(7) OF SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (SUBSTANTIAL ACQUISITION OF SHARES AND TAKEOVERS) REGULATIONS, 2011, AS AMENDED, FOR THE ATTENTION OF THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF

OXYGENTA PHARMACEUTICAL LIMITED

(CIN: L24110TG1990PLC012038)
Registered Office at: Survey No. 252/1, Aroor Village, Sadasivapet Mandal, Medak, Telangana-502 291.
Tel. No.: +91 84552 50080 | **Email ID:** cs@oxygentapharma.com | **Website:** www.oxygentapharma.com

This advertisement is issued by Mark Corporate Advisors Private Limited ("**Manager to the Offer**") for and on behalf of Mr. M V S Prasad Reddy (*alias Mr. Mallu Venkata Siva Prasad Reddy*) ("**Acquirer**") pursuant to Regulation 18(7) of Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended ("**SEBI (SAST) Regulations, 2011**"), in respect of the Open Offer to acquire upto 96,16,000 Equity Shares of ₹10 each of Oxygenta Pharmaceutical Limited ("**OPL**"/"**Target Company**") at a price of ₹16 per equity share, representing 26.00% of the Emerging Voting Share Capital of the Target Company.

This Pre-Offer Advertisement should be read in continuation of, and in conjunction with the:

(i) Public Announcement dated April 08, 2024 ("**Public Announcement**" or "**PA**");
(ii) Detailed Public Statement which was published on April 18, 2024 in the following newspapers: Business Standard (English), Business Standard (Hindi), Navshakti (Marathi) and Nav Telangana (Telugu) ("**Detailed Public Statement**" or "**DPS**");
(iii) Draft Letter of Offer dated April 25, 2024 ("**DLoF**"); and
(iv) Letter of Offer dated July 27, 2024 ("**Letter of Offer**" or "**LoF**").

The Equity Shareholders of the Target Company are requested to kindly note the following information related to the Open Offer:

1) **Offer Price:** The Open Offer is being made by Mr. M V S Prasad Reddy (*alias Mr. Mallu Venkata Siva Prasad Reddy*) ("**Acquirer**") to the Public Shareholders of Oxygenta Pharmaceutical Limited ("**OPL**"/"**Target Company**") to acquire up to 96,16,000 Equity Shares having face value of ₹10 each at a price of ₹16 per equity share ("**Offer Price**"), payable in cash. There has not been any revision in the Offer Price.
2) **Recommendation of the Committee of Independent Directors ("IDC"):** The Committee of Independent Directors ("**IDC**") of the Target Company has issued recommendation (relevant extract) on the Offer, which was published on August 05, 2024 in the above-mentioned newspapers and the same are as under:

Recommendation on the Open offer, as to whether the offer is fair and reasonable	IDC is of the view that Open Offer is fair and reasonable.
Summary of reasons for recommendation	IDC has taken into consideration the following for making the recommendation: IDC has reviewed (a) The Public Announcement ("**PA**") dated April 08, 2024 in connection with the Offer issued on behalf of the Acquirer; (b) The Detailed Public Statement ("**DPS**") dated April 18, 2024; and (c) The Letter of Offer ("**LoF**") dated July 27, 2024. Based on the review of PA, DPS and LoF, the IDC is of the opinion that the Offer Price of ₹16 per equity share for public shareholders offered by the Acquirer (more than the highest price amongst the selective criteria mentioned under Justification of Offer Price) is in line with the regulation prescribed by SEBI under the Regulations and prima facie appears to be justified. However, the Public Shareholders should independently evaluate the Offer and take informed decision in the matter.

3) There was no Competitive Bid.
4) The dispatch of Letter of Offer to the Public Shareholders as on the Identified Date i.e., July 25, 2024 is in accordance with Regulation 18(2) of SEBI (SAST) Regulations, 2011 and has been completed (either through electronic mode or physical mode) on August 01, 2024. The Identified Date was relevant only for the purpose of determining the Public Shareholders to whom the LoF was to be sent. It is clarified that all the Public Shareholders (even if they acquire equity shares and become shareholders of the Target Company after the Identified Date) are eligible to participate in the Open Offer.
5) A copy of the LoF is also available on the website of SEBI at www.sebi.gov.in and BSE at www.bseindia.com. A summary of the procedure for tendering of equity shares in the Open Offer is as below:
   a) **In the case of Equity Shares held in physical form:** Public Shareholders holding Equity Shares in physical form may participate in the Open Offer through the relevant Selling Broker by providing name, address, distinctive numbers, folio numbers, number of Equity Shares held, number of Equity Shares tendered and other relevant documents as mentioned in paragraph 8.12 of the LoF along with duly filled and signed Form SH-4.
   b) **In case of Equity Shares held in dematerialized form:** Public Shareholders who desire to tender their Equity Shares under the Open Offer would have to approach their respective stock brokers ("**Selling Broker**") registered with BSE within the normal trading hours of the secondary market, during the Tendering Period in accordance with the procedure as mentioned in point no. 8.11 of the LoF.
   c) **In case of non-receipt/non-availability of the form of acceptance/ withdrawal, the application can be made on plain paper along with the following details:**
      - In case of physical shares: Name, address, distinctive numbers, folio nos. number of shares tendered/ withdrawn.
      - In case of dematerialized shares: Name, address, number of shares tendered/withdrawn, DP name, DP ID, Beneficiary account no. and a photocopy of delivery instruction in "off market" mode or counterfoil of the delivery instruction in "off market" mode, duly acknowledged by the DP in favour of the Depository Escrow Account.
6) The Open Offer will be implemented by the Acquirer through Stock Exchange Mechanism made available by the Stock Exchanges in the form of separate window ("**Acquisition Window**") as provided under the SEBI (SAST) Regulations, 2011 and SEBI circular CIR/CFD/POLICYCELL/1/2015 dated April 13, 2015 issued by SEBI as amended via SEBI circular CFD/DCR2/CIR/P/2016/131 dated December 09, 2016 and SEBI circular SEBI/HO/CFD/DCRIII/CIR/P/2021/615 dated August 13, 2021, as amended, including any guidelines and circulars issued in relation to the same by the Stock Exchange, clearing corporations and SEBI ("**Acquisition Window Circulars**").
7) All Documents/information referred under the "Documents for Inspection" will be made available electronically as well as physically for inspection by the Public Shareholder(s) of the Target Company.
8) The Final Observation Letter No. SEBI/HO/CFD-RAC-DCR1/P/OW/2024/23611/1 dated July 23, 2024 and the comments received from SEBI in terms of Regulation 16(4) of the SEBI (SAST) Regulations, 2011 have been duly incorporated in the Letter of Offer and also in this advertisement to the extent applicable.
9) The total purchase consideration for the SPA is ₹1,20,00,000. The Acquirer has paid an Earnest Money Deposit ("**EMD**") of ₹10,00,000 on execution of the SPA. The balance amount after adjusting the EMD has been paid by the Acquirer to the Promoter Seller on June 10, 2024.
10) The total purchase consideration for the MOU is ₹10,42,89,000. The Acquirer has paid an amount of ₹20,00,000 (₹10,00,000 each to Non-Promoter Seller 1 and Non-Promoter Seller 2) on execution of the MOU. The balance amount after adjusting ₹20,00,000 was to be paid by the Acquirer to the Sellers on or before June 30, 2024. However, the said date of payment has been extended until seven days from the closure of Open Offer process under SEBI (SAST) Regulations, 2011 by way of entering a Supplementary MOU between the Acquirer and the Non-Promoter Sellers on June 29, 2024.
11) The Equity Shares issued and allotted under the Preferential Issue to the Acquirer and Deemed PACs, is kept in a separate Demat Escrow Account, opened with R.L.P. Securities Private Limited, Account No. 1204340000199247 titled "OXYGENTA PHARMACEUTICAL LIMITED OPEN OFFER ESCROW DEMAT ACCOUNT 2024". The Acquirer and Deemed PACs to the Acquirer will not exercise any voting rights over such shares being kept in escrow until the expiry of the offer period in accordance with the SEBI (SAST) Regulations, 2011 and the Demat Escrow Account will be closed thereafter.
12) The provisions of Chapter V of the SEBI (SAST) Regulations, 2011 are not applicable to the Acquirer as he does not hold any shares in the Target Company as on date, since the shares allotted to the Acquirer and Deemed PACs on Preferential Allotment basis are kept in a separate Demat Escrow account until the completion of the Open Offer process. Further, they will not exercise any voting rights over such equity shares.
13) There are no regulatory actions/administrative warnings/directions subsisting or proceedings pending against the Manager to the Offer under SEBI Act, 1992 and Regulations made thereunder or by any other Regulator, except for administrative warning letter no. SEBI/HO/CFD/SEC-3/OW/P/2023/44904/1 dated November 07, 2023 and SEBI/HO/CFD/SEC-5/OW/P/2024/10509/1 dated March 14, 2024 for violations of Regulations/Circulars/ Notification under SEBI Act 1992.
14) There are no penalties levied by Securities and Exchange Board of India ("**SEBI**")/Reserve Bank of India ("**RBI**") on Manager to the Offer.
15) There are no regulatory actions/administrative warnings/directions subsisting or proceedings pending against Venture Capital and Corporate Investments Private Limited (Registrar to the Offer) under SEBI Act, 1992 and Regulations made thereunder or by any other Regulator.
16) As on the date, there are no penalties levied by Securities and Exchange Board of India ("**SEBI**")/Reserve Bank of India ("**RBI**") on Venture Capital and Corporate Investments Private Limited (RTA to the Offer).
17) The Acquirer does not have any relationship either with the existing Promoter/Promoter Group, Public Shareholders and/or Sellers of the Target Company. Further, the Acquirer does not have any relationship with the warrant holders of the Target Company namely Mr. Devarapally Venkateshwara Reddy and Mr. Bandi Satyanarayana Reddy.
18) As on date, the Acquirer is neither holding any kind of stake in the Target Company nor he is having any relationship with/interest in the Target Company, except for (i) business transactions in the nature of vendor and vendee in the ordinary course of business with the entities namely Amigos Molecular Solutions Private Limited and Amigos Minerals LLP (partnership firm) where acquirer is a shareholder and partner respectively.
19) The Authorized Share Capital of the Target Company was ₹35,00,00,000 comprising of 3,50,00,000 Equity Shares having face value of ₹10 each. The Target Company in its Board Meeting held on April 08, 2024 and Shareholders meeting held on May 09, 2024 had approved the increase in the Authorized Share Capital to ₹37,50,00,000 comprising of 3,75,00,000 equity shares having face value of ₹10 each. The current paid-up Equity Share Capital of the Target Company is ₹35,48,35,000 comprising of 3,54,83,500 equity shares having face value of ₹10 each fully paid up including 20,00,000 equity shares allotted on Preferential basis on May 21, 2024. Further, as on date the Target Company does not have any equity shares which are not listed on the Stock Exchange.
20) The listing approval for 20,00,000 Equity Shares, which were allotted on May 21, 2024 was received from BSE vide its letter dated June 05, 2024.
21) As on date, the Target Company is fully compliant with the listing requirements. Further, there has not been any penal/punitive action taken by BSE.
22) There are no depository receipts issued by the Target Company in foreign Countries.
23) There are no reports filed under Regulation 10(7) of SEBI (SAST) Regulations, 2011 by the Promoter/Promoter Group during the financial year in which the Public Announcement has been made and for a period of eight financial years preceding the financial year in which the Public Announcement has been made.
24) The Promoter/Promoter Group of the Target Company do not have any relationship with the warrant holders of the Target Company namely Mr. Devarapally Venkateshwara Reddy and Mr. Bandi Satyanarayana Reddy.
25) The equity shares allotted to the Acquirer and the Deemed PACs on preferential allotment basis is under lock-in up to January 19, 2026 as per SEBI (ICDR) Regulations, 2018.
26) Note on taxation has been updated as per the current finance budget 2024.
27) **Schedule of Activities:**
The Schedule of Activities have been revised and the necessary changes have been incorporated in the LoF. The Revised Schedule of Activities is in compliance with the applicable provisions of SEBI (SAST) Regulations, 2011 and the same is as under:

Sr. No.	Nature of Activity	Original Schedule Day & Date	Revised Schedule[1] Day & Date
1)	Date of the Public Announcement	Monday, April 08, 2024	Monday, April 08, 2024
2)	Date of publishing the Detailed Public Statement	Thursday, April 18, 2024	Thursday, April 18, 2024
3)	Last date for filing of Draft Letter of Offer with SEBI	Thursday, April 25, 2024	Thursday, April 25, 2024
4)	Last date of a Competing Offer(s)[2]	Friday, May 10, 2024	Friday, May 10, 2024
5)	Last date for receipt of SEBI observations on the DLOF (in the event SEBI has not sought clarifications or additional information from the Manager)	Friday, May 17, 2024	Tuesday, July 23, 2024[3]
6)	Identified Date[4]	Tuesday, May 21, 2024	Thursday, July 25, 2024
7)	Last date by which the Letter of Offer will be dispatched to the Eligible Equity Shareholders as on the identified date	Wednesday, May 29, 2024	Thursday, August 01, 2024
8)	Last date by which the recommendation of the committee of Independent Directors of the Target Company will be given and published	Friday, May 31, 2024	Monday, August 05, 2024
9)	Last Date for revising the Offer Price/number of shares	Monday, June 03, 2024	Tuesday, August 06, 2024
10)	Date of Public Announcement for Opening the Offer	Tuesday, June 04, 2024	Wednesday, August 07, 2024
11)	Date of Commencement of the Tendering Period ("**Offer Opening Date**")	Wednesday, June 05, 2024	Thursday, August 08, 2024
12)	Date of Closing of the Tendering Period ("**Offer Closing Date**")	Wednesday, June 19, 2024	Thursday, August 22, 2024
13)	Last date for communicating Rejection/acceptance and payment of consideration for accepted equity shares or equity share certificate/return of unaccepted share certificates/credit of unaccepted shares to Demat Account	Wednesday, July 03, 2024	Thursday, September 05, 2024

Notes:
[1] *Where last dates are mentioned for certain activities, such activities may take place on or before the respective last dates.*
[2] *There is no competing offer to this Offer.*
[3] *Actual date of receipt of SEBI observations on the DLoF.*
[4] *Identified Date is only for the purpose of determining the names of the Eligible Shareholders as on such date to whom the LoF will be sent. It is clarified that all the holders (registered or unregistered) of Equity Shares of the Target Company except the Acquirer, Deemed PACs to the Acquirer and Promoters/Promoter Group of the Target Company, are eligible to participate in this Offer any time during the tendering period of the Offer.*

Capitalized terms used in this advertisement, but not defined herein, shall have the same meanings assigned to such terms in the PA, DPS and the Letter of Offer. This advertisement will be available on the website of SEBI i.e., www.sebi.gov.in.

Issued by the Manager to the Offer:

MARK

Mark Corporate Advisors Private Limited
CIN: U67190MH2008PTC181996
404/1, The Summit Business Bay,
Sant Janabai Road (Service Lane),
Off W. E. Highway, Vile Parle (East),
Mumbai- 400 057
Tel. No.: +91 22 2612 3207/08
Contact Person: Mr. Manish Gaur
E-Mail ID: openoffer@markcorporateadvisors.com
Investor Grievance Email ID: investorgrievance@markcorporateadvisors.com
SEBI Registration No.: INM000012128


For and on behalf of the Acquirer:
Sd/-

M V S Prasad Reddy
("Acquirer")

Date : August 07, 2024
Place : Tirupati

బంగ్లా మాజీ ప్రధానికి ఆశ్రయం ఎక్కడ?

- విద్యార్థి ఉద్యమ కోఆర్డినేటర్లతో అధ్యక్షుడు భేటీ



ఢాకా : ఒక రోజంతా అనిశ్చితి, ఉద్రిక్తతలు కొనసాగిన అనంతరం బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపులోకి తీసుకురావడానికి సైన్యం ప్రయత్నిస్తోంది. మంగళవారం నాడు కొంత ప్రశాంతత నెలకొంది. పోలీసులు, జవాన్లు వీధుల్లో గస్తీ తిరుగుతున్నారు. కొన్ని పాఠశాలలను కూడా తెరిచారు. నిరసనల కారణంగా దీర్ఘకాలంగా స్కూళ్లు పనిచేయడం లేదు. బస్సులు, ఇతర ప్రజా రవాణా అంతా సాధారణంగానే కొనసాగింది. వర్తక వ్యాపారాలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు పనిచేశాయి. హసీనా ప్రైవేటు నివాసం సుధా సదన్, ఇతర సంస్థలపై దాడులు జరిగాయి. నిప్పంటించి విధ్వంసకాండకు దిగారు. మంత్రుల నివాసాలు, వారి కార్యాలయాలన్నీ దాడులకు లక్ష్యాలుగా మారాయి. ఢాకాలో, వెలుపల పలు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలపై పార్టీ ఎంపీలు, నేతల నివాసాలపై దాడులు జరిగాయి.

లండన్ కాకపోతే ఎక్కడ ?

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రస్తుతం ఆమె భారత ఇంటలిజెన్స్ ఏజెన్సీల రక్షణలో ఉన్నారు. రాజకీయ శరణార్థిగా యుకెలో ఆశ్రయం కోరినట్లు సమాచారం. బ్రిటన్ ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేవరకు ఆమె భారత్‌లో ఉండేందుకు తాత్కాలిక అనుమతులు ఇచ్చినట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. గత రెండు వారాలుగా అల్లర్ల కారణంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు, ప్రాణనష్టంపై ఐక్యరాజ్యసమితి నేతత్వంలో దర్యాప్తు జరిపించాలని యుకె విదేశాంగ కార్యదర్శి అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇందులో షేక్ హసీనాకు ఆశ్రయమిచ్చే అంశాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. హసీనా సోదరి రెహానా యుకె పౌరురాలు. ఆమె కుమార్తె తులిప్ సిద్దిఖీ ప్రస్తుతం లేబర్ పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నారు. ప్రస్తుతం లేబర్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో, హసీనా బ్రిటన్ ప్రభుత్వాన్ని ఆశ్రయం కోరినట్లు తెలుస్తోంది. తనకు ఆశ్రయం కల్పించడానికి బ్రిటన్ అంగీకరించని పక్షంలో యుఎఇ, సౌదీ అరేబియా వంటి దేశాలతో పాటూ తన ఇతర కుటుంబ సభ్యులు నివసిస్తున్న ఫిన్లాండ్, భారత్, అమెరికాలను కూడా హసీనా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

ఉన్నత పదవుల పునర్వ్యవస్థీకరణ

బంగ్లాదేశ్ సైన్యంలో ఉన్నత పదవుల్లో పెద్ద ఎత్తున పునర్వ్యవస్థీకరణ జరిగింది. జాతీయ టెలికమ్యూనికేషన్ పర్యవేక్షణ కేంద్రం (ఎన్‌టిఎంసి) డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ జియావుల్ అషన్‌ను సర్వీసు నుండి తొలగించారు. ఇంకా అనేక మార్పులు చేపట్టారు.

13 మంది విద్యార్థి ఉద్యమ కోఆర్డినేటర్లతో అధ్యక్షుడు భేటీ

ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ కోటాపై నిరసనలకు దిగిన యాంటీ డిస్క్రిమినేషన్ స్టూడెంట్ మూవ్‌మెంట్‌కి చెందిన 13మంది సభ్యుల బృందంతో అధ్యక్షుడు షహబుద్దీన్ మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, తాత్కాలిక ప్రభుత్వ రూపురేఖలు, తీరుతెన్నులపై వారు చర్చించినట్లు స్థానిక పత్రిక పేర్కొంది.

రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన విద్యార్థి ఆందోళన

జులైలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా డాకా యూనివర్శిటీ సోషియాలజీ విద్యార్థి నహిద్, మరికొందరు విద్యార్థులు చేసిన చిన్న ఆందోళన ఉద్యమంగా మారి ఏకంగా ప్రధాని హసీనాను పదవీచ్యుతురాలిని చేసింది. జులైలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నహిద్ ఇస్లామ్ (26), మరికొందరు విద్యార్థులు ఆందోళన చేస్తుండటంతో పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ పతాకాన్ని నుదుట చుట్టు కొని తరచూ ఆందోళనల్లో మీడియాకు కనిపించాడు.

సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తం

బంగ్లా సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. మేఘాలయలోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. బంగ్లాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా రెచ్చగొట్టే వీడియోలు షేర్ చేయొద్దని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

GOLDEN CARPETS LTD

(CIN No. L17220TG1993PLC016672)

Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన 3 నెలలకు	ముగిసిన సంవత్సరం
	30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024
	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం (నికర)	19.41	30.04	17.94	88.41
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(3.89)	7.34	(6.07)	(4.76)
పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(3.89)	7.34	(6.07)	(4.76)
ఈక్విటీ వాటా మూలధనం	649.02	649.02	649.02	649.02
రిజర్వులు (గత సంవత్సరంలో బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	0	0	0	0
వాటా ఒక్కింటికి రాబడులు (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. -/- చొప్పున)				
బేసిక్ :	(0.06)	0.11	(0.09)	(0.07)
డైల్యూటెడ్ :	(0.06)	0.11	(0.09)	(0.07)
వాటా ఒక్కింటికి రాబడులు (అసాధారణ ఐటంల తరువాత) (రూ. -/- చొప్పున)				
బేసిక్ :	(0.06)	0.11	(0.09)	(0.07)
డైల్యూటెడ్ :	(0.06)	0.11	(0.09)	(0.07)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అథర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: (https://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928) లో అందుబాటులో ఉంటాయి.

for Golden Carpets Ltd.
సం/-
శ్రీ క్రిష్ణ నాయక్
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 06 ఆగస్టు, 2024
ప్రదేశం: హైదరాబాద్

SIGACHI INDUSTRIES LIMITED

229/1 & 9, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad-500049. Telangana.

CIN: L24110TG1989PLC009497

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మరియు దీని సబ్సిడరీల యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినది

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్				కన్సాలిడేటెడ్			
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సంవత్సరం
		30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024	30.06.2024	31.03.2024	30.06.2023	31.03.2024
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	8,181.49	9,082.06	7,946.93	32,907.29	9,738.94	11,137.02	8,633.37	41,064.49
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,272.41	1,698.92	1,362.68	5,513.69	1,639.25	1,721.10	1,470.68	6,977.25
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,272.41	1,698.92	1,362.68	5,513.69	1,639.25	1,721.10	1,470.68	6,977.25
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	928.86	1,172.93	1,013.75	4,101.43	1,275.84	1,517.01	1,087.57	5,726.75
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	931.65	1,191.35	1,011.33	4,112.60	1,279.59	1,535.37	1,086.31	5,729.80
6	ఈక్విటీ వాటా మూలధనం	3,281.95	3,281.95	3,074.25	3,281.95	3,281.95	3,281.95	3,074.25	3,281.95
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	37,744.52	-	-	-	40,821.05
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున)								
	బేసిక్ రూ.లో	0.28	0.37	0.33	1.30	0.40	0.48	0.35	1.81
	డైల్యూటెడ్ రూ.లో	0.22	0.31	0.33	1.10	0.32	0.41	0.35	1.54

గమనికలు:

1) 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలవివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై పేర్కొనట్లు ఉంది. ఇవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 06.08.2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి. పై పేర్కొన్న ఫలితాలకు పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలకు సంబంధించి పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.sigachi.com) పై అందుబాటులో కలవు.

For Sigachi Industries Limited
సం/-
అమిత్ రాజ్ సిన్హా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ
(DIN: 01263292)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-08-2024

G. R. CABLES LIMITED

CIN: L31300TG1992PLC013772

Regd. Off. Add: #301, Madhava Apartments, Hill Colony, Khairatabad, Hyderabad – 500 004, Telangana State. Email: grcablesltd@gmail.com

బోర్డు మీటింగ్ ప్రకటన

సెక్యూరిటీస్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 47ను అనుసరించి, ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి 301, మాధవ అపార్ట్‌మెంట్స్, హిల్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500 004, తెలంగాణ రాష్ట్రం, ఇండియా లో సోమవారం, 12 ఆగస్టు, 2024న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల నిర్వహించుటకు షెడ్యూల్ చేయబడినది.

సదరు నోటీసు కంపెనీ యొక్క వాటాలు జాబితా చేయబడిన స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ లిమిటెడ్ (www.bseindia.com)నందు లభించును.

For G. R. Cables Limited
సం/- నితిన్ కుమార్ మథూర్
పూర్తికాలపు డైరెక్టర్
DIN #06451862

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06-08-2024

Krishna Institute of Medical Sciences Limited
Minister Road, Secunderabad - 500 003, Telangana, India
Phone: +91 40 4488 5000 / 4488 5184 | Fax: +91-40-27840980
www.kimshospitals.com
CIN: L55101TG1973PLC040558

KIMS HOSPITALS™

NOTICE OF 22ND ANNUAL GENERAL MEETING

NOTICE is hereby given that the 22nd Annual General Meeting ("AGM") of Krishna Institute of Medical Sciences Limited ("Company") will be convened on Thursday, 29th August, 2024 at 4.00 P.M. (IST) through Video Conference ("VC") / Other Audio-Visual Means ("OAVM") facility without the physical presence of the Members at a common venue to transact the business as set out in the Notice which is being circulated. The Ministry of Corporate Affairs ("MCA") vide its circular dated General Circular Nos. 14/ 2020 dated April 8, 2020, 17/2020 dated April 13, 2020, 20/2020 dated May 5, 2020 and subsequent circulars issued in this regard, latest being 09/ 2023 dated September 25, 2023 and all other relevant circulars issued from time to time (hereinafter referred as MCA Circulars"), read with Circular No. SEBI/ HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 dated October 7, 2023 issued by the Securities and Exchange Board of India ("SEBI"), from time to time (hereinafter collectively referred to as "the Circulars"), permitted the conduct of the Annual General Meeting ("AGM") through Video Conferencing ("VC")/Other Audio Visual Means ("OAVM"), without the physical presence of the Members at a common venue.

In line with the above-said circulars of MCA and SEBI, the Notice of 22nd AGM and Annual Report for FY 2023-24 has been sent through electronic mode only to such shareholders whose email addresses are registered with the Company/Depositories. Members are requested to refer to the soft copy of the Annual Report. Members may note that the AGM documents are made available on the websites of the Company www.kimshospitals.com, the stock exchanges viz., BSE Limited www.bseindia.com, National Stock Exchange of India Limited www.nseindia.com and the website of the Registrar and Transfer Agent https://instavote.linkintime.co.in.

Remote e-Voting, e-Voting during the AGM and attending the AGM: Pursuant to Section 108 of the Companies Act, 2013, read with the relevant rules made thereunder and regulation 44 of the Listing Regulations, the Company is pleased to provide the facility to the members to exercise their right to vote by electronic means on all the resolutions set forth in the notice of the 22nd AGM.

The remote e-voting period will commence from 9.00 a.m. on Monday, 26th August, 2024 and will end at 5.00 p.m on Wednesday, 28th August, 2024. The e-voting portal shall be disabled by M/s. Link Intime India Private Limited thereafter. The Members who have not cast their vote through remote e-voting shall be eligible to cast their vote through e-voting system available during the AGM. Only persons whose name is recorded in the Register of Members or in the register of beneficial owners maintained by the depositories as on the cut-off date i.e., Thursday, 22nd August, 2024 shall be entitled to avail of the facility of remote e-Voting or e-Voting at the AGM. The voting rights of the Members shall be in proportion to their share of the paid-up equity share capital of the Company as of the cut-off date.

Members will be provided with a facility to attend the AGM through VC / OAVM platform provided by Link Intime. The Members may kindly refer to the detailed guidelines given in the Notes to the AGM notice for e-voting and joining the AGM through VC/OAVM.

For Krishna Institute of Medical Sciences Limited.
sd/-
Umashankar Mantha
Company Secretary & Compliance Officer

Date: 06.08.2024
Place: Hyderabad



వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఈ నెలలోనే నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రారంభిస్తాం
- ఆగమ శాస్త్ర ప్రకారం భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి
- టెక్స్టైల్ పార్కులో కంపెనీల ఏర్పాటు, ఉద్యోగ కల్పనపై సమీక్ష
- మారుమూల ప్రాంతాలలో వైద్య సేవలు :

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందనీ, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ నగర అభివృద్ధిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ, భద్రకాళి దేవస్థానం, మెగా టెక్స్‌టైల్ పార్కు, వరంగల్ ఎయిర్ పోర్టు, నర్సంపేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ తదితర అంశాలపై చర్చించారు. అంశాలవారీగా అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమల్లో వేగం పెంచాలనీ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఎంపికలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు అనుగుణంగానే పనులను చేపట్టాలని వారికి సూచించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో ఏ మాత్రం రాజీ పడకూడదని అన్నారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టుల కోసం రైతు సంతృప్తి చెందేలా మానవీయ కోణంలో భూసేకరణను చేపట్టాలని సూచించారు. ఎయిర్‌పోర్ట్ భూసేకరణ కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ, ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం కావాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పనులను ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీలోగా పూర్తి చేసేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కాళోజీ కళాక్షేత్రం పనులను ఈ నెల 20వ తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే నెలలో సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. చారిత్రాత్మక భద్రకాళీ దేవస్థానం అభివృద్ధి పనులను ఆగమ శాస్త్ర ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. మాడవీధుల నిర్మాణంతో పాటు ఆలయం చుట్టూ రాతి బేస్మెంట్ నిర్మిస్తున్నట్టు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ, ఈ టెక్స్‌టైల్ పార్కులో ఇప్పటి వరకు ఎంత మంది పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నారు, ఎన్ని కంపెనీలకు ఎంత భూములను కేటాయించారు, ఎన్ని పరిశ్రమలు ప్రారంభయ్యాయి, ఎంతమందికి ఉపాధి కల్పించారు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సంపేట మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ను ఈ ఏడాది నుంచే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నందుకు వైద్య శాఖ అధికారులను మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి సమయం తీసుకుని ఈ నెల మూడవ వారంలో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మారుమూల ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా.క్రిస్టినా చొంగ్తును ఆదేశించారు. ఈ విషయంలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం, వరంగల్ మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, శాసన సభ్యులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

10 వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయండి

విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్రంలో పది వేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. అర్హులైన ఎస్జీటీలకు పదోన్నతి కల్పించాలని సూచించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో అప్‌గ్రేడ్ అయిన తర్వాత పదోన్నతి రాక మిగిలిన భాషాపండితులు, పీఈటీలకు పదోన్నతి కల్పించాలని తెలిపారు. బదిలీ అయి విడుదల కాని ఎస్జీటీలను వెంటనే విడుదల చేయాలని కోరారు. గతంలో వివిధ కారణాలతో బ్లాక్ చేయబడిన 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని పేర్కొన్నారు. ఏడు జిల్లాల మోడల్ స్కూల్ టీచర్ల జూన్ వేతనం వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ నాయకులు చంద్రశేఖర్ రావు, బాలాజీ, శ్రీనివాస్, రత్నాకర్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు..ఇందిరమ్మ ఇండ్లు..ఉద్యోగాలు

- ఇప్పటివరకు ప్రజావాణికి 5,23,940 దరఖాస్తులు
- ఇప్పటిదాకా పరిష్కరించినవి 4,31,348
- ఇంకా మిగిలి ఉన్నవి 92592
- ప్రజాభవన్‌కు నేరుగా వచ్చినవి 60 వేలు
- గణాంకాలు విడుదల చేసిన సమాచార పౌర సంబంధాల శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్





రాష్ట్ర సర్కారుకు వెల్లువెత్తుతున్న అర్జీలు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు తీసుకోవడం నిరంతరాయంగా సాగుతున్నది. 50 వారాల్లో 5,23,940 దరఖాస్తులు అందాయి. హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళ, శుక్రవారాల్లో జరుగుతున్న కార్యక్రమానికి 60 వేల అర్జీలు వచ్చాయి. 'మాకు రేషన్ కార్డు ఇప్పించండి'...'మాకు ఇందిరమ్మ ఇల్లు కట్టించండి'...'మాకు ఉపాధి అవకాశం కల్పించండి' అంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. మనిషి జీవనయానంలో కూడూ, గూడూ, ఉపాధి ఎంత ఆవశ్యకమనే విషయాన్ని ఆ అర్జీలు ఎత్తిచూపుతున్నాయి. ప్రభుత్వ విధానపర నిర్ణయాలు, కోర్టుల పరిధిలోని అంశాలు మినహా ప్రజల నుంచి వచ్చిన అర్జీలన్నింటినీ ప్రజాభవన్‌లోని ఆయా శాఖల విభాగాలు అక్కడికక్కడే పరిశీలిస్తున్నాయి. పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాయి. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటిదాకా 4,31,348 పరిష్కారం అయినట్టు రాష్ట్ర సర్కారు ప్రకటించింది. ఇంకా 92,592 పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ గణాంకాలను వెల్లడించింది. ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ప్రజాభవన్‌లో నోడల్ ఆఫీసర్ దివ్య, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మెన్ చిన్నారెడ్డి అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. అర్జీలు రాయలేని వారికి, ఎక్కడ ఇవ్వాలో తెలియనివారికి సహకరించేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. హెల్త్‌తో పాటు అన్ని సంక్షేమ విభాగాల నుంచి అడిషనల్ డైరెక్టర్ స్థాయి అధికారులు ప్రజావాణి డెస్కుల్లో అందుబాటులో ఉంటున్నారు. ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ అధ్వర్యంలో ఒక డెస్కు పనిచేస్తున్నది. అత్యవసర సేవల నిమిత్తం మెడికల్ హెల్ప్ డెస్క్, అంబులెన్స్ సిద్ధంగా ఉంటున్నాయి. మహిళా బాధితులకు తోడుగా ఉండేందుకు సఖి వాహనం, పిల్లలకు బాలారక్ష అంబులెన్సు ఇక్కడే ఉంటాయి. దివ్యాంగుల అర్జీల స్వీకరణకు ప్రత్యేక డెస్కు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యలను, వినతులను చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలకు భోజనానికి ఇబ్బంది కలుగకుండా రూ.5 కే భోజనం సౌకర్యాన్ని సమకూర్చారు. ప్రజావాణిలో ఇచ్చే ప్రతి దరఖాస్తును అక్కడే స్కాన్ చేసి రిఫరెన్స్ ఐడీ నెంబర్ నమోదు చేసి సంబంధిత విభాగానికి పంపిస్తున్నారు. అర్జీదారుని ఫోన్ నెంబర్‌కు ఆ పిటిషన్‌కు సంబంధించిన రిఫరెన్స్ ఐడీ నెంబర్ ఎస్ఎంఎస్ చేస్తున్నారు. ఒకవేళ ఒకే అర్జీదారుడు ఒకే వినతిపై రెండు మూడు సార్లు ప్రజావాణికి వస్తే తెలిసిపోయేలా ఆన్‌లైన్ విధానం అమల్లో ఉంది. అర్జీదారు మొబైల్ నెంబర్ నమోదు చేయగానే తన పిటిషన్ స్కాన్డ్ కాపీ అక్కడ ప్రత్యక్షమవుతున్నది. దీంతో ఆ విజ్ఞప్తి ఏ స్థాయిలో ఉందో అర్జీదారులకు తెలియజేసి అధికారులు పంపిస్తున్నారు. దరఖాస్తుల స్టేటస్ ఏ దశలో ఉందో తెలుసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేను అధికారులు నిర్వహించేవారు. వేలాది మంది బాధితులు ప్రతి వారం దాని చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేది. జిల్లాల్లో పరిష్కారం కాని అర్జీలను రాష్ట్ర స్థాయిలో చెప్పుకునే వెసులుబాటు లేకుండా ప్రభుత్వం నియంత్రించింది. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నది.

ప్రజావాణికి 465 దరఖాస్తులు

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 465 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూకు 117, పౌరసరఫరాల శాఖకు 45, విద్యుత్ శాఖకు 31, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 39, మైనారిటీ వెల్ఫేర్‌కు 58, ఇతర శాఖలకు 175 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు.

'తుమ్మిళ్ల' వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఉద్రిక్తత

- తుమ్మిళ్ల ఎత్తిపోతల మోటార్లు ఆన్ చేయడంలో.. ప్రస్తుత, మాజీ ఎమ్మెల్యేల మధ్య ప్రొటోకాల్ వాదన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తుమ్మిళ్ల ప్రాజెక్టు వద్ద నీటి విడుదల కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని తుమ్మెద ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లను మంగళవారం ఉదయం ఏడున్నర గంటలకు ఎమ్మెల్యే విజయుడు ఆన్ చేసి కాల్వలకు నీటిని విడుదల చేశారు. ఆన్ చేసిన అనంతరం డెలివరీ పాయింట్ దగ్గరకు ఎమ్మెల్యే చేరుకోగానే.. తుమ్మెళ్ళ లిఫ్ట్ మోటార్ దగ్గరకు మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ చేరుకొని ఆన్ చేసిన మోటార్లను ఆఫ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఈ ఎత్తిపోతల ఏర్పాటుకు తానే కృషి చేశానని, మోటర్లూ తానే ఆన్ చేసి రైతులకు సాగునీరు అందిస్తానని పట్టుపట్టారు. దాంతో ప్రస్తుత ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే అయిన తాను అధికారికంగా మోటార్లు ఆన్ చేస్తే ఆఫ్ చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీరు డెలివరీ పాయింట్ దగ్గర పారేవరకూ ఇక్కడి నుంచి వెళ్లేది లేదని నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే బైటాయించారు.

దాంతో జిల్లా పోలీసు యంత్రాంగం శతవిధాల ప్రయత్నం చేసినా ఎవరికి వారు మొండి పట్టుదలతో వ్యవహరిస్తూ ఉన్నారు. దాంతో పోలీసులు ఎమ్మెల్యేను అరెస్టు చేసేందుకు యత్నించగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుపడి రైతుల పక్షాన పోరాటం చేస్తే అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. దాంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

అమ్మకానికి పసికందు

రూ.15వేలకు విక్రయించిన తండ్రి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నవమాసాలు మోసి తల్లి బిడ్డకు జన్మనిస్తే కన్నతండ్రే మద్యం మత్తులో బిడ్డను విక్రయించిన సంఘటన ములుగు జిల్లా ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా వెంకటాపురం(కె) మండలానికి చెందిన జంపయ్య భార్య లక్ష్మి పురిటినొప్పులతో బాధపడుతుండగా ప్రసవం కోసం కొద్దిరోజుల క్రితం ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రిలో చేర్పించారు. కాగా, లక్ష్మి పండంటి ఆడబిడ్డకు జన్మనించింది. అయితే మద్యానికి బానిసైన జంపయ్య వారం రోజుల నుంచి బిడ్డను అమ్మేందుకు ప్రయత్నించసాగాడు. అప్పటికే ఇద్దరు అమ్మాయిలు ఉండటంతో మరో ఆడబిడ్డను పోషించే స్తోమత లేదని, అమ్ముతానని ఆస్పత్రి పరిసర ప్రాంతాల్లో కొంతమందికి చెప్పాడు. ఈ క్రమంలో రామన్నగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి శిశువును రూ.15వేలతోపాటు ద్విచక్రవాహనం ఒప్పందం చేసుకొని 5 రోజుల పసికందును విక్రయించాడు. అయితే లక్ష్మి, ఆమె బంధువులు జంపయ్యను నిలదీయడంతో.. పాప ఆరోగ్యం బాగోలేక మరణించడంతో ఖననం చేసినట్టు బుకాయించసాగాడు. అనుమానం వచ్చిన బంధువులు లక్ష్మిపై ఒత్తిడి తేవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై జంపయ్యను బంధువులు నిలదీయగా రామన్నగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి విక్రయించినట్టు ఒప్పుకున్నాడు. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విచారణ కొనసాగుతుంది.

గోదావరి ఫేజ్-2కు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

- హైదరాబాద్ ప్రజలకు తీపికబురు
- ప్రాజెక్ట్ కోసం రూ.5,560 కోట్లు కేటాయింపు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-2కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భవిష్యత్‌లో హైదరాబాద్ మహా నగర తాగునీటి అవసరాలను మరింత మెరుగు పర్చేందుకు ఈ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నారు. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్ జీవో ఆర్టీ నెంబర్ 345 జారీ చేశారు. గోదావరి రెండో దశ పనులకు రూ.5,560 కోట్లు కేటాయించినట్టు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా హైదరాబాద్ నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాల్ని పునరుజ్జీవం చేస్తూ, హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనున్నట్టు ఆయన వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వివిధ మార్గాల ద్వారా 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. 2030 సంవత్సరం వరకు నీటి అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టీఎంసీల నీరు వాడుకునే వెసులుబాటు ఉండటంతో, అదనపు జలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్-2ను చేపట్టాలని నిర్ణయించారు.

2030 సంవత్సరం నాటికి హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుందనీ,. 2050 నాటికి ఈ డిమాండ్ 1,014 ఎంజీడీలుగా ఉంటుందని అంచనా వేశారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ పథకం ఫేజ్-1 ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తోంది. తాజాగా రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో.. 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం కాగా, మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగిస్తారు. దీని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)ను వ్యాప్‌కోస్ కంపెనీ రూపొందించింది. దీనిలో పంప్‌హౌజ్‌లు, సబ్ స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3,600 ఎమ్ఎమ్ వ్యాసార్థంతో భారీ పైప్‌లైన్ నిర్మించనున్నారు. ఘన్‌పూర్, శామీర్‌పేట్ వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణం చేపడతారు. రెండేండ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం గోదావరి ఫేజ్-1 ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా అవుతుంది.

'నీట్'కు స్థానికత బ్రేక్?

- అర్థంలేని నిబంధనలతో అభ్యర్థుల్లో ఆందోళన
- సవరించాలని కోరుతున్న తల్లిదండ్రులు
- తెలంగాణకు స్థానికులు కారు... ఏపీకీ స్థానికులు కాని వైనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్




జీవితమంతా తెలంగాణలో ఉన్నా...కేవలం రెండేండ్లు ఇతర రాష్ట్రాల్లో చదివితే స్థానికులు కాదు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరించి సీటు తెచ్చుకునే ర్యాంకు తెచ్చుకున్నా...ప్రభుత్వం జారీ చేసిన జీవో కారణంగా లోకల్ క్యాటగిరీలో సీటు కోల్పోవాలి. ర్యాంకు రాగానే సంబురాలు చేసుకున్న కుటుంబాలు కాస్తా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33 కారణంగా హైదరాబాద్ బాటపట్టాయి. స్థానికతను గుర్తించేందుకు ఉన్న ప్రాతిపదికను మార్చాలని ఆ అభ్యర్థులు, కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా ఎంబీబీఎస్, బీడీఎస్‌లో అడ్మిషన్ల కోసం కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసిన నోటిఫికేషన్, ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న స్థానికతను గుర్తించేందుకు ఉన్న నిబంధనలను మార్చడంతో రగడ చోటు చేసుకుంది. 2024-25 ఏడాదికి తీసుకోబోయే అడ్మిషన్లలో స్థానికతను గుర్తించేందుకు తొమ్మిదవ తరగతి నుంచి వరసగా నాలుగు సంవత్సరాలు చదివిన దాన్ని బట్టే స్థానికతను గుర్తించనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో ఎక్కువ మంది పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ కోసం ఆంధ్రప్రదేశ్ నగరాల్లో చదివారు. అప్పటికీ స్థానికతను గుర్తించేందుకు ఇంటర్మీడియట్ విద్యను ప్రాతిపదికగా తీసుకోకపోవడంతో ఇతర నగరాల్లో చదివేందుకు వెళ్లారు. తెలంగాణలోనే నివాసముంటూ కేవలం సరిహద్దుల్లో ఉండి, మంచి చదువు కోసం విజయవాడ, గుంటూరు, కర్నూలు తదితర ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లాల్లో చదివిన విద్యార్థులు ఎక్కువగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఆకస్మిక నిర్ణయం పట్ల అభ్యర్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఉన్నపళంగా స్థానికత నిబంధనలు మారిస్తే ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. పాత నిబంధనలు అమలు చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. గతంలో మాదిరిగానే ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు 6 నుంచి 12వ తరగతి వరకు ఏడేండ్లలో నాలుగేండ్లు ఎక్కడ చదివితే అక్కడ స్థానికతగా పరిగణించాలని కోరుతున్నారు. లేదంటే తమకు ముందే చెబితే ఏదోలా తమ పిల్లలను ఇంటర్మీడియట్ కూడా తెలంగాణలోనే చదివించే వారం కదా... అని వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కారణంగా తమ పిల్లలు తెలంగాణలో స్థానికులు కాకపోగా, ఆంధ్రప్రదేశ్‌లోనూ స్థానికులు కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము తెలంగాణలో స్థానికులమైతే, తమ పిల్లలు స్థానికులు కాకుండా ఎలా ఉంటారని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిబంధనలు సవరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కొంత మంది తల్లిదండ్రులు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు లేఖ కూడా రాశారు.

జీవో 33తో ఇతర రాష్ట్రాల విద్యార్థులు స్థానికులు కారు

మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33తో ఇతర రాష్ట్రాల విద్యార్థులు స్థానికులవుతారనే వాదన సరైంది కాదని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కొట్టిపారేశారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారం ఎంబీబీఎస్ అడ్మిషన్ల కోసం గత ప్రభుత్వం జీవో నెంబర్ 114 (తేదీ 5.7.2017)ని జారీ చేసిందని గుర్తుచేశారు. ఆ జీవో ప్రకారం 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివిన విద్యార్థులను స్థానిక అభ్యర్థులుగా పరిగణించారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ నిబంధనను కొనసాగిస్తూ జీవో నెంబర్ 33 జారీ చేసిందని తెలిపారు. నెంబర్ 114 ప్రకారం, పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివిన విద్యార్థులు కూడా కనీసం 4 సంవత్సరాలు విద్యార్థి చదివిన ప్రాంతానికి స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడతారని స్పష్టం చేశారు. ఒక విద్యార్థి తెలంగాణలో నాలుగేండ్లు, మిగిలిన మూడేండ్లు ఆంధ్రప్రదేశ్‌లో చదివితే ఆ విద్యార్థిని తెలంగాణ స్థానికత కలిగినట్టుగానే పరిగణించారని చెప్పారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం గత పదేండ్లుగా ఈ నిబంధన కొనసాగుతుందని వివరించారు. ఈ నిబంధన 2.6.2024 తర్వాత కొనసాగించలేమని స్పష్టం చేశారు.

మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా ?- కేటీఆర్



ఎడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా ? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తోందని ఆరోపించారు. జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో విద్యార్థుల కళ్లను పొడిచినట్టే ఉన్నాయని తెలిపారు. 9 వ తరగతి నుంచి 12 తరగతి వరకు మన వద్ద చదివిన విద్యార్థులే స్థానికులు అవుతారని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఇతర రాష్ట్రాల విద్యార్థులే తెలంగాణలో లోకల్ అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు ఉన్నందున ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల చాలా మంది ఇక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం వారంతా తెలంగాణలో లోకల్ అవుతారని పేర్కొన్నారు. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో చదివే మన విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2023-24 విద్యా సంవత్సరం వరకు 6వ తరగతి నుంచి 12 తరగతి వరకు నాలుగేండ్లు గరిష్ఠంగా ఎక్కడ చదివితే అదే స్థానికతగా పరిగణించినట్టు గుర్తుచేశారు.

దాని కారణంగా మన విద్యార్థులు ఇంటర్మీడియేట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పటికీ వారు లోకల్ గానే పరిగణించబడే వారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న కొత్త నిబంధనల ప్రకారమైతే వేలాది మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులు తెలంగాణలో లోకల్ అవుతారు. దీంతో మన రాష్ట్ర విద్యార్థులు మెడిసిన్ సీట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో అనుసరించిన విధానాన్నే అనుసరించాలని సూచించారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలి



టీయుఎంహెచ్ఇయూ సమ్మె నోటీస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) సమ్మె నోటీస్ ఇచ్చింది. మంగళవారం యూనియన్ గౌరవాధ్యక్షులు భూపాల్, ఆరోగ్యమిత్రల విభాగం అధ్యక్షులు గిరి యాదయ్య ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ఆరోగ్య మిత్రలు రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఇఓకు సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఆరోగ్య మిత్రల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత ఆరు నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి సీతక్కలకు వినతిపత్రాలు అందజేసిన తగిన స్పందన లేదని తెలిపారు. 14 రోజుల్లోగా సమస్యలు పరిష్కరించాలనీ, లేనిపక్షంలో సమ్మె అనివార్యమని హెచ్చరించారు. రాష్ట్రంలో 900 మంది 16 ఏండ్లుగా అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న సమస్యల పరిష్కారానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. 2023 డిసెంబర్ 8న సీఎం రేవంత్ రెడ్డికి, ఈ ఏడాది ఫిబ్రవరి 3న ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ సీఈవోకు, జూన్ 24న వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మే 10న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి సమస్యలను వివరించినట్టు తెలిపారు. అయినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరోగ్యమిత్రలకు డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి జీవో నెంబర్ 60 ప్రకారం రూ.22,750 వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీతభత్యాలను అవుట్‌సోర్సింగ్ ద్వారా కాకుండా నేరుగా ట్రస్ట్ ద్వారా చెల్లించి కాంట్రాక్ట్ విధానంలోకి మార్చాలని కోరారు. రాబోయే పీఆర్సీలో కనీస వేతనం రూ.35 వేలతో పాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పిస్తూ షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. 16 ఏండ్లుగా పీహెచ్‌సీల్లో విధులు నిర్వహిస్తున్న వారిని అక్కడే తిరిగి నియమించాలనీ, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియార్టీ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని సూచించారు. విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా కల్పించాలనీ, ఉద్యోగులందరికి హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

పయనీర్ కాన్సెప్ట్ స్కూల్ బస్సు బోల్తా

- 9 మంది చిన్నారులకు గాయాలు
- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం
- రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-రాజేంద్రనగర్



ఎత్తయిన ప్రదేశంలో స్కూల్ బస్సు ఆపి, హ్యాండ్ బ్రేక్ వేయకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్కూల్ బస్సు బోల్తా పడి 9 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్ టీఎన్జీవోఎస్ కాలనీలోని పాయనీర్ కాన్సెప్ట్ స్కూల్ బస్సు రోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం విద్యార్థులను తీసుకొని వెళ్లడానికి సిద్ధంగా ఉంది. అయితే బస్సు డ్రైవర్ అయ్యప్ప గుడి వద్ద బస్సు ఆపి, హ్యాండ్ బ్రేక్ వేయకుండా దిగి వెళ్లిపోయాడు. ఆ సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు ఉన్నారు. దాంతో బస్సు ఒక్కసారిగా ఎత్తు నుంచి కిందకి జారుకుంటూ వచ్చి కొద్ది దూరం తర్వాత ఒక కారును ఢీకొని బోల్తా పడింది. ఇది గమనించిన స్థానికులు, స్కూల్ యాజమాన్యం బస్సు అద్దాలను పగలగొట్టి అందులో ఉన్న విద్యార్థులను బయటికి తీశారు. గాయాలైన విద్యార్థులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఇందులో 9 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. బస్సును ఎత్తైన ప్రదర్శనలో ఆపి హ్యాండ్ బ్రేక్ వెయ్యకుండా డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ ఘటన జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్‌సీఏ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

- హెల్త్ కేర్ రంగంలో మరో ముందడుగు
- 400,000 చదరపు అడుగుల విస్తీర్ణం లీజుకు ఓకే



న్యూయార్క్ : హెల్త్‌కేర్ లో ప్రపంచంలో పేరొందిన హెచ్‌సీఏ హెల్త్‌కేర్ హైదరాబాద్ లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించిన ఈ సంస్థ తమ కార్యకలాపాలను మరింతగా విస్తరించనుంది. తెలంగాణలో ఏర్పాటు చేసే కొత్త క్యాంపస్ కు నాలుగు లక్షల చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకుంది. అమెరికా పర్యటనలో హెచ్‌సీఏ హెల్త్‌కేర్‌కు చెందిన ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో తమ హెల్త్ కేర్ సేవల విస్తరణ, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ప్రభుత్వం తగిన మద్దతు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో హెచ్‌సీఏ హెల్త్‌కేర్ తన కార్యకలాపాలను విస్తరిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. దీంతో కొత్త ఉద్యోగాలు లభించటంతో పాటు హెచ్‌సీఏ పెట్టుబడులు తెలంగాణను ఆరోగ్య సంరక్షణ రంగంలో మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు.

హైదరాబాద్ లో హెచ్‌సీఏ ఏర్పాటు చేసే గ్లోబల్ సెంటర్ అర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగంలో ప్రతిభకు పెద్దపీట వేయనుంది. హెచ్సీఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలకమైన హబ్ గా ఉపయోగపడుతుంది. ఈ చర్చల సందర్భంగా హెచ్‌సీఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కెపాబిలిటీస్ నెట్‌వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల అభివద్ధికి తమ విజన్కు అనుగుణంగా ఉన్న హైదరాబాద్‌లో హెల్త్ కేర్ సేవలను విస్తరిస్తున్నట్టు చెప్పారు. ఇక్కడ అందుబాటులో ఉన్న ప్రతిబా వనరులు, మౌలిక సదుపాయాలు కొత్తగా ఏర్పాటు చేయబోయే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ కు బలమైన పునాదులు వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సరికొత్త మైలురాయిగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. హెల్త్ కేర్ రంగంలో హైదరాబాద్ గణనీయమైన వృద్ధి సాధిస్తుందని, హెచ్‌సీఏకు ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ గ్లోబల్ సెంటర్ త్వరలోనే పని ప్రారంభిస్తుందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. బ్రిటన్ తో పాటు ఇరవై దేశాల్లో పలు శస్త్రచికిత్స కేంద్రాలతో పాటు, అత్యవసర సంరక్షణ కేంద్రాలు , ఫిజిషియన్ క్లినిక్‌లతో దాదాపు 188 ఆస్పత్రులు, 2,400 అంబులేటరీ సైట్‌లను ఈ సంస్థ నిర్వహిస్తోంది.

పాలస్తీనాపై మారణహోమాన్ని ఆపాలి


- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమాన్ని వెంటనే నిలిపివేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా రాయినిగూడెంలో "హిరోషిమాపై ఆగస్టు 6న అమెరికా చేసిన అణు బాంబు దాడి"ని పురస్కరించుకొని పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని నిరసిస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలస్తీనాపై ఇజ్రాయిల్ పది నెలలుగా దాడి చేస్తున్నందుకు నిరసనగా, పాలస్తీనాకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఇజ్రాయిల్ సైనికులు అమెరికా మద్దతుతో నిత్యం మారణాయుధాలతో పాలస్తీనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు అనేకమంది చనిపోతున్నారని తెలిపారు. మానవత్వంతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై యుద్ధదాడిని ఆపాలని కోరారు. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా అమెరికాతో సహా వివిధ దేశాల్లో నిరసన ప్రదర్శనలు చేస్తుంటే.. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యాహు పాలస్తీనాకు వ్యతిరేకంగా తాము చేసిన యుద్ధం న్యాయబద్ధమైనదని సమర్థించుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ యుద్ధాన్ని ఆపాలంటే ప్రజా ఉద్యమాలు తప్పనిసరి అని, దానికి ప్రజలు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థి, యువజన, మహిళాలోకం అంతా మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, నాయకులు కొప్పుల రజిత, నామ శిరీష, నామ గంగమ్మ కామల్ల సునీత, చింతమల్ల వినోద, వెలగబోయిన కల్పన, సువర్ణ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న.. 4800 గ్రాముల బంగారం పట్టివేత



నవతెలంగాణ-మునిపల్లి

ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న 4800గ్రాముల బంగారాన్ని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద జరిగింది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ దుబ్బాక శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ముంబై, గోవా నుంచి అక్రమంగా బంగారాన్ని రవాణా చేస్తున్నారనే సమాచారంతో.. ఈఎస్ నవీన్ చంద్ర ఆదేశాలతో మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆరెంజ్ ట్రావెల్స్‌లో పూర్ణ చంద్రేష్ అనే వ్యక్తి 4800 గ్రాముల బంగారాన్ని రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్నామని, అయితే ఆ బంగారానికి సంబంధించి ఎలాంటి అనుమతి పత్రాలు లభ్యం కాలేదని సీఐ తెలిపారు. దాంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఆబ్కారీ శాఖ సిబ్బంది నవ్య, జ్యోతి, అరుణ, జ్యోతి, సాయి, రాజేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరికి ప్రభుత్వ జూనియర్ కాలేజీని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆ కాలేజీలో ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25) నుంచే ప్రవేశాలుంటాయని తెలిపారు. ఇంటర్మీడియెట్ విద్యాశాఖ తదుపరి చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల సంఖ్య 424కి చేరింది.

ప్రతిపక్షాల్లేకుండా చేస్తే.. బంగ్లాదేశ్ పరిస్థితే..!

- కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు పేదల దేవాలయాలు : సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- ప్రజా సమస్యలపై పోరాటాలు తప్పవు : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నవతెలంగాణ-కొత్తగూడెం

ఏ ప్రభుత్వం అయినా ఏకపక్షంగా పాలించి ప్రతిపక్షం లేకుండా చేస్తే బంగ్లాదేశ్‌కు పట్టిన పరిస్థితే ఎదురవుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, బాబు క్యాంపులో మాజీ ఎమ్మెల్యే రజబ్‌అలీ పేరుతో నిర్మించిన సీపీఐ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. సీపీఐ నాయకులు సిహెచ్. మాధవరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లా డారు. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయాలు పేదలకు దేవాలయాలని, వాటిద్వారానే కమ్యూనిస్టు ఉద్యమాలు బలపడాలని అన్నారు. కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజా సమస్యలు అసెంబ్లీలో వినిపిస్తారని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీలో కాకుల కోనలో కోకిలమ్మలా కూనంనేని తన గళం విప్పుతున్నారని చెప్పారు. రాజకీయాల్లో నియంతృత్వం, అహంభావం, అవినీతి ఉండకూడదన్నారు. అహం వల్ల రైతు బంధు ఇచ్చినా కేసీఆర్‌ను ప్రజలు ఓడించారని, అనేక సంక్షేమ పథకాలు ఇచ్చినా ఏపీలో జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి పంపించారని తెలిపారు. ఖమ్మం -సూర్యాపేట రోడ్డు అద్భుతంగా చేసినప్పటికీ పువ్వాడ అజయ్ ఓడిపోయారని వివరించారు. సీపీఐకి కొత్తగూడెం సీటు ఇస్తే, కాంగ్రెస్ నుంచి పొంగులేటి పోటీ చేసి గెలుస్తారని కేసీఆర్ తమకు సీటు నిరాకరించారని తెలిపారు. కానీ అదే పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేసీఆర్‌కు మొగుడై కూర్చున్నాడని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం మోడీ.. నితీష్, చంద్రబాబులను లొంగదీసుకుని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసి ప్రధాని అయ్యారన్నారని విమర్శించారు. జీఎస్టీ పేరుతో కేంద్రం సామా న్యుడి నడ్డి విరుస్తోందన్నారు.

రాజకీయాలు కార్పొ రేటీకరణ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఓడ రేవులు, ఎయిర్ పోర్టులు అదానీకి అమ్మేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను వెతకకుండా, మంచిని మాత్రమే స్వీకరించాలని, ప్రతిపక్షాలను గౌరవించాలని సూచించారు.

మనిషి ఉన్నంతకాలం కమ్యూనిస్టులుంటారు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

మనిషి ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని, ప్రజా సమస్యలపై పోరాటాలు తప్పవని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సుమారు రూ.500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, బైపాస్ రోడ్ల నిర్మాణాలు చేయనున్నట్టు తెలిపారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు ఎస్‌కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ్‌కుమార్ సభలో మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, పూర్ణచంద్రరావు, ఏ.సాయిబాబు, బి. కేశవరావు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్

- ఈ నెల 9 నుంచి 14 వరకు దేశవ్యాప్త క్యాంపెయిన్
- సీడబ్ల్యూఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు
- భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లయిమ్‌లను పరిష్కరించాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ సర్కారు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజా, కార్మిక వ్యతిరేక బడ్జెట్ అనీ, అది కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టేలా ఉందని కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(సీడబ్ల్యూఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు అన్నారు. మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 9 నుంచి 14వరకు దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన ప్రచార క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ బిల్డింగ్, అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ..నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయివేటీకరణను వేగం చేసిందనీ, దేశంలోని బొగ్గు గనులను వేలం వేస్తున్నదని చెప్పారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలోని 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా తెలంగాణ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటైందని చెప్పారు. అందులోని నిధులను పాలకులు వేరే అవసరాలకు మళ్లించారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల వేల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలోని ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో ఉన్న 5 వేల కోట్ల రూపాయల నిధులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా వైద్య పరీక్షలు, ట్రైనింగ్‌ల తదితర పథకాల పేరుతో దుబారా చేస్తున్నారని విమర్శించారు. దుబారాను ఆపకపోతే కార్మికుల సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు మాట్లాడుతూ బోర్డులో వేల కోట్ల రూపాయల నిధులున్నా కార్మికులకు ఇస్తున్న నష్టపరిహారాలను అధికారులు ఎందుకు పెంచడం లేదని నిలదీశారు. కార్మికులకు అమలు చేస్తున్న నష్టపరిహారాన్ని రెట్టింపు చేయాలని కోరారు. కార్మికులు బోర్డులో రిజిస్టర్ అయ్యేటప్పుడు జరిగే చిన్న చిన్న పొరపాట్లను కూడా బోర్డుకొచ్చి సరిచేసుకోవాలని చెప్పడం కార్మికుల సమయాన్ని వృథా చేయడమేనన్నారు. ఆ అధికారాన్ని ఎఎల్‌వోలకు ఇవ్వాలని కోరారు. కార్మిక శాఖ కార్యాలయాలు పైరవీకారులకు, బ్రోకర్లకు అడ్డాలుగా మారాయని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ముదాం శ్రీనివాస్, నాయకులు ఎల్క సోమన్న, సీహెచ్. లక్ష్మీనారాయణ, టి. ఉప్పలయ్య, రాజు, గాలన్న తదితరులు పాల్గొన్నారు.

ఆ నిర్ణయాన్ని ఎన్‌సీఈఆర్టీ వెనక్కి తీసుకోవాలి

- పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించొద్దు : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మూడు, ఆరు తరగతుల పాఠ్యపుస్తకాలపై ఉన్న రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని ఎన్‌సీఈఆర్టీ వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని సర్వసత్తాక, సోషలిస్టు, లౌకిక, ప్రజాస్వామ్య, రిపబ్లిక్‌గా ప్రకటించిందని తెలిపారు. దేశంలో నివసిస్తున్న పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడటమే దాని లక్ష్యమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలనీ, ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశిక కోరుతోందని వివరించారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రవేశికను ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుంచి కనుమరుగైపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానం -2020కి అనుగుణంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్‌సీఈఆర్టీ ద్వారా ఈ పుస్తకాలకు సవరణలు చేస్తోందని విమర్శించారు.

ఈ ఏడాది మూడు, ఆరు తరగతు లకు నూతన పాఠ్యపుస్తకాలను విడుదల చేసిందని తెలిపారు. రాజ్యాంగ ప్రవేశికను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ బి.పద్మ
- డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డిని విధుల నుంచి తొలగించాలి : ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్
- షాద్‌నగర్‌లో భారీ ర్యాలీ, నిరసన
- బాధితురాలు సునీతకు పలువురి పరామర్శ

నవతెలంగాణ-షాద్‌నగర్

దొంగతనం కేసులో అరెస్ట్ చేసిన దళిత మహిళ సునీతను పోలీసులు ఇబ్బందులకు గురిచేసిన కేసులో సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపించి, బాధితురాలికి న్యాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ బి.పద్మ డిమాండ్ చేశారు. బాధిత మహిళను మంగళవారం పరామర్శించి, ఆమె క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. నేరం ఏదైనా సరే మహిళను విచారణ చేయాలంటే మహిళా పోలీసు అధికారులే విచారించాలని అన్నారు. అలా కాకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి మహిళను హింసించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దాడికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకొని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో.. వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి కందుకూరు జగన్, నియోజకవర్గం కన్వీనర్ శ్రీనునాయక్, పద్మారెడ్డి తదితరులు ఉన్నారు.

డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డిని విధుల నుండి తొలగించాలి

బాధిత మహిళపై దాడికి పాల్పడిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామ్‌రెడ్డిని విధుల నుంచి తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు విశారాదన్ మహరాజ్ డిమాండ్ చేశారు. పోలీసుల చేతిలో థర్డ్ డిగ్రీకి గురైన సునీతను షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం ఆయన పరామర్శించి, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం షాద్‌నగర్ ముఖ్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి గంటకు పైగా నిరసన తెలిపారు. దాంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నిరసనకారులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విశారాదన్ మహరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చిందని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బాధిత మహిళపై జరిగిన దాడి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రాం రెడ్డిని విధుల నుంచి తొలగించకుండా సస్పెండ్ చేసి రెడ్లను కాపాడే పనిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. దళితులపై చిత్తశుద్ధి ఉంటే రామ్‌రెడ్డిని వెంటనే ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేసి, అతనిపై మర్డర్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, అబ్దుల్ రెహమాన్, మంచాల బిక్షపతి, జిల్లా కన్వీనర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ ఎగుమతుల క్షీణితపై కేటీఆర్ ఆందోళన

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు, ఉద్యోగాలు క్షీణించటంపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఐటీ ఎగుమతులు, ఉద్యోగాల్లో క్షీణతకు సంబంధించిన గణాంకాలను ఆయన ట్వీట్ చేశారు. 2022-23 సంవత్సరంలో రాష్ట్రం నుంచి 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు ఉంటే, 2023-24 కాలానికి 26,948 కోట్ల ఎగుమతులే జరిగాయని తెలిపారు. అలాగే ఉద్యోగ కల్పన కూడా భారీగా పడిపోయిందన్నారు. 2022-23లో 1,27,594 కొత్త ఉద్యోగాలు వస్తే, 2023-24లో కేవలం 40,285 ఉద్యోగాలు మాత్రమే కల్పించారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐటీ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తుందని విమర్శించారు. ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్ కంపెనీలకు అన్ని విధాలుగా మద్దతు ఇవ్వాలని కోరారు.



ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి, పక్కన వైస్ చైర్మెన్లు వెంకటరమణ, మహమూద్, కార్యదర్శి శ్రీ రాం వెంకటేష్ తదితరులు.

స్పీకర్ నిర్ణయం తర్వాతే న్యాయ సమీక్ష

- పార్టీ ఫిరాయింపుల కేసులో ఏజీ

నవతెలంగాణ-హైదరాబాద్

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు కోర్టులు ఉత్తర్వులు జారీ చేసేందుకు వీల్లేదనీ, ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పులున్నాయని అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ఖైరతాబాద్, భద్రాచలం, స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన దానం నాగేందర్, తెల్లం వెంకటరావు, కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ దాఖలు చేసిన పిటిషన్లపై మంగళవారం జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి విచారణ కొనసాగించారు. విచారణ సందర్భంగా ..'హైకోర్టులో పిటిషన్ వేసి నెల రోజులు అవుతున్నది. ఇప్పటి వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోలేదు. మరో మూడు నెలల వరకు విచారణ జరిగితే అప్పటి వరకు కూడా స్పీకర్ చర్యలు తీసుకోరా?' అని ఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు. స్పీకర్ తన ముందున్న ఫిరాయింపు పిటిషన్లపై తగిన సమయంలోగా నిర్ణయాన్ని వెలువరించాలని షరతు విధిస్తూ ఆదేశాలు జారీ చేస్తే ఎలా ఉంటుందని అడిగారు. దీనిపై ఏజీ సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ ఇవి రాజ్యాంగపరమైన విషయాలనీ, వీటిని కోర్టులు దాటవేయలేవని బదులిచ్చారు. స్పీకర్‌కు గడువు విధిస్తూ కోర్టులు ఆదేశాల జారీకి ఆస్కారమే లేదన్నారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయడానికి వీల్లేదని చెప్పారు. పిటిషనర్ల అత్యుత్సాహాన్ని గమనంలోకి తీసుకోవాలని కోరారు. స్పీకర్ వద్ద పిటిషన్ దాఖలు చేసిన పది రోజులకే పిటిషనర్లు హైకోర్టులో సవాల్ చేశారని చెప్పారు. స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కూడా ఆగలేదనీ, కనీస గడువు కూడా ఇవ్వలేదని వాదించారు. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ పదవి అత్యున్నతమైనదనీ, స్పీకర్ నిర్ణయం తీసుకునే వరకు కోర్టులు జోక్యం చేసుకోరాదని చెప్పారు. ఈ మేరకు సుప్రీం కోర్టు తీర్పులున్నాయని గుర్తుచేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్నాక వాటిపై న్యాయ సమీక్ష చేసేందుకు వీలుందనీ, ఈ విషయాన్ని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని ప్రస్తావించారు. వాదనలు బుధవారం కొనసాగుతాయి.

మొక్కల పెంపకం వివరాలు ఇవ్వండి : హైకోర్టు

రాష్ట్ర వ్యాప్తంగా చెట్లు పెంచడంపై గణాంకాలతో సహా సమగ్ర వివరాలు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 12కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు సీజే బెంచ్ ప్రకటించింది. మొక్కల పెంపకం పెంచాలంటూ హిమాయత్‌సాగర్‌కు చెందిన కె. ప్రతాప్‌రెడ్డి వేసిన పిల్‌లో ఏజీ వాదిస్తూ, గ్రీనరీ విషయంలో అంతర్జాతీయ ప్రమాణాలు ఎనిమిది శాతంగా ఉండగా, రాష్ట్రంలో అది 8.2 శాతంగా ఉందని వివరించారు. 2022-23లో 77,87,561 మొక్కలు, 2023-24లో 72,28,127 మొక్కులు నాటినట్టు తెలిపారు.

ఖైదీల వివరాలివ్వండి

రాష్ట్రంలోని వివిధ జైళ్లల్లో మగ్గుతున్న ఖైదీలు, విచారణ ఖైదీల వివరాలు, వాళ్ల ఆరోగ్య పరిస్థితులు, బెయిల్ వివరాలు ఇవ్వాలని జైళ్ల శాఖను కోరుతూ హైకోర్టు పీపీ లెటర్ రాశారు. తల్లి హత్య కేసులో కొడుకు పోచయ్యకు సిద్దిపేట జైలు యావజ్జీవశిక్షను 2013లో విధించింది. మెదక్ జిల్లా పెద్దగుండెల్లికి చెందిన పోచయ్యకు ట్రయల్ కోర్టు జీవిత ఖైదు అనుభవిస్తూ ఆరేండ్ల కిందట జైల్లోనే మరణించాడు. ఈ విషయం తెలియక హైకోర్టు గత వారం పోచయ్య నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు చెప్పింది. ఆరేండ్ల కిందటనే జైలులో పోచయ్య మరణించిన నేపథ్యంలో ఖైదీల వివరాల సేకరణలో పీపీ ఆఫీసు ఉంది.

బీసీ రిజర్వేషన్ల నివేదిక ఇవ్వండి : హైకోర్టు

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బీసీ జనాభాపై అధ్యయనానికి స్పెషల్ కమిషన్ వేయాలనే ఉత్తర్వుల అమలుపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించి జీహెచ్ఎంసీ చట్టంలోని సెక్షన్లను బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ కుమార్, జె. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్‌ను సీజే బెంచ్ విచారించింది. రాజకీయ వెనుకబాటును ప్రధాన ప్రామాణికంగా తీసుకోవాలని హైకోర్టు గతంలో తీర్పు చెప్పిందని ఏజీ వివరించారు. ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణను ఈనెల 27వ తేదీకి వాయిదా పడింది.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టు గద్దర్

- సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మంగళవారం గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను సీఎం స్మరించుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యనభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్యపర్చారని పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి, తెలంగాణ జన సభతో పాటు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన వారిలో గద్దర్ అగ్రగణ్యుడని గుర్తు చేశారు. పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అనీ, ఆయన చేసిన సాంస్కృతిక, సాహితీ సేవకు గుర్తింపుగా నంది అవార్డుల పేరును గద్దర్ అవార్డులుగా తమ ప్రభుత్వం మార్చిందని సీఎం తెలిపారు. గద్దర్‌తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని ఈసందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు.

పాఠశాల పారిశుధ్య నిర్వహణకు నిధుల విడుదల మంచి నిర్ణయం

- తెలంగాణ పౌర స్పందన వేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇచ్చిన వాగ్దానం మేరకు పాఠశాల పారిశుధ్య నిర్వహణ కోసం నిధులు విడుదల చేయడం మంచి నిర్ణయమని తెలంగాణ పౌర స్పందన వేదిక (టీపీఎస్వీ) తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడేండ్లుగా ప్రభుత్వ బడుల్లో పారిశుధ్య నిర్వహణ పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. గత ప్రభుత్వం కరోనా తర్వాత ఆ బాధ్యతను గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలకు అప్పగించిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక పాఠశాలల్లో ఆ నిర్ణయం అమలు జరగలేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టీపీఎస్వీ ఈ విషయంపై అనేక ప్రాతినిధ్యాలు చేసినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా రూ.మూడు వేల నుంచి రూ.20 వేల వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ నిధులను ఖర్చు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం మంచి నిర్ణయమని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ సక్ర మంగా జరిగితే విద్యార్థుల నమోదు పెరిగే అవకాశముంటుందని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పాఠశాల యాజమాన్యం సమన్వయంతో ఈ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల రెండున ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించిన విధంగా పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఉత్తర్వులను కూడా త్వరలో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.


10, 11 తేదీల్లో పీడియాట్రిక్ అనస్థీషియాలజిస్టుల సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీడియాట్రిక్ అనస్థీషియాలజిస్టుల సమావేశం ఆగస్టు 10, 11 తేదీల్లో హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్నట్టు ఐఏపీఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజా నర్సింగ్ రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "ది పీడియాట్రిక్ అనస్థీషియా కనెక్ట్" థీమ్‌తో బేగంపేటలోని హోటల్ ప్లాజాలో జరగబోయే ఈ సమాశంలో దాదాపు 200 మంది నిపుణులు పాల్గొననున్నారు. దేశంలో 40 శాతం జనాభా పిల్లలే కావడంతో పీడియాట్రిక్ సర్జికల్, మత్తుమందు సేవలకు నానాటికి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. పీడియాట్రిక్ అనస్థీషియా రంగంలో తాజా పోకడలు, పరిణామాలపై అప్‌డేట్ అవ్వడానికి ఈ సమాశాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఐఏపీఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.శైలజ మాట్లాడుతూ ప్రవేశం పొందేందుకు ముందుగానే రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

ప్రజల పక్షాన నిలుస్తున్న నవతెలంగాణ దినపత్రిక



నవతెలంగాణ-చంపాపేట్

నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజలు, కార్మిక వర్గాలు వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలను ప్రచురిస్తూ.. అటు ప్రజలు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది. పాలక ప్రభుత్వంలోని మంచి, చెడులను సమాజానికి వివరిస్తుంది. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ, పాలక ప్రభుత్వ విధా నాలను నిశితంగా విమర్శిస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ. ఈ పత్రిక ప్రజలందరిదీ. మరింత అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

- రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కరుణాకర్ రెడ్డి

'నవతెలంగాణ'కు తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

తొమ్మిదో వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకర్లకు హార్థిక శుభాకాంక్షలు. ముున్ముందు కూడా ఈ పత్రిక ఒక నూతన సమాజ పురోభివృద్ధిలో మంచి గుర్తింపు చెందాలని ఆకాంక్షిస్తున్నాను. సమాజ నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. నిష్పక్షపాతంగా ప్రజల ప్రక్షాన ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వార్తలు అందించాలి.

- రవీందర్ దత్తు, తహసీల్దార్

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ -నాగోల్

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఓ వరం అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నారాయణగూడ ప్రాంతానికి చెందిన సిహెచ్. అనితకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60000 చెక్కు మంజూరైంది. ఈ మేరకు నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో మంగళవారం శ్రీనివాస్ గుప్త ఆ చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యాలకు గురై మెరుగైన వైద్యం అందుకోలేని నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ కల్చరల్ కమిటీ చైర్‌పర్సన్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నాగోల్

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దోపిడీ చీకట్లు కమ్మినవేళ తెలంగాణలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింపజేసిన జ్వాల అని పేర్కొన్నారు. తొలి విడుత పోరాటానికి.. మలి విడుత సమరానికి మధ్య వారధిగా నిలిచి.. తెలంగాణ సాధన ఉద్యమానికి ఐదు దశాబ్దాలు మార్గదర్శనం చేసిన దివిటీ జయ శంకర్ సార్ అని కొనియాడారు. దగా పడిన తెలంగాణకు న్యాయం కోసం జీవితాంతం కొట్లాడిన యోధుడు అని పేర్కొన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై అక్షర శస్త్రాలు సృష్టించిన విరామమెరుగని మేధో పరిశ్రమ ఆచార్య జయశంకర్ సార్ అని, తెలంగాణ మురిసిపోయే పేరు.. మరువలేని పేరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సల్వా చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జ్యోత్స్నప్రభ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా జయశంకర్ సార్ వ్యవహరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి. శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ డి.మధు, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా. డి.శ్రీపతినాయుడు, అధ్యాపకులు డా. వి.నాగరాజు, డా. సుబ్రహ్మణ్యం, డా. గంజి శశిధర్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం కరెంట్ డిఈ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈపి యాదగిరి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డిఈ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో జయశంకర్ సర్ సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈ కె.రాములు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ రమేష్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలో ఉన్న 6వ డివిజన్ శ్రీనివాసపురం కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.. కార్పొరేటర్ దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, వినీల్ గౌడ్, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ'కు వార్షికోత్సవ శుభాకాంక్షలు



నవతెలంగాణ - చంపాపేట్

నవతెలంగాణ దిన పత్రిక తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టు మిత్రులకు, కుటుంబ సభ్యులకు పేరు పేరునా శుభాకాంక్షలు. నవతెలంగాణ పత్రిక ఇంకా లోతైన విశ్లేషణతో ప్రభుత్వానికి, ప్రజలకు వారిధిగా తన కర్తవ్యాలను నిర్భయంగా ముందుకు తీసుకెళ్లాలని ఆశీస్తున్నాను. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజల పక్షపాతిగా నవతెలంగాణ పత్రిక పేరు పొందింది.

- ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. గోపాల్ ముదిరాజ్

వయనాడ్ బాధితులకు అండగా ఉంటాం



• సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ

నవతెలంగాణ - హస్తినాపురం

కేరళ రాష్ట్రం వయనాడ్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్య బాధితులకు అండగా తమ వంతు సహాయంగా సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో సహాయనిధి సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఇతర ప్రజాసంఘాలతో మమేకమై కేరళ ప్రభుత్వ సహాయ నిధికి ఎల్బీనగర్ సీపీఐ(ఎం) సర్కిల్ తరపున విరాళాలు సేకరిస్తున్నట్లు ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేష్, నందనవనం శాఖ కార్యదర్శి మంతని యాదయ్య, వనస్థలిపురం శాఖ కార్యదర్శి భూష రాజు కాశయ్య, మోహన్ దాస్, లింగమ్మ, ప్రేమలత, సీతమ్మ, యాదమ్మ సోమయ్య పాల్గొన్నారు.

కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలి



ముత్యాల యాదిరెడ్డి

నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు. ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం నిర్మాణ మహాసభ మంగళవారం పెద్ద అంబర్‌పేట్ పరిధిలో కుంట్లూరు రావి నారాయణరెడ్డి కాలనీ సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. దాసరి ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశానికి సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పక్షాన చిన్న చూపు చూస్తుందని విమర్శించారు. కార్మికులకు రావాల్సిన సంక్షేమ ఫలితాలు రావడంలేదని మండిపడ్డారు. ఆటో కార్మికులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి నెలకు 12 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్యం, 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క కార్మికుడికి నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఎన్నిక...

ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్‌మెట్టు మండల్ ప్రధాన కార్యదర్శిగా అజ్మీరా హరి సింగ్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసరి ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేతరాజు నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘంలో నూతనంగా ఎన్నుకైన అధ్యక్ష, కార్యదర్శులు సాయిలు, డాల రాములు, మండల కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, ఏ వెంకటేష్, సిరిగిరి నాగేష్, గడ్డం నరసింహ, మచ్చపోతుల బాలస్వామి, కలమంద కాసిం, డి శ్రీను, శీలం బాబు, ఎం రవి, శ్రీనివాస్ సాగర్.. భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యవర్గం 28 మందితో, కౌన్సిల్ 31 మందితో ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మికుల నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

మీర్‌పేట్‌లో అదృశ్యం...తిరుపతిలో ఆచూకీ లభ్యం

సంతోషం వ్యక్తం చేసిన బాలుడి తల్లిదండ్రులు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్‌లో ఓ మైనర్ అదృశ్యమైన ఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం సృష్టించింది. రెండ్రోజుల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే మీర్‌పేట్ పోలీసులు ఛేదించారు. ఎట్టకేలకు మీర్‌పేట్ అదృశ్యమైన బాలుడు ఆచూకీ తిరుమలలో లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీలో నివాసం ఉంటున్న మధుసూదన్ రెడ్డి-కవిత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు ఆదివారం సాయంత్రం ట్యూషన్ కోసం ఇంటి నుండి బయటకు వచ్చాడు. ట్యూషన్ వెళ్లకుండా మధ్యలో రోడ్డుపై ఓ వ్యక్తిని లిఫ్ట్ అడిగి బైక్ పై వెళ్లినట్లు సీసీ టీవీలో కనిపించింది. సీసీ టీవీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాచిగూడ రైల్వే స్టేషన్ సీసీ కెమెరాల్లో సైతం టికెట్ తీసుకుంటున్నట్టు కనిపించింది. అదే కోణంలో వెతుకున్న పోలీసులకు ఇంతలోనే ఈరోజు (మంగళవారం) ఉదయం దేవాలయం ముందు ఆవరణలో ఒంటరిగా కనిపించడంతో అక్కడున్న కొందరు వ్యక్తులు బాబుతో మాట్లాడగా హైదరాబాద్ నుండి ఒక్కడినే వచ్చానని చెప్పాడు. వెంటనే బాలుడు తండ్రికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే బాలుడి తల్లీదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, బాలుడి తల్లీదండ్రులు తిరుపతిలో ఉన్న బాలుడి దగ్గరకు వెళ్లారు. దీంతో బాలుడు అదృశ్యం కేసు సుఖాంతం అయింది. ఆ బాలుడు ఇప్పటికే 15 సార్లు తల్లీదండ్రులు, బంధువులతో కలిసి తిరుపతి దేవస్థానం దర్శించుకున్నట్లు చెప్పడం కొసమెరుపు..

ఉర్మిళానగర్‌లో కార్పొరేటర్ సుజాత పర్యటన



నవతెలంగాణ - హస్తినాపురం

స్వచ్ఛతనం పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఉర్మిళా నగర్‌లో కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ మంగళవారం ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ డివిజన్‌లో దోమల నివారణకు ఎండమాలజీ సిబ్బంది ద్వారా మందు స్ప్రే చేస్తున్నట్లు తెలిపారు. దోమలు, కుక్కల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కాలనీ ప్రతినిధులు నిత్యం ప్రజలతో మమేకమై పలు సమస్యల పట్ల దృష్టి సారించాలని సూచించారు. దోమల నివారణకు పూలమొక్కల తొట్లలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, ఎల్లప్పుడు వాటిని శుభ్రం చేయాలన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, సానిటేషన్ డి.ఈ వెంకటేష్, ఎంటమాలజీ ఏ.ఈ ముని నాయక్, వెటర్నరీ డాక్టర్ సల్మాన్, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఊర్మిళా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-1995 సంవత్సరానికి చెందిన విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నాదర్‌గుల్‌లోని వీఎస్ ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆనాటి ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుతం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరసింహాచారి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, పూర్వ విద్యార్థులు రామిడి బ్రహ్మానంద రెడ్డి, కందాడి మహిపాల్ రెడ్డి, దేరంగుల యాదయ్య, సిహెచ్ ప్రేమ్ కుమార్, బి.జగన్, వై.బిక్షపతి, సిహెచ్ మంజుల, కే.జ్యోతి, అమరావతి విద్యార్థులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధించింది భువనగిరి కోర్ట్. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బంజారాహిల్స్‌కు చెందిన ఆరే కుమార్ అలియాస్ చిన్నా. ఇతను అదే ప్రాంతానికి చెందిన చవడ బోయిన లక్ష్మీ అనే మహిళకు మాయ మాటలు చెప్పి, భువనగిరి పరిధిలోని వివేరా హెూటల్ వెనుక ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి గొంతు కోసి చంపారు. అప్పటి భువనగిరి టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ప్రస్తుతం ఎల్బీనగర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ అయిన సుధాకర్..కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దామోదర్ రెడ్డి నేతృత్వంలో నిందితుడికి జీవిత ఖైదుతో పాటుగా రూ.1000 జరిమానా విధించారు. ఈ కేసు విషయంలో మంచి ప్రతిభ కనబర్చిన అధికారులను మంగళవారం ఆయన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు.

ఫ్రూట్ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శికి సన్మానం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని ఫ్రూట్ మార్కె ట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా శ్రీనివాస్ బాధ్య తలు స్వీకరించారు. గతంలో బోయిన్‌పల్లి మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా శ్రీనివాస్ విధులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహించిన చిలుక నర్సింహా రెడ్డి బదిలీ పై వెళ్లగా అయన స్థానంలో శ్రీనివాస్ వచ్చారు. ఈ మేరకు శ్రీనివాస్‌ను గడ్డి అన్నారం పండ్ల వ్యాపారస్తులు బాట సింగారంలోని తన చాంబరులో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బాట సింగారంలోని పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు రాఘవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, ప్రశాంత్, కొండల్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని 18, 19, 22, 23 వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చొరవతో తుర్కయంజాల్ అభివృద్ధి కోసం రూ.100కోట్లను సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం 19వార్డులోని పార్కులో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నారని కవితాశేఖర్‌గౌడ్, కాకుమాను సునీల్, రమావత్ కల్యాణ్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ శ్రీధర్‌రెడ్డి, ఏఈ భిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు చెట్లు జీవనాధారం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మానవ మనుగడకు చెట్లు జీవనాధారం అని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలోని 7వ డివిజన్ టీచర్స్ కాలనీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంచి నీటి ఓవర్ హెడ్ సంపును మంగళవారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన భాధ్యత అందరీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. డబ్ల్యూ ఎస్ఎస్ బి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్‌బి మేనేజర్ ప్రియాంక, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో స్వచ్ఛదనం పచ్చదనం 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం దోమల నివారణ, కుక్కల పట్ల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తాన్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు పూల మొక్కల తొట్లల్లో నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఎల్లప్పుడు వాటిని శుభ్రం చేయాలని సూచించారు. ఖాళీ కొబ్బరి బొండాలు నిల్వ చేయరాదని, పాడైపోయిన టైర్లు ఇంటి బయట పెట్టరాదని వీటివలన లారా ఉత్పత్తి చెంది దోమలు పెరుగుతాయని వివరించారు. ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఎక్కడైతే వీధి కుక్కలు ఉన్నట్టయితే జీహెచ్ఎంసీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో శానిటేషన్ డీఈ వెంకటేష్, ఎంటమాలజి ఏఈ మని, యుబిడి సత్యనారాయణ, డిపిఓ అశ్విని, సిఓ కృష్ణవేణి, ఎంటమాలజి సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, బాలాజీ నాథ్, కృష్ణారెడ్డి, కర్నాకర్ రెడ్డి, అంజయ్య యాదవ్, మల్లారెడ్డి, రవికాంత్ పాల్గొన్నారు.



జైపూర్ కాలనీలో పర్యటించిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్



నవతెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీలో మంగళవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ యాదయ్య పర్యటించారు. ఈ సందర్భంగా జైపూర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యామల యాదగిరి వీధి కుక్కలు, దోమల బెడద, పార్కుల అభివృద్ధి పనులతో పాటు పలు సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలతో పాటు వీధి దీపాలు కూడా సక్రమంగా లేవని, వాటికి వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. స్పందించిన డిప్యూటీ కమిషనర్ యాదయ్య మాట్లాడుతూ జైపూర్ కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీవాసులు రాహుల్, వేణుగోపాలకృష్ణ, శివకుమార్, నరేష్, దుబాయ్ నరసింహులు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

అనాధ పిల్లలను ఆదుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

అనాధ పిల్లలను ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆదుకోవాలని శ్రీనివాస కళ్యాణ చారిటబుల్ ట్రస్ట్ బొమ్మినేని శ్రీధర్ రావు అన్నారు. తన జన్మదినం సందర్భంగా ముషీరాబాద్ లోని రెయిన్బో హోమ్స్ బాలికల అనాధా శ్రమంలో పిల్లలకు నిత్యావసర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. అనాధ పిల్లలను హక్కును చేర్చుకొని వారికి ప్రేమానురాగాలు చూపించాలని కోరారు. పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో చైర్మెన్ శుద్ధికట్ల స్వప్న, సంపత్ కుమార్, హరిప్రియ, మంగళగిరి అనంతకృష్ణ, సంధ్య రాణి, కృష్ణ ప్రియా, తాళ్లూరి పవన్ కుమార్ పాల్గొన్నారు.



స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గంలో తెలుగుదేశం స్టేట్ నాయకులు రాంనారాయణ యాదవ్, స్టేట్ ట్రెడిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కేడి దినేష్, ప్రేమ్, ప్రకాష్ శర్మ, డి.గోపాల్ రావు, సోమశేఖర్, కుర్మా మహమ్మద్ అక్రమ్ , అధికారులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆటో డ్రైవర్లను ఆదుకునే చర్యలు తీసుకోవాలి



- సీఐటీయూ రవాణా రంగం సౌత్ కమిటీ..

నవతెలంగాణ - ధూల్ పేట్

ఆటో డ్రైవర్లను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ సౌత్ కమిటీ రవాణా రంగం కార్యదర్శి ఎల్ కోటయ్య, కార్వాన్ నియోజవర్గం యూనియన్ బాధ్యురాలు పి శశికళ అన్నారు. సీఐటీయు సౌత్ కమిటీ అధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గ జియాగూడ డివిజన్ లోని టూజే బస్టాప్ ఆటో స్టాండ్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికాంంలోకి వచ్చిన తరువాత ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటో రంగం కార్మికుల రోజువారి సంపాదనపై ఎదురుదెబ్బ తగిలిందన్నారు. దీంతో ఫైనాన్స్ తీసుకొని ఆటోలు కొన్నవారు, రోడ్డుపై ఆటోలు నడుపుకునే వాళ్లకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు వారికి ఏడాదికి ఇస్తామన్న ఆర్థిక సహకారాన్ని పెంచాలన్నారు. నెలకు రూ. 5 వేలకు తగ్గకుండా ఆర్థిక సహాయం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన వాహన చట్టాన్ని తీసుకురావడం, ద్వారా ఇప్పటికే రవాణా రంగంలో పనిచేస్తున్న ఎంతోమంది కార్మికులపై భారాలు మోపినట్టు తెలిపారు. అది చాలదన్నట్లు నూతనంగా వస్తున్న చట్టాల పేరుతో పోలీసులు ట్రాఫిక్ చలానాలు విధించడం అనేది ఆటోడ్రైవర్లకి ఇబ్బంది కరంగా, భారంగా మారిందన్నారు. వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

హాస్టల్‌లో రెగ్యులర్ కోర్సుల విద్యార్థినీలకే సీట్లు కేటాయిస్తాం

- నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.భీమా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్ లో రెగ్యులర్ కోర్సుల విద్యార్థినీలకు మాత్రమే సీట్లను కేటాయించడం జరుగుతుందని నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.భీమా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వారం రోజులుగా నిజాం కళాశాలలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్ లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎనిమిది గదులకు నాలుగు గదులు ఫిజికల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులకు, మరో నాలుగు గదులను పీజీ విద్యార్థినిలకు కేటాయించడం జరుగుతుందని చెప్పారు.మొదటి అంతస్తులో ఉన్న 22 గదులను పీజీ కోర్సుల విద్యార్థులకు, రెండో అంతస్తులో ఉన్న 22 గదులను, మూడో అంతస్తులో ఉన్న మరో 22 గదులను డిగ్రీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థినీలకు సీట్ల కేటాయింపు అనేది రెగ్యులర్ (బడ్జెటేడ్) కోర్సులు చదువుతున్న విద్యార్థులకు మాత్రమేనని ఆయన తెలిపారు.ఇందులో దూర ప్రాంతాలను బట్టి ప్రాధాన్యతగా సీట్ల కేటాయింపు జరుగుతుందని చెప్పారు.ఇందులో 293 మంది విద్యార్థినీలకు, 150 మంది పీజీ విద్యార్థినిలకు కేటాయించడం జరిగిందన్నారు.వాస్తవానికి నిజాం కళాశాల గర్ల్స్ హాస్టల్ 350 మంది విద్యార్థులకు సరిపోయే కెపాసిటి మాత్రమే ఉందని, అయినప్పటికీ తాము విద్యార్థులకు నచ్చజెప్పి సర్దుబాటు చేయగా 443 మంది విద్యార్థులు ప్రస్తుతం హాస్టల్ బోర్డర్లుగా నివసిస్తున్నారని చెప్పారు.ఈ విద్యార్థులంతా ప్రశాంత వాతావరణంలో మంచి వసతులతో విద్యను కొనసాగిస్తున్నారని వివరించారు.ఈ గర్ల్స్ హాస్టల్ లో యూజీ, పీజీ విద్యార్థులకు కేటాయించడం అనేది హాస్టల్ ప్రారంభమైన గత రెండు సంవత్సరాల నుంచి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

ట్రాఫిక్‌ను నియంత్రించి ప్రమాదాలను తగ్గించాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిగ్నల్స్ స్పీడ్ బ్రేకర్స్ కోసం కార్పొరేటర్ పావని చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశంతో కలిసి ప్రమాదాల నియంత్రణకు సిగ్నల్స్,స్పీడ్ బ్రేకర్స్ కావలసిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.డివిజన్ లోని పలు జంక్షన్ల వద్ద సిగ్నల్స్, వాహనాల వేగనియంత్రణ కొరకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు కానున్నాయని తెలిపారు. అలాగే అశోక్ నగర్ చౌరస్తా వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా ఒక పోలీసు చెక్ పోస్ట్ లేదా తప్పనిసరిగా ఒక ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాంతాల పరిశీలనలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,సత్తిరెడ్డి,సురేష్,ఆకుల సురేందర్,ఆనంద్ రావు, రవిమాన్య పలువురు స్థానికులు పాల్గొన్నారు.

సమతుల్యమైన ఆహారంతో ఎముకలు బలం



- సినీ దర్శకుడు, రచయిత శ్రీకాంత్ అడ్డాల, సినీ నిర్మాత రాజ్ కందుకూరి

నవతెలంగాణ - ధూల్ పేట్

మారుతున్న మానవుని జీవన జీవనశైలి, ఆహారపు అలవాట్ల వలన ఎముకలు కీళ్ల గురించి ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవడంతో పాటు క్రమం తప్పకుండా సమతుల్యమైన ఆహారం తీసుకొని, నిత్యం వ్యాయామం తప్పనిసరిగా చేయాలనీ ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, రచయిత శ్రీకాంత్ అడ్డాల, సినీ నిర్మాత రాజ్ కందుకూరి లు అన్నారు. నాంపల్లిలోని కేర్ ఆస్పత్రి, ఆధ్వర్యంలో, ఆడిటోరియంలో జాతీయ ఎముకలు కీళ్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చలన చిత్ర డైరెక్టర్, శ్రీకాంత్ అడ్డాల, సినిమా నిర్మాత రాజ్ కందుకూరి, ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ సమీవుల్లా, సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు పి ప్రభాకర్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ ఆదిత్య దేశ్ముఖ్,డాక్టర్ ఆనంద్‌లు హాజరై జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో కేర్ ఆస్పత్రిలో 100 మంది రోగులు ఆర్థోపెడిక్ సర్జరీలు విజయవంతంగా చేసుకున్న వారిని, శాలువా, పూలమాలల తో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ప్రమాదకరమైన ధూమపానం, అధిక మద్యం సేవించడం వంటి వాటి వల్ల ఎముకలు అనారోగ్యానికి గురవుతున్నాయన్నారు, దీనిపై ప్రజల్లో మరింత అవగాహన కలిగించేందుకు 2021 సంవత్సరంలో ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ ప్రారంభించిందని గుర్తు చేశారు. కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో జాతీయ ఎముకలు కీళ్ల దినోత్సవాన్ని నిర్వహించడం పై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్, పి ప్రభాకర్ మాట్లాడుతూ కేర్ ఆస్పత్రిలో ఎముకలు, కీలక సంబంధించిన రోగాలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు. దేశంలో ప్రతి ఏడాదీ ఆగస్టు నాలుగో తేదీన ఎముకలు కీళ్ల దినోత్సవం నిర్వహించడం అనవహితీ వస్తున్నదని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి వైద్యులు, రోగులు వవారి, సహాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువులో అక్రమ నిర్మాణాలు

- తొలగించిన హైడ్రా అధికారులు
- ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులను కబ్జాచేస్తే కఠిన చర్యలు తప్పవు
- హెచ్చరించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కబ్జాదారులు ప్రభుత్వ స్థలాలు, పార్కులతోపాటు చెరువులను సైతం వదలడం లేదు. చెరువులల్లో అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు వాటిని తొలగిస్తున్నారు. ఇదే తరహాలో చింతల చెరువు, దేవేందర్ నగర్, గాజులరామారం చెరువుల్లో నిర్మించిన 52 అక్రమ నిర్మాణాలను హైడ్రా విభాగం అధికారులు, సిబ్బంది తొలగించారు. చింతల చెరువు, దేవేందర్ నగర్, గాజులరామారానికి సంబంధించిన బఫర్ జోన్‌తో సహా 44.3 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎల్. టి. ఎఫ్) పరిధిలో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని స్థానిక ప్రజలు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్ర స్థాయిలో విచారణ చేయించిన కమిషనర్ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆర్.ఎఫ్.ఓ పాపయ్య నేతత్వంలో డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ బాల్ రెడ్డితోపాటు హైడ్రా విభాగం మార్షల్స్, డీ.ఆర్.ఎఫ్ బందాలు చెరువులోని అక్రమ నిర్మాణాలను పూర్తి తొలగించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, చెరువులు, పార్కులను కబ్జాచేసినా, అక్రమ నిర్మాణాలు నిర్మించినా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.

'డబుల్' ఇండ్లు ఇస్తామని నమ్మించి మోసం చేశారు



- బాధితుల ఆందోళన..

నవతెలంగాణ - ధూల్ పేట్

16 నెలలో పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు నమ్మించి మోసం చేశారని ఎంసీహెచ్ క్వార్టర్స్ బాధితులు వ్యక్తం చేశారు. 72 కుటుంబాలు బాధితులు జంగంమేట్ ఎంసీహెచ్ క్వార్టర్స్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జంగంమెట్ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. జంగంమెట్ ఎంసీహెచ్ క్వార్టర్స్ లో 72 కుటుంబాలకు ఇండ్లు కట్టిస్తానని 16 నెలల్లో ఇండ్లు పూర్తి చేస్తానని నమ్మించి జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు వారు నివసిస్తున్న క్వార్టర్స్ ఇండ్ల స్థలం ఖాళీ చేయించారన్నారు. ఇప్పటికే 9 ఏండ్లు కావస్తున్న 72 కుటుంబాలను నేటి వరకు ఇల్లు కేటాయించలేక పోవడం దారుణమన్నారు. ఈ పరిస్థితిల్లో ఇల్లు కిరాయి కట్టలేక అనేక ఆర్థిక, అనారోగ్య ఇబ్బందులు ఎదురకొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ప్రాణాలు కూడా పోయాయని, అయినా ఇండ్లు కేటాయింపు పై అధికారులు స్పందించక పోవడంపై మండిపడ్డారు. 72 కుటుంబాలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి వారికి ఆదుకోవాలని తెలిపారు. లేనియెడల 72 కుటుంబాలు గృహప్రవేశం చేసుకుంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు జంగయ్య, సంగీత, సుజాత, స్వప్న, పార్వతమ్మ, సంతమ్మ, వీరమ్మ అక్కు బాయ్, లక్ష్మీబాయి, నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'కేబుల్ వైర్‌లను తొలగించడం అన్యాయం'

- విద్యుత్ అధికారుల తీరుతో సంక్షోభంలో కేబుల్ టీవీ పరిశ్రమ
- తెలంగాణ కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేగల సతీష్ బాబు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్ మహా నగరంలో స్తంభాలపై ఉన్న కేబుల్ టీవీ వైర్లను విద్యుత్, జీహెచ్ఎంసీ అధికారులు నిర్దాక్షిణ్యంగా తొలగించడం అన్యాయమని, దీంతో తమ జీవనోపాధి పూర్తిగా దెబ్బ తింటుందని తెలంగాణ కేబుల్ టీవీ, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ (టీసీఐఎస్ పీఏ) రాష్ట్ర అధ్యక్షులు దేగల సతీష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సతీష్ బాబు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ శాఖ అధికారులు అత్యంత దుర్మార్గంగా చేపడుతున్న ఇంటర్ నెట్, టీవీ ఫైబర్ కేబుల్ తొలగింపులను వెంటనే నిలిపివేయాలని కోరారు. కేబుల్ వ్యవస్థను తొక్కేసేందుకు కార్పొరేట్ వ్యవస్థ కుట్రలో భాగంగానే కేబుల్స్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తే తాము ఎలక్ట్రికల్ పోల్ ట్యాక్స్ కట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కేబుల్ కట్టింగ్స్ ఆపకపోతే కేబుల్ వ్యవస్థ మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్ చేసిన కేబుల్స్‌ను తిరిగి జాయింట్ చేసేందుకు లక్షలాది రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. తమ సమస్యలపై గత ప్రభుత్వానికి ఎన్నో మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి పట్టించుకోలేదన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న సీఎం ఎ.రేవంత్ రెడ్డి రాగానే తమ సమస్యలు మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ శాంతకుమారిలను కలిసి వివరిస్తామని చెప్పారు.అత్యంత దుర్మాగంగా కేబుల్స్ కట్ చేయడం వల్ల వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటర్ నెట్ వ్యవస్థ, కేబుల్ వినియోగదారులకు న్యాయం చేయాలని కోరారు.స్మార్ట్ సిటీ, గ్లోబల్ సిటీ చేసే జీహెచ్ఎంసీని సుందరీకరణ ప్రయత్నంలో తాము భాగస్వాములమవుతామని అన్నారు.తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు ఏర్పాటు చేసినట్టు సింగల్ కేబుల్ విధానం అమలు చేయాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఉపాధ్యక్షులు సలాం, కార్యవర్గ సభ్యులు జైపాల్, పూర్ణచందర్, శివాజీ, రమణ, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో ప్రొ. జయశంకర్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జలమండలిలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం అబ్దుల్ ఖాదర్, జీఎంలు సురేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్ కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ దేవిడ్, ఉపాధ్యక్షులు ఎ.రవి, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్ వారి కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని డీఈవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరై జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ మండల డిప్యూటీ ఈవో చిరంజీవి, చారి, సుదర్శన్, శివ, రమేష్, కె.పి.అనురాధ, జి.రాజ్‌కుమార్, విజయలక్ష్మి, ప్రవీణా, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, బషీర్, యోగి, అర్చన, కౌసర్, ఇమ్రాన్, మంజు, జేమ్స్, రాణి, అజ్మత్, ఫయాజ్, రేణుక, నర్సింహ, శశిరత్న హేమావతి, గిరిజా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



కేరళ వరద బాధితులకు విరాళాలిచ్చి సహకరిద్దాం

- సౌత్ జిల్లా ఐద్వా కమిటీ..

నవతెలంగాణ - ధూల్ పేట్

కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో వరద బీభత్సానికి గురై నష్టపోయిన బాధితులకు విరాళాలు అందించి సహకరించాలని సౌత్ జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఎం లక్ష్మమ్మ , కార్యదర్శి పి శశికళ లు కోరారు. ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాంద్రాయణ గుట్ట జోన్ జంగంమెట్ డివిజన్ రవీంద్ర నాయక్ నగర్ లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేరళలో భారీ వర్షాల కారణంగా బీభత్సం సృష్టించడం తో వయనాడ్ ప్రాంతంలో చాలా ఇండ్లు, వరదలకు కొట్టుకు పోవడం జరిగిందన్నారు. అక్కడ నివసించే ప్రజలందరూ సర్వం కోల్పోయారన్నారు. వారి సహాయార్థం మనవంతు సహాయం అందించాలన్నారు. ఈ సందర్భంగా సేకరించిన విరాళాలు రూ. 2090 రాష్ట్ర కమిటీ ద్వారా కేరళకు పంపే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు సౌత్ జిల్లా నాయకులు, ఎల్ కవిత, ఎస్ జ్యోతి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన దళితుల డబ్బాలను వెంటనే పునర్నిర్మించాలి..

- బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జి. యాదగిరి



నవతెలంగాణ - ధూల్‌పేట్

లాల్ బహదూర్ స్టేడియం వద్ద తొలగించిన పేద దళితులు డబ్బాలను వెంటనే పునర్నిర్మించాలని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జి. యాదగిరి అన్నారు. ముందస్తు సమాచారం లేకుండా జీహెచ్ఎంసీ సర్కిల్ 14 టౌన్ ప్లానింగ్ అధికారులు పేదల డబ్బాలని ధ్వంసం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గన్‌ఫౌండ్రీ డివిజన్ పరిధిలో లాల్ బహదూర్ స్టేడియం పక్కన కొంతమంది పేదలు దళితులు డబ్బాలు వేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అలాంటి వారి డబ్బాలను టౌన్ ప్లానింగ్ అధికారులు ధ్వంసం చేయడంతో వారు వీధిన పడే పరిస్థితి ఏర్పడ్డదన్నారు. అక్రమ నిర్మాణాలు, అడ్డగోలుగా దందాలు చేసే వారిని వదిలేసి పూట కోసం జీవనం కొనసాగించే పేద ప్రజల రోడ్డున పడేలా చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని పై జీహెచ్ఎంసీ సర్కిల్ 14 డిప్యూటీ కమిషనర్ స్పందించి వెంటనే బాధితులకు డబ్బాలను ఎక్కడికక్కడ పునర్నిర్మాణం చేపట్టి వారికి కొత్త డబ్బాల ఆర్థిక సహాయమ వెంటనే అందజేయా లన్నారు. లేనియెడల జీహెచ్ఎంసీ సర్కిల్ 14ను అష్టదిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ సంఘటన పైన వెంటనే కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పేదలకు అండగా ఉండాలని కోరారు.



మంత్రివర్గ విస్తరణలో లంబాడాలకు అవకాశం కల్పించాలి

- తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులు నరసింహ నాయక్

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో లంబాడాలకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం అధ్యక్షులు నరసింహ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా నరసింహ నాయక్ మాట్లాడుతూ. రాష్ట్రంలో లంబాడాలకు మంత్రి పదవి లో అవకాశం కల్పించాలని, నామినేటెడ్ పదవుల లో లంబాడాలకు రిజర్వేషన్ కల్పించి పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో బడుగు బలహీన వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్ తీసుకురావాలని మాట్లాడుతున్నారు తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాత్రం బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడం లేదన్నారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను ఆదేశించి లంబాడాలకు అధికారం వైపు తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోలన్ శ్రీనివాస్ రెడ్డికి ఆర్‌కేజీ వాసులు కృతజ్ఞతలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్ప నివాసులు, వారి సమస్యలను పరిస్కారం చేసి, తీర్చినందుకు కృతజ్ఞతగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు మా పిల్లలకు, మాకు చేసిన మేలును ఎప్పటికీ మరువలేమని వారి అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి కొలన్ మీకు ఎప్పుడు ఎలాంటి కష్టం వచ్చినా మీకు నేనున్నాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, ధనలక్ష్మి, ప్రియాంక, శ్రావణిలు పాల్గొన్నారు.

ప్రపంచ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం



నవతెలంగాణ-దుండిగల్

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో మంగళవారం తల్లి పాల వారోత్సవాలకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ అధికారి శారద, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె సత్య నారాయణ, స్థానిక కౌన్సిలర్లు జె.విజయలక్ష్మి, జక్కుల క్రిష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, సూపర్ వైజర్ శోభారాణి, దుండిగల్ టీచర్స్‌ల సమక్షంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరభ్యాసంలు నిర్వహించారు.

పాలిస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండించండి



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పాలిస్తీనాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ యుద్ధం ఆపివేయ్యాలని, శాంతిని నెలకొల్పాలని కోరుతూ మంగళవారం షాపూర్ నగర్ రైతు బజార్ నుంచి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ...పాలిస్తీనాకు శరణార్థులుగా వచ్చిన ఇజ్రాయెల్ దేశస్తులు నేడు పాలిస్తీనాను మొత్తం భూమిని ఆక్రమించి, జాత్యాహంకారంతో మొత్తం పాలిస్తీనా జాతిని అంతం చేస్తామనే లక్ష్యంతో పెద్ద ఎత్తున వారి నివాసాలపై, పాఠశాలలు, ఆస్పత్రిలపై, ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన శరణార్థ శిబిరాలపై బాంబు దాడులు చేయడం అన్యాయమన్నారు. ఇది కేవలం ఒక్క ప్రాంతానికే పరిమితం కాదని యుద్ధ ప్రభావం మొత్తము ప్రపంచ ప్రజలపై పడుతుందని అన్నారు. కావున ప్రపంచ దేశాలు కలిసి ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఆపేల చర్యలు తీసుకోవాలని దానికి భారతదేశం కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా అమెరికా సామ్రాజ్య వాద ఆధి పత్యం కోసం దేశాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ.. యుద్ధాలు జరిగేలా ప్రోత్సహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా తయారు చేసిన యుద్ధ సామాగ్రిని విక్రయించడం కోసం ప్రపంచంలో ఉన్న దేశాల మధ్య యుద్ధ వాతావరణం సృష్టిస్తూ.. తమ చెప్పు చేతుల్లో అణిగిమణిగి ఉన్న దేశాల పంచన చేరి, యుద్ధాలను ప్రోత్సహిస్తూ.. తమ ఆయుధ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రపంచశాంతికి బంగం కలిగిస్తు ప్రపంచ దేశాలపై పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు బి.సత్యం, ఈ.దేవదానం, పి.అంజయ్య, కే.శీను, కరుణాకర్, మల్లారెడ్డి, పాషా, దుర్గా నాయక్, శ్రీశైలం యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనమూలికల సంఖ్యను పెంచాలి

- అటవీ స్థలాలను కాపాడాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- బహదూరుపల్లి ఆయుష్ వనం పరిశీలన





నవతెలంగాణ-సిటీబ్యూరో

బహదూరుపల్లిలోని ఆయుష్ వనంను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పెరుగుతున్న వనమూలికలను సంరక్షిస్తూ ఇంకా వాటి సంఖ్యను పెంచి అటవీ స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గాజుల రామారం, సూరారం, బౌరంపేట, గౌడవెల్లి ప్రాంతాల్లో ఉన్న అటవీ సమూహాలను పరిరక్షించాలలనీ, వాటికి కూడా కంచెలు ఏర్పాటు చేసి సంరక్షించాలని సూచించారు. ఈ వనాన్ని సందర్శించే ప్రజలకు మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. వైల్డ్ లైఫ్ అనిమల్ ఆక్ట్ 1972 ప్రకారం అటవీ ప్రాంతం ఆక్రమణకు గురైతే తగిన చర్యలు తీసుకుంటాం అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

గండి మైసమ్మలో పర్యటన..

గండి మైసమ్మ ప్రాంతంలో ఉన్న స్నేక్ రెస్క్యూ సెంటర్‌ని కలెక్టర్ గౌతమ్ సందర్శించి అక్కడ రెస్క్యూ చేసిన వివిధ రకాల పాములను, వాటి ఆహారపు అలవాట్లు, అవి ఏ విధంగా సంచరిస్తాయో వాటి విధి విధానం గురించి అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా పాముకాటుకు గురైతే భయపడకుండా కాటుకు గురైన శరీర భాగాన్ని అతిగా కదపకుండా దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కు వెళ్లాలని అటవీశాఖ వారికి కూడా తెలియజేశారు. పాముల విషయంలో మూఢ నమ్మకాలను నమ్మరాదనీ, సమాజంలోని అపోహలను దూరం చేయాలని సూచించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్నేక్ రెస్క్యూ సెంటర్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జానకి రామ్, సంబంధిత అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

కేరళ వయనాడ్ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్‌లో సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో.. కేరళ వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం షాప్ టు షాప్ విరాళాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య మాట్లాడుతూ ప్రకృతి విలయంతో వయనాడులో వందల మంది నిరాశ్రయులయ్యారని ప్రాణాలు సైతం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తి నష్టం పెద్ద ఎత్తున సంభవించి, చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారన్నారు. కేరళ ప్రభుత్వం స్థానిక ప్రజలు, ప్రభుత్వ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అనేకమంది ప్రజల ప్రాణాలను కాపాడి, వందల మందికి వైద్య సేవలు అందిస్తూ... ఆశ్రయం కల్పించి, ఆహార పానీయాలు అందిస్తున్నారని కొనియాడారు. మండల నాయకులు ఎం.చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంతటి ప్రకృతి విపత్తు సంభవించి కష్టాల్లో ఉన్న కేరళ ప్రజానీకానికి మనమందరం అండగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా విరాళం అందించి, కేరళ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా రూ.10,216 విరాళాల సేకరణ జరిగింది. స్థానికంగా సహకరించిన దుకాణ దారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ఎల్‌డీఎఫ్ ప్రజా ప్రభుత్వం నిరాశ్రయులైన వందలాది మందికి ఆశ్రయం కల్పించే దానికోసం కాలనీల నిర్మాణం చేస్తామని చెప్పటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎస్.బాలపీరు, ప్రవీణ్ మధు మల్లికార్జున్ రాజు విద్యార్థులు పలువురు తదితరులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

న్యూఢిల్లీలో 'ఆచార్య జయశంకం' జయంతిని పురస్కరించుకొని జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటి చెప్పిన మహోన్నత ఉద్యమ శిఖరం...తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని, వారి స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో బంగారు తెలంగాణగా మార్చామన్నారు. సూర్య, చంద్రులు ఉన్నంతవరకు ఆచార్య జయశంకర్‌ని వారి సిద్ధాంతాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యేలు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ వివాదం.. యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం ఉదయం శంషిగూడలోని, మహంకాళి నగర్‌లో నివాసం ఉండే, ఎంఎస్ ఆర్ కళాశాలలో (బీకాం) మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సునీల్ (22) ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై కూకట్‌పల్లి సీఐ కొత్తపల్లి ముత్తు తెలిపిన వివరాల ప్రకారం (బీకాం) చదువుతున్న సునీల్‌కు అదే ప్రాంతంలో నివాసం ఉండే యువతీ గత మూడేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో సునీల్ (ఎస్సీ) ప్రేమించిన అమ్మాయి వేరే కాస్ట్ కావడంతో.. ఈ విషయంలో రెండు కుటుంబాల మధ్య గతంలోనే గొడవలు జరిగాయి. అయినప్పటికి అమ్మాయి మాత్రం అతనితో, రోజు చాటింగ్ చేస్తూ ప్రేమాయణం కొనసాగిస్తుంది. అయితే సోమవారం రాత్రి నిజాంపేట రోడ్డులోని ఓ వైన్స్ షాప్ వద్ద ఫ్రెండ్స్‌తో కలిసి వెళ్లిన సునీల్ పై.. యువతి అన్నలు బీరు సీసాతో కొట్టి దాడి చేశారు. అంతటితో ఆగకుండా, సునీల్ ఇంటికి తల్లి దండ్రులతో కలిసి వెళ్లిన యువతి ఇద్దరు అన్నలు యువకుడి ఇంటిపై దాడి చేయడం జరిగిందని, దాంతో మనస్థాపానికి గురైన సునీల్ మంగళవారం తెల్లవారుజాము ఉరే సుకొని చనిపోయాడు. అందిన ఫిర్యాదు మేరకు.. యువతితో పాటు తల్లి, సోదరులపై ఎస్సీ, ఎస్టీ ఆక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందనీ కూకట్‌పల్లి సీఐ ముత్తు తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నినాదాన్ని వినిపించిన పోరాట శీలి, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలను మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రాధికాగుప్త, విజయేందర్‌రెడ్డి, సిబ్బంది సమక్షంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ రాష్ట్రం కోసం పలు పుస్తకాలు రచించారనీ, అధ్యాపకుడిగా వారు చేసిన సేవలు, మార్గ నిర్దేశకత్వాన్ని కొనియాడుతూ ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకుని తమ వత్తి పట్ల చిత్త శుద్ధితో, నిబద్ధతతో వ్యవహరించాలని అదనపు కలెక్టర్లు తెలిపారు.వారు కలలు కన్న తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి మన వంతు కృషి చెయ్యాలని ఈ సందర్భంగా తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఎల్.బి.హరిప్రియ, ఏఓఎల్.రామ్మోహన్, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



- మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి
- సెయింట్ ఆంథోనీ హై స్కూల్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ-దుండిగల్

సెయింట్ ఆంథోనీ సుచిత్ర, కొంపల్లి బ్రాంచులలోని విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి నాయకులకి మంగళవారం పాఠశాల ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ వెంకటరెడ్డి హాజరై విద్యార్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణ, అంకిత భావం, నాయకత్వ లక్షణాలను, అలవర్చు కోవాలని కోరారు. నేటి సమాజంలో విద్యార్థులు ముఖ్యంగా చరవానికి (సెల్ ఫోన్) సోషల్ మీడియా, టీవీలకు దూరముగా ఉండి, పాఠశాలలో నిర్వహించే కార్యకమలో పాల్గొంటూ చదువు, ఆటల పోటీలు, సేవ కార్యమాల పై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర రాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి నాయకత్వ లక్షణాలను నేర్చుకొని భవిష్యత్‌లో భారత ప్రజాస్వామ్యం బలోపేతం చేయడంలో గొప్ప నాయకులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరిశెట్టి సరిత, కుత్బుల్లాపూర్ ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు వి.రవి కుమార్, వర ప్రసాద్, ఎం.శ్రీనివాస్ గౌడ్, రాంబాబు, విద్యార్థుల తల్లదండ్రులు, ఉపాధ్యయులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కెప్టెన్ భీమయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక శ్రమ చాలా అవసరం అంటారు. ఆర్మీ విశ్రాంత ఉద్యోగి కెప్టెన్ భీమయ్య, మంగళవారం ఆయన జన్మదినోత్సవం పురస్కరించుకుని, కూకట్‌పల్లి పటేల్ కుంట పార్క్‌లో శిష్యుల ఆధ్వర్యంలో.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి భీమయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం నాలుగు గంటల నుంచి కాల్ చేసి అందరం పార్క్‌లో ఐదు గంటల వరకు హాజరయ్యారు. అందరికీ ఉచితంగా యోగా, వ్యాయా మంలో శిక్షణానిస్తూ.. ఆరోగ్యాన్ని అందిస్తున్న, ఆర్మీ విశ్రాంత ఉద్యోగి కెప్టెన్ భీమయ్యకు జన్మ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతుడై ఉంటే దానికి మించిన ఆస్తి ఉండదని, ఆరోగ్యంగా ఉంటే జీవితంలో ఏదైనా సాధించొచ్చు అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ తమ వీలును బట్టి యోగా, వ్యాయామం, వాకింగ్, సైక్లింగ్, వంటివి చేస్తూ తమ ఆరోగ్యాలని కాపాడుకోవాలని సూచించారు.

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం



- జంటనగరాల(వై.ఎఫ్.సి.ఏ.)అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్రానికి చేసిన త్యాగం,సేవలు చిరస్మరణీయం అని జంటనగరాల వై.ఎఫ్.సి.ఏ.అధ్యక్షులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శెట్టిబలిజ సంఘం సలహాదారులు దంపన బోయిన శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిలు అన్నారు. మంగళవారం కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి, మల్లారెడ్డి నగర్ కాలని చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి కాలనీ వాసులు, పలువురు, ఉద్యమకారులు, రాజకీయ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జీ.దయాకర్ రెడ్డి, కస్తూరి బాలరాజు, యాదిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో..

ప్రత్యేక తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర మరువలేనిదని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం కీర్తిశేషులు జయశంకర్ జయంతి పురస్కరించుకొని డివిజన్ పరిధి చాకలి ఐలమ్మ అవుట్ పోస్ట్ చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి స్థానిక విశ్వకర్మ సంఘం సభ్యులతో పాటు పలువురు నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపి, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, విశ్వకర్మ సంఘం నాయకులు బిక్షపతి చారి, పబ్బోజు వీరాచారి, శ్రీనివాస్ చారి, పి.ప్రవీణ్ చారి, హనుమాన్ చారి ,బ్రహ్మానంద చారి మనోహర్ చారి, హనుమంతు చారి పాల్గొన్నారు.

బడుగుబలహీన వర్గాల గొంతుక గద్దర్



- ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఆకుబత్తిని ప్రవీణ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బడుగు, బలహీన వర్గాల ప్రజల గొంతుక ప్రజా యుద్ధనౌక గద్దర్ అని మేడ్చల్ జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు ఆకుబత్తిని ప్రవీణ్ అన్నారు. మంగళవారం కీర్తిశేషులు గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జగద్గిరి గుట్ట డివిజన్ పరిధి సీపీఐ కార్యాలయ ఆవరణలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజానాట్య మండలి అధ్యక్షులు దొరవీ బాబు అధ్యక్షతన నిర్వహించి న గద్దర్ సంస్మరణ సభలో ఆయనతోపాటు సీపీఐ, ఏఐటియుసి శ్రేణులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ ఒక శక్తి అని ప్రజల పక్షాన నిలిచి తన జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సుకై త్యాగం చేసిన గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతిఒక్కరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేవలం వారి పేరు పెట్టుకున్నంత మాత్రాన ప్రతి ఒక్కరూ గద్దర్ కాలేరని వారి త్యాగం ముందు ఎవరైనా బలాదూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగద్గిరిగుట్ట శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు దుదిగే రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వంగాల శ్రీనివాసులు, నియోజకవర్గ కార్యదర్శి కత్తుల దుర్గయ్య, ప్రజానాట్య మండలి మండల ఇన్‌చార్జి ఉజ్జిని హరినాథ్ రావు, సభ్యులు, అభిమానులు నర్సాగౌడ్, నాగేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛదానం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం తార్నాకలోని కిమ్టీ కాలనీ, నాగార్జున నగర్ కాలనీ, తార్నాక సంఘీ విద్యా నికేతన్ హనుమాన్ నగర్‌లలో ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, అధికారుల ఆధ్వర్యంలో అవగాహన ప్రదర్శన చేశారు. ప్రతి ఇంట్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. మొక్కలు ప్రజలకు పంపిణీ చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ మేయర్ అన్నారు. నవతెలంగాణ-ఓయూ

హత్య కేసును చేధించిన ఇన్‌స్పెక్టర్

- రివార్డు అందజేసిన డీజీపీ



నవతెలంగాణ-బేగంపేట

హత్య కేసులో నిందితున్ని పట్టుకుని అన్ని రకాల ఆధారాలతో పకడ్బందీగా చార్జీషీట్ వేసి నిందితులకు శిక్ష పడటంలో చాకచక్యంగా వ్యవహరించిన మహంకాళి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పరుశురాంకు రాష్ట్ర డీజీపీ రివార్డులు, అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. మహంకాళి పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పరశురామ్ సిద్దిపేట జిల్లా దుబ్బాకలో విధులు నిర్వహి స్తున్న సమయంలో ఓ మర్డర్ కేసులో విచారణ చేపట్టి అన్ని ఆధారాలను కోర్టులో అందజేశారు. దాంతో నిందితునికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది.



ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదిన వేడుకలను మంగళవారం బలంరాయి లియో ప్యాలెస్‌లో అట్టహాసంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు మిత్రుల మధ్య కేకలు కట్ చేస్తూ గణేష్ వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రముఖులు గణేష్‌ను కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాలతో సన్మానించారు. వేద పండితులు వేదా మంత్రాలు పఠిస్తూ గణేష్‌కు ఆశీర్వాదాలు ఇచ్చారు.



విద్యార్థులకు క్రీడా పరికరాల పంపిణీ

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎమ్మెల్యే శ్రీ గణేష్ జన్మదినం పురస్కరించుకొని జేపీ యువసేన ఆధ్వర్యంలో మంగళవారం న్యూ బోయినపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడాపరికరాలను పంపిణి చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్, షటిల్ బ్యాట్స్, కాక్స్, ఫుట్‌బాల్ క్రీడాపరికరాలతో పాటు జెర్సీలను విద్యార్థులకు పంపిణీ చేసారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంపన రవి, అజిత్ కళ్యాణ్, చోటు, మౌలా, వరప్రసాద్, పవన్, రాజేష్, ముకేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

- మండల, డివిజన్, సర్కిల్ వారిగా డేటా సేకరించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వక్ఫ్ భూములు, ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మీటింగ్ హాల్‌లో వక్ఫ్ భూములు, రక్షణ, సమన్వయ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూముల వివరాలను ప్రోహిబిటెడ్ ఆర్డర్ బుక్(పీవోబీ) రిజిస్టర్‌లో నమోదు చేయాలని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. వక్ఫ్ భూముల, ఆస్తుల పరిరక్షణకు సంబంధిత ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వక్ఫ్ బోర్డుకు సంబంధించిన భూములను మండల, డివిజన్, సర్కిల్ వారీగా గుర్తించి డేటా సమర్పించాలన్నారు. అన్యాక్రాంతమైన భూముల నుంచి ఆక్రమణదారులను తొలగించాలని, భూముల వివరాలు అప్‌డేట్ చేయాలని తెలిపారు. వారం రోజుల్లో వక్ఫ్ భూముల డేటా ఇవ్వాలని ఆదేశించారు. వక్ఫ్ భూములు ఎంక్రోచ్‌మెంట్ అయినవో వివరాలు సేకరించి, స్వాధీనం చేసుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాలో 1785 ఎకరాల వక్ఫ్ భూములు ఉన్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు.



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఇలియాస్ అహ్మద్, జీహెచ్ఎంసీ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, అడిషనల్ డీసీపీ ఆనంద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీవీ శ్రీరామ్, జాయింట్ సబ్ రిజిస్టర్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు కెప్టెన్ రజా, ఫౌజియా ఖానం, అడ్వకేట్ అబ్దుల్ ఖావి అబ్బసి, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వరాష్ట్రం కోసం పరితపించిన వ్యక్తి జయశంకర్ : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని, వారి సేవలు మరువలేనివన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి.. మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్, ఏవో సదానందం, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నాటుకో పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ నాయకులు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండలోని నాట్కో ఉన్నత పాఠశాలలో నెలకొన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్ జోన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) బందం నాట్కో పాఠశాలను పరిశీలించింది. ఈ సందర్భంగా టి సాయి శేషగిరిరావు మాట్లాడుతూ నాటుకో పాఠశాలలో 14 మంది టీచర్లు తక్కువ మంది ఉన్నందున, ఉన్న టీచర్ల మీద అదనపు భారం పడుతున్నదని తెలిపారు. ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చిన టీచర్లు నలుగురు ఇంకా డ్యూటీలో జాయిన్ కాలేదని, వారు ప్రమోషన్ కూడా వదులుకొని పాత స్కూల్లోనే పనిచేస్తున్నారని తెలిపారు. ఇక్కడ విద్యార్థులు చదువు నష్టపోతున్నారన్నారు. సౌకర్యాల విషయంలో బ్లాక్ బోర్డు రెండు మూడు చోట్ల పగిలిపోయి ఉన్నాయని, కిటికీలు సరిగ్గా లేవని ఫ్యాన్లు కూడా కొన్ని దెబ్బతిన్నాయని, ఇక బాత్రూంలు పిల్లల సంఖ్యకు సరిపడ లేవని, విద్యార్థినీలకు ఒకటే ఒక బాత్రూమ్ ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ఆహారం విషయంలో నాణ్యత లేదని విద్యార్థులు తెలిపారని చెప్పారు. సమస్యలన్నీ కూడా వెంటనే పరిష్కరించాలని, గత సంవత్సరంలో తెలంగాణలోనే అత్యధికంగా విద్యార్థులు చదువుకుంటున్న స్కూలు బోరబండలోని నాటుకో ఉన్నత పాఠశాల అని అన్నారు. ఇంత ప్రాముఖ్యత గల ఈ స్కూలులోనే సౌకర్యాలలేమితో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారని, గతంలోనే అధికారులు దష్టికి తీసుకువచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో పరిష్కారమయ్యేవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అలాగే పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ డీఈఓ అందుబాటులో లేనందున ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్, జాకటి స్వామి, భాగ్యరాజ్, నరసింహ, సోమేశ్, దాదిమల్ల కష్ణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనకు జీవితాన్నే అంకితం చేసిన జయశంకర్



నవతెలంగాణ-బేగంపేట

రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రొ. జయశంకర్ 90వ జయంతి సందర్భంగా మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ బోయగూడలో గల జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిం చారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమస్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన శాశ్వతంగా నిలిచిపోయారని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ దాకా తీసుకెళ్ళడం, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆవసరాన్ని వినిపించిన ఘనత జయశంకర్‌కే దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర సాధన కోసం ఎంతో పోరాడిన జయశంకర్ రాష్ట్ర ఏర్పాటును చూడకుండానే మరణించారని విచారం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ కుర్మ హేమలత, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, రాజేందర్, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఓయూలో గద్దర్ వర్ధంతి

నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జేఏసీ ఫౌండర్, ప్రెసిడెంట్, ఓయూ పొలిటికల్ సైన్స్ రీసెర్చ్ స్కాలర్, వలిగొండ నరసింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దర్ స్మారకార్థం ప్రకటించిన ప్రతిష్టాత్మక గద్దర్ సినీ అవార్డు పై మా అసోసియేషన్, సినిమా పెద్దలు తక్షణమే స్పందించి, అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాలకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే దశలవారి ఉద్యమానికి యావత్తు తెలంగాణ విద్యార్థులు సిద్ధమవుతారని చెప్పారు. అలాగే గద్దర్ చివరి ఆశయమైన ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, పౌర సంఘాల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు, హక్కుల నాయకులు ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య, భారత రాజ్యాంగ వ్యతిరేక ,బీజేపీ, ప్రజల మధ్య విభజన, విద్వేష భావజాల రాజకీయాలను వ్యాప్తి చేస్తున్న ఆర్ఎస్ఎస్‌ను ఎదుర్కోవడం కోసం ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పేర్ల బాలు, అర్జున్, అభిలాష్ ,శంకర్, ప్రవీణ్, సురేష్ పాల్గొన్నారు.



'గద్దర్ పేరుతో సాహిత్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-ఓయూ

గద్దర్ పేరుతో ఓయూలో సాహిత్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ 1వ వర్ధంతిని ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఓయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓయూ, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ తన జీవితాంతం దోపిడీ పీడన అణిచివేతలకు వ్యతిరేకంగా అసమానతలు లేని సమ సమాజానికి తన మాటతో, పాటతో ప్రజలను చైతన్యం చేసి ప్రజాస్వామిక, సామాజిక కోసం జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత బీఆర్ఎస్ నియంతత్వ, అహంకారపూరిత పాలనకు వ్యతిరేకంగా దొరల పాలన నుండి తెలంగాణను విముక్తి చేసేందుకు చివరి ఆయువు వరకు ఆయన ప్రజల తరపున కొట్లాడారని గుర్తు చేశారు. గద్దర్ తెలంగాణ సమాజానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఓయూలో గద్దర్ పేరుతో సాహిత్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ. మంగు నాయక్, ప్రొ. వెంకట దాస్, ఇంజినీరింగ్ కళాశాల డి.ఆర్ రాజేందర్ ఏఐఎస్ఎఫ్, ఏఎంఎస్ఏ, ఎన్ఎస్‌యూఐ, టీఎస్ఏ, ఏఎస్ఏ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు.

వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత



- కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ అన్నారు. బోరబండ డివిజన్‌లో రెండో రోజు స్వచ్ఛ ధనం- పచ్చ దనం కార్యక్రమాన్ని బాబా శైలాని నగర్, భరత్ నగర్, ఎస్ఆర్టీ నగర్ లల్లో అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ మన వీధులను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనటం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు అవగహన కల్పించటంతోపాటు, ఇంటింటికి తిరిగి మొక్కలను పంపిణి చెపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మహేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, శానిటరీ సూపర్ వైజర్ విజయ్ కుమార్, అసిస్టెంట్ ఇంజినీర్ భరత్, ఎంటోమోలోజికాల్,శానిటేషన్, వెటర్నరీ మరియు హార్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



- 10న ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్

నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని అందులో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆగస్టు 10న హైదరాబాద్ ఇందిర పార్క్ వద్ద జరగనున్న సత్యాగ్రహ దీక్ష పోస్టర్స్ ఆవిష్కరించారు. బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్, విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ ఓయూ జేఏసీ వ్యవస్థాపకులు అశోక్ యాదవ్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో స్థానిక సంస్థల ఎన్నికలకు సమగ్ర కుల గణన చేయడం లేదన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన రాష్ట్రంలోని విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా, బీసీ జనసభ, హిందు బీసీ మహాసభ, బీసీ ఇంటలెక్చువల్ ఫోరంచ క్రియాశీల బీసీ సంఘాలన్నీ ఒక తాటిపైకొచ్చి బీసీల సత్యాగ్రహ దీక్షను ప్రకటించాయని తెలిపారు. ఆగస్టు 10 శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో సమస్త బీసీ సమాజం కులాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా సమస్త బీసీ సమాజం మేల్కొనేలా నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. జర్నలిస్ట్ సంఘం నాయకులు మేకల కష్ణ, జాగతి రాష్ట్ర నాయకులు లింగం శాలివాహన,రాగం సతీష్, కే వి గౌడ్ తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు భారీ అశోక్ యాదవ్, గణేష్,శ్రీకాంత్ గౌడ్,శ్రావణ్, శరత్, శివ,చందు, పాల్గొన్నారు.

నెక్లెస్ రోడ్డులో గద్దర్ స్మృతి వనం ఏర్పాటు చేస్తాం



- ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క

నవతెలంగాణ-కల్చరల్

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఎకరం విస్తీర్ణంలో ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. గద్దర్ పాట ఆలోచన విధానం రాష్ట్రం లో గద్దర్ ఫౌండేషన్ ప్రచారం చేయాలని ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఫౌండేషన్ కార్యక్రమాల నిర్వహణకు గాను రూ. మూడు కోట్ల నిధి ప్రభుత్వం పక్షాన ప్రకటించారు. రవీంద్ర భారతి వేదిక పై గద్దర్ మెమోరియల్ ఫౌండేషన్ నిర్వహణ లో గద్దర్ యాది లో పేరిట తొలి వర్ధంతి మహా సభ జరిగింది ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ అనేక భావజాల నుంచి బయటకు వచ్చిన గద్దర్ అసమానతల రూపుమాపునకు భారత రాజ్యాంగమే మార్గమని సకల సమస్యలకు పరిష్కారంమని నిర్ణయానికి వచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా స్వేచ్ఛ ప్రజాస్వామ్య బద్ధంగా నడుస్తోందని తెలిపారు. గద్దర్ పేదల బలహీనుల పక్షాన పోరాడారని వివ రిం చారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ గద్దర్ పాట తమకు ఉత్తేజం ఇచ్చిందన్నారు.సీపీఐ(ఎం) నాయకులు జూలకంటి రంగా రెడ్డి మాట్లాడుతూ గద్దర్ మరణం వరకూ తన స్వార్థం కోసం కాక కోట్లాది ప్రజల జీవితాలలో వెలుగు కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. విగ్రహాలు దండలు మాటలు కే పరిమితం కాకుండా గద్దర్ ఉన్నత ఆశయాలు దోపిడి అసమానతలు లేని సమాజ నిర్మాణానికి పూనుకోవాలన్నారు. మార్క్సిస్టులు అంబేకరిస్టులు కలవాలని గద్దర్ కోరుకున్నారన్నారు. ఎమ్మెల్యే కునంనేనీ సాంబశివ రావు, సామాజిక కార్యకర్త శాంత సిన్హా, తమిళనాడు ఎంపీ తిరువల్ల వాన్ పాల్గొన్నారు. జర్నలిస్ట్ అల్లం నారాయణ, ఫౌండేషన్ కార్యదర్శి సూర్యం, పాశం యాదగిరి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ నాయకుడు నారాయణ, బీజేపీ నాయకుడు రామచంద్ర రావు, నిర్మాత బండ్ల గణేశ్ , విమలక్క, కంచే ఐలయ్య, మా భూమి నర్సింగ్ రావు, హార గోపాల్, కోదండ రాం, మధు యాష్కీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

ఇటీవల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సినీ అవార్డ్సను గద్దర్ పేరిట ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో అయన నిర్ణయాన్ని ఏకగ్రీవంగా స్వాగతిస్తున్నామని ఫిల్మ్ ఛాంబర్ , ఫెడరేషన్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కు చెందిన ప్రతినిధులు దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్, అనుపమ రెడ్డి లు తెలిపారు. ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా విధివిధానాలు రూపొందించాల్సిందిగా కోరుతున్నామన్నారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌కు అభినందన పత్రం

నవతెలంగాణ-బేగంపేట



ప్రస్తుతం బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య నందిగామ పోలీసు స్టేషన్‌లో పని చేసినపుడు వెంకమ్మ గూడెంలో భార్యని కిరాతకంగా భర్త చంపాడు. ఈ నేపథ్యంలో దోషికి జీవితకాలం జైలు శిక్ష పడింది. దాంతో ఇన్‌స్పెక్టర్ డీజీపీ చేతుల మీదుగా అభినందన పత్రం తీసుకున్నారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నందిగామ పోలీస్ స్టేషన్ లో తనతోపని చేసిన పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

'కిమ్స్ సన్ షైన్'లో వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సర్జరీ డయాబెటిక్ ఫుట్ కేర్ డిపార్ట్‌మెంట్ ప్రారంభం

- డయాబెటిక్ ఫుట్ మేనేజ్మెంట్‌కు మల్టీ డిసిప్లిన్ సేవలు అవసరం : డాక్టర్ ఏ.వీ.గురవారెడ్డి



నవతెలంగాణ-బేగంపేట్

శరీరంలో రక్తాన్ని అన్ని భాగాలకు సరఫరా చేసే రక్తనాళాలు గడ్డ కడితే వచ్చే వ్యాధిని వ్యాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ వ్యాధి అంటారు. దీనికి చికిత్స కోసం మల్టీ డిసిప్లినరీగా అన్ని డిపార్మెంట్ల సమన్వయంతో బేగంపేట కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సర్జరీ అండ్ డయాబెటిక్ ఫుట్ కేర్ డిపార్మెంట్‌ను ప్రముఖ చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చైర్మెన్ డాక్టర్ ఏవి గురవారెడ్డి, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చీఫ్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ.భవాణితో కలిసి ప్రారంభించారు. మంగళవారం బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో కన్సల్టెంట్ వాస్కులర్ అండ్ ఇండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ బి నిషాన్ రెడ్డి, ఫుట్ అండ్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ ఆర్ కమలాకర్‌రావుల నేతృత్వంలో ఎండోక్రనాలజీ, కార్డి యాలజీ విభాగాలు కలిసి రోగికి ఖచ్చితమైన చికిత్సను అందించేందుకు డిపార్మెంట్‌ను ప్రారంభించినట్లు గురవారెడ్డి తెలిపారు.

ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డయాబెటిక్ ఫుట్ మేనేజ్మెంట్, వాస్కులర్ అండ్ ఎండో వాస్కులర్ సమస్యలు, రక్తనాళాలు గడ్డ కట్టడం, దీర్ఘకాలికంగా పాదాల్లో పుండ్లు మానకుండా ఉండడం వంటి సమస్యలకు గతంలో ఖచ్చితమైన చికిత్స లేకపోవడంతో ఆ కాలును పూర్తిగా తొలగించేవారని, ఇప్పుడు అందుబా టులోకి వచ్చిన ఆధునిక చికిత్సలతో ఆయా భాగాలను తొలగించకుండానే చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నిషాన్ రెడ్డి మాట్లాడుతూ నడుస్తుంటే పిక్కలు పట్టేయడం, డయాబెటిస్ ఉన్న వారిలో పాదాల్లో పుండ్లు, స్మోకింగ్ కారణంగా కాళ్ల వేళ్ళు నల్లబడడం వంటి సమస్యలతో బాధపడే వారికి పాదాల స్కానర్, యూరోపతి చెకప్ టూల్స్, పీఆర్ అండ్ ఏబీఐ పరికరాల సాయంతో సమస్య తీవ్రతను గుర్తించి సరైన చికిత్సను అందించవచ్చు అని తెలిపారు. డాక్టర్ ఆర్ కమలాకర్ రావు మాట్లాడుతూ ఇలాంటి గాయాలను నిర్లక్ష్యం చేస్తే అవి పాదాల ఎముకలపై భారం పడి మరింత జటిలంగా మారడంతో పాటు మొదటి సంవత్సరంలో 13 నుంచి 40 శాతం వరకు, మూడు సంవత్సరాల్లో 35 నుంచి 60 శాతం వరకు, ఐదు సంవత్సరాలలో 80 శాతం వరకు ఆ శరీర భాగాల్ని తొలగిం చాల్సి వస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే మొదటి దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ విషయాలపై చాలామందిలో అవగాహన లేదని అందుకే ఈ సెంటర్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ తో పాటు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ సి ఓ ఓ సుధాకర్ జాదవ్‌లతో పాటు డాక్టర్లు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com



తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి దారుషిఫా అందుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

బస్సుల సంఖ్యను పెంచాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్యల పరిష్కారం కోసం, ప్రజా రవాణా పెంపుదల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కొనసాగుతోంది. బస్సుల సంఖ్య రెట్టింపు చేయాలని, మెట్రో రైలు బోగీలను 3 నుండి 6 కు పెంచాలని, ఎం. ఎం. టి .ఎస్ .లోకల్ రైళ్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ బ్లూ సీ బస్టాప్‌లలో కరపత్రాలు పంపిణీ చేస్తూ, సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ నాయకులు ఆరు మల్లేష్, ఎం గోపాల్, మధు, నర్సింగ్, రాములు,లక్ష్మి, హేమ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రిలీవ్ అయినా నో పోస్టింగ్

- పైరవీకారులతో నిలిచిన అంతర్గత బదిలీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇప్పటికే బల్దియాలో పూర్తి స్థాయిలో అధికారులు, సిబ్బంది లేకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైంది. జీహెచ్ఎంసీ పరిధిలో చాలా చోట్ల ఉన్నతాధికారుల కొరతతో కింది స్థాయిలో పనులు జరగడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రతిరోజు పౌరసేవలు అందించే జీహెచ్ఎంసీలో సంబంధిత విభాగాలలో పూర్తి స్థాయి అధికారులు లేకపోవడంతో పాలన స్తంభించిందనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో తాజాగా అయిన బదిలీల ప్రక్రియ మరింత సమస్యలను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా వివిధ విభాగాలకు పూర్తి స్థాయి అధికారులు లేకపోవడంతో అధికారులు స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. గతనెల 30న గ్రూప్ -1, మున్సిపల్ గ్రేడ్ - 2, 3, టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం బదిలీ అయ్యారు. వారు రిలీవ్ అయిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా బదిలీలపై బల్దియాకు వచ్చిన వారిలో కొందరు రిపోర్టింగ్ చేశారు. అయినా వారికి ఇప్పటి వరకు జీహెచ్ఎంసీలో పోస్టింగ్ ఇవ్వలేదు. ఇక మరికొంతమంది అధికారులు డిప్యూటేషన్‌పై జీహెచ్ఎంసీకి రావాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీకి బదిలైన ముగ్గురు నాలుగురు అధికారులు ఇంకా రిపోర్ట్ చేయలేదు. కొంతమంది పోస్టింగ్‌ల కోసం ఉన్నత స్థాయిలో పైరవీలు చేస్తుండటంతో పోస్టింగ్ ప్రక్రియ ఆలస్యమవుతుందని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా టౌన్ విభాగంలో అరకొర సిబ్బంది, అధికారులతోనే ఇప్పటి వరకు నెట్టుకొస్తున్నారు. బదిలీపై వచ్చిన వారికి పోస్టింగ్ ఇవ్వడం, ఇన్‌చార్జ్ అధికారులుగా కొనసాగుతున్న వారికి రెగ్యులర్ పోస్టింగ్ ఇస్తే రోజు వారి కార్యాకలాపాలు గాడినపడే అవకాశాలు ఉంటాయి. కానీ కొంతమంది అధికారులు తమకు కావాల్సిన చోటే పోస్టింగ్ ఇవ్వాలని పైరవీలు సాగిస్తుండటంతో జిహెచ్ఎంసి అంతర్గత బదిలీలు, అధికారుల సర్దుబాటు చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే ఇంజనీరింగ్ విభాగంతో పాటు జీహెచ్ఎంసీ జాయింట్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లతోపాటు క్షేత్రస్థాయిలో వివిధ విభాగాల్లో జరగాల్సిన అంతర్గత బదిలీల్లో జాప్యం నెలకొనడంపై విమర్శలు వ్యక్తం అవుతోంది. ఇప్పటికైనా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, తక్షణమే పోసింగ్‌లు ఇవ్వాలని పలువురు సూచిస్తున్నారు.

జయశంకర్ ఆశయాలకు
అనుగుణంగా ముందుకు సాగుదాం



● జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆమ్రపాలి కాట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తుది వరకు పోరాటం చేసిన వ్యక్తిగా ఆచార్య జయశంకర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని, తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయ శంకర్ సార్ చేసిన కృషి మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు కే శ్రీవాస్తవ, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, అకౌంట్ ఎగ్జామినర్ వేంకటేశ్వర రెడ్డి. సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, జే.సీ ఎలక్షన్ మైకేల్ బోస్, పి ఆర్ ఓ విజయలక్ష్మి, ఏ.ఎం.సీ లు రమణ, జీవన్ కుమార్, ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం రసూల్‌పూరాలోని మెట్రో రైల్ భవన్‌లో హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెట్రో రైల్ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జయశంకర్ నిస్వార్థ సేవలను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన అవిశ్రాంత పోరాటాన్నియ శ్లాఘించారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన కలలను సాకారం చేయాలని ఎన్వీఎస్ రెడ్డి పిలుపునిచ్చారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి



● డీఐఈవో ఒడ్డెన్న

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని కళాశాలలో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించే బాధ్యత ఫిజికల్ డైరెక్టర్లపై ఉందని హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి. ఒడ్డెన్న తెలిపారు. జిల్లా జూనియర్ కాలేజ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఆ శాఖ కార్యాలయంలో జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు నేడు ఎక్కువ సమయాన్ని మొబైల్ ఫోన్లలో గడుపుతున్నారని, వారిని మైదానంలోకి తీసుకొచ్చి ఆడించే బాధ్యత ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఫిజికల్ డైరెక్టర్లు తీసుకోవాలని ఆయన చెప్పారు. విద్యార్థులు మానసికంగా శరీరంగా వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి క్రీడాంశంలో మాస్ పార్టిసిపేషన్ ఉండాలని డీఐఈవో సూచించారు. తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రయివేట్, కార్పొరేట్ కాలేజీల్లో ఫిజికల్ డైరెక్టర్ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తప్పనిసరిగా ప్రతి జూనియర్ కళాశాలలో క్రీడలకు ఒక పీరియడ్ కేటాయించాలని విద్యాశాఖ అధికారులను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల కు ఉచిత పుస్తకాలు ఇచ్చినట్టుగానే.. తప్పనిసరిగా క్రీడా సామాగ్రిని ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూని యర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి. జక్కయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉమారావ్, అన్నమేరి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఏలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర సాధనలో సిద్ధాంతకర్తగా పేరుగాంచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి వేడుకలను ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జయశంకర్ చేసిన సేవలను స్మరిం చుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరంతరం తపించిన స్వాప్నికుడు జయశంకర్ అని జేటీసీ కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్క ఉద్యోగి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు ఎం.పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్‌రావు, ఎంవీఐలు ఎం. సురేష్ రెడ్డి, బి.నరేందర్ నాయక్, రామేశ్వర్ రెడ్డి, ఏవోలు హనుమంతేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, ఎంజుల రెడ్డి, రామ్ కుమార్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.





నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వాహనాల వేలం

● 1,161 వాహనాలకు రూ.91,43,500 కోట్లు


నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ కేసులల్లో సీజ్ చేసిన వాహనాలను పోలీసులు వేలం వేశారు. మంగళవారం గోషామహల్‌లోని పోలీస్ స్టేడియంలో డీసీపీ రక్షితా కృష్ణమూర్తి పర్యవేక్షణలో (19వ ఫేస్) వేలం ప్రక్రియ కొనసాగింది. టీఎస్, ఏపీ, ఎంహెచ్ రాష్ట్రాలకు చెందిన ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు 1161 వాహనాలను వేలం వేశారు. 1072 ద్విచక్రవాహనాలు, 16 ఆటోలు, 5 కార్ల వేలం పాటలో దాదాపు 500 మంది బిడ్డర్స్ పాల్గొన్నారు. మొత్తం 1,161 వాహనాల వేలం పాటలో బిడ్డర్స్ రూ.91,43,500లకు పాడి వాహనాలను దక్కించుకున్నారు. వేలం పాటద్వారా వచ్చిన డబ్బులను ప్రభుత్వం ట్రెజరీలో జమచేస్తామని నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ ఎన్.అశోక్ కుమార్, అదనపు డీసీపీలు ఎం.శ్రీనివాస్‌రావు, బీ.కిష్టయ్య, ఏసీపీ కే.వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ బీ.హరీష్, ఎల్.బాలు చౌహాన్, ఐ. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘట్ కేసర్ మండల పరిధి కాచవానిసింగారం లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. కాచవానిసింగారం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 66లో అదే గ్రామానికి చెందిన కొంత మంది ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారులు సిబ్బందితో వెళ్లి 3 అక్రమ నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిరాం, రెవెన్యూ సిబ్బంది విఠల్, చందు, ప్రవీన్, రాజేష్, వీఆర్ఏలు పాల్గొన్నారు.
నవతెలంగాణ - ఘట్కేసర్ రూరల్




ప్రొఫెసర్ జయశంకర్ 90వ జన్మదిన వేడుకులు తెలంగాణ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్(అడ్మిన్) జి.శ్రీనివాస్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ బి.శాంతి కుమారి, అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్) వి. సంతోష్ కుమార్, చీఫ్ ఫోర్ మెన్ కె. విజయ్ కుమార్, అధికారులు ఎస్.హరి క్రిష్ణ, ఏ.ప్రవీణ్ కుమార్, వెంకట రమణ, ఫార్మసిస్ట్, గోపి కృష్ణ, సయ్యద్ అక్బర్, జగత్ కాంతారావు, డి. బాల్ కుమార్ , కన్వీనర్ జేఏసీ జి. మల్లికార్జున్, జాయింట్ చైర్మెన్ ఎం. నరహరి, జాయింట్ కన్వీనర్ ఎం.నరేష్, జాయింట్ కన్వీనర్, జేఏసీ నాయకులు బి. సందీప్ కుమార్(అడ్మిన్), అడ్మిన్లు ఎన్.వినోద్ కుమార్, ఆర్. విజయ్, కరుణ, కె.శ్రీకాంత్ , ఆర్.ఎస్ వాసు, ఎస్. సందీప్ కుమార్, జి. భగవాన్ దాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో



ఘనంగా మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని ముజీబ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్, సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, పబ్లిక్ సెక్రటరీ శైలజా, స్పోర్ట్స్ సెక్రటరీ బి.శంకర్, ఈసీ గీతా, సిటీ ప్రెసిడెంట్ సమక్షంలో మారం జగదీశ్వర్‌కు శాలువా కప్పి.. పూలబోకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఖాలేద్ అహ్మద్, పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శాస్త్ర, ఈసీ శ్రీధర్, ముఖీమ్ ఖురేషి, పీఆర్వో జాహంగీర్, ఏపీఆర్వో వహీద్, వారి కార్యవర్గం, ఐటీఐ సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, పాషా, స్కూల్ ఎడ్యుకేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోస్, ఈసీ ముజాహిద్, ప్రియాదేవ్ ఠాకూర్, దామోదర్, కృష్ణారావు, ఉస్మాన్, రామకృష్ణా రెడ్డి, మహమ్మద్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



నిమ్స్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిమ్స్ హాస్పిటల్ మొదటి అంతస్తులోని లర్నింగ్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ సంచాలకులు నగరి భీరప్ప జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. జయశంకర్ ఆశించినట్టు స్వయం పాలనలో రాష్టం ఎంతో అభివద్ధి చెందిందనీ, ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పేదలందరికీ ఆరోగ్య శ్రీ లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, రవి (ప్లానింగ్), మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, పారా మెడికల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు శాంతి, భరత్ భూషణ్, శ్రీనివాసులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీనివాస్‌రావు, లైజనింగ్ ఆఫీసర్ మార్త రమేష్, రమణమ్మ రాధిక పాల్గొని నివాళ్లర్పించారు.

ఘనంగా తులసి సురేష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయక్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తులసి సురేష్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, సన్నిహితులు, శ్రేయోభిలాషుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరశురాం రెడ్డి హాజరై సురేష్‌తో కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్తా, ఫరీద్, నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే మా దృష్టికి తేవాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-పోచారం

వివిధ డివిజన్లు, కార్పొరేషన్ల పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట, అన్నోజిగూడ పాఠశాల, యాదాద్రి పార్కు, నరపల్లి జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల చిన్నారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. టాయిలెట్స్, తాగు నీటి వసతులు ఎలా ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నారపల్లిలో త్వరలో ప్రారంభం కానున్న జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మెన్ కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే గోదా అరుణ్ యాదవ్ ధ్యేయం

- ఎస్ఎఫ్ఐ నాయకుడి నుంచి బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా ఎదిగిన వైనం
- సమస్యల పరిష్కారమే యువ నేత లక్ష్యం
- విద్యార్థుల సమస్యలపై యువగళం పోరు



నవతెలంగాణ-మేడ్చల్

బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న గోదా అరుణ్ యాదవ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సాధించుకున్నారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్త నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా ఎదిగారు. ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొంటూ సమస్యల పరిష్కారమే తన లక్ష్యంగా పెట్టుకున్నారు. 2013 మేడ్చల్ లోనూ స్కాలర్స్ జూనియర్ కళాశాలలో చదువుతున్న క్రమంలోనే ఎస్ఎఫ్ఐ మేడ్చల్ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ద్వితీయ సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా కొనసాగారు. ఈ క్రమంలోనే మండల వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటాలను చూసి బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తనయుడి ఫోన్

విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చూసిన ఆర్.కృష్ణయ్య తనయుడు ర్యాగ అరుణ్‌కు ఫోన్ చేసి హైదరాబాద్‌లోని బీసీ భవన్‌కు పిలిపించి ఆర్.కృష్ణయ్య సమక్షంలో బీసీ విద్యార్థి సంఘంలో చేరారు. మొదటిసారిగా మేడ్చల్ నియోజకవర్గ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. ఆ తర్వాత 2017లో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ తదుపరి 2021 హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన మహాసభల్లో బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా అరుణ్ యాదవ్‌ను ఆర్. కృష్ణయ్య నియమించారు. నాటి నుండి



నేటి వరకు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఎజెండాగా పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం అందుబాటులోకి తీసుకురాకపోవడంలో పెద్ద ఎత్తున పోరాటం చేశారు. మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ మండల వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి నిరసనలు, నిరాహార దీక్షలు చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మేడ్చల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఏండ్లు గడిచి శిథిలావస్థకు చేరుతున్నా లబ్దిదారులకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా తానే ముందుంటానని అరుణ్ యాదవ్ తెలిపారు.

రాజకీయాల్లోనూ అరుణ్ యాదవ్ ప్రస్థానం

చదువుకుంటున్న రోజుల్లోనే 2019లో ప్రభుత్వం నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లా ములుగు మండలం తన స్వగ్రామమైన కొక్కొండ గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందారు. ఓటమితో కృంగిపోకుండా జిల్లా, మండల స్థాయి అధికారుల సహాయంతో గ్రామంలోని అనేక సమస్యలను పరిష్కరించారు. వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది తన సత్తా చాటాలని ధృఢ నిశ్చయంతో ఉన్నారు. అరుణ్ యాదవ్‌కు నాయకత్వ లక్షణాలు, రాష్ట్రంలోని అన్ని విషయాలపై ఆయనకున్న అవగాహన దృష్ట్యా యువతలో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది.

విద్యార్థుల చదువుల కోసం సమయానికి బస్సులు నడపాలి : గోదా అరుణ్ యాదవ్



మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి విద్యార్థుల సౌకర్యార్థం వంటిమామిడి, తూప్రాన్ వరకు బస్సులను నడపాలని డిపో మేనేజర్‌కు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందించిన చర్యలు తీసుకోలేదు. సమస్యను పరిష్కరించకపోతే బస్సుల సంఖ్యను పెంచాలని ధర్నాలు చేస్తాం.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని రామకృష్ణనగర్, విద్యా మారుతీ కాలనీల్లో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారుతీ కాలనీలో 320 మీటర్లు, రామకృష్ణ నగర్‌లో 345 మీటర్ల సీసీ రోడ్లు వేస్తున్నామని పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కాలనీల్లో వాటర్ వర్క్స్, యూజీడీ పనులు కంప్లీట్ అయిన వెంటనే సీసీ రోడ్లు వేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపట్టిన కార్పొరేటర్, ఎమ్మెల్యేకు మారుతి కాలనీ, రామకృష్ణ నగర్ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్స్, విద్య మారుతి కాలనీ ప్రెసిడెంట్ ముసుకు నర్సిరెడ్డి, రామకృష్ణ నగర్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, పోచయ్య గౌడ్, నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, గోపాల్ యాదవ్, ముత్యాలు, హరిలాల్ నాయక్, లింగం నాయక్, వెంకట్ రెడ్డి, శ్యామ్, అలీ భాయ్, వెంకట్ గౌడ్, గోపి చెన్నమనేని, చక్రపాణి గొల్లారి, పాండు ముదిరాజ్, పెద్దపల్లి శ్రీనివాస్, నీరజారెడ్డి వరలక్ష్మి ప్రసన్న, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఫ్లెమింగ్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో పెన్సిలిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 143వ జయంతిని కమలానగర్ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ప్రముఖ విజ్ఞాన వేత్త జయప్రకాష్, సామాజికవేత్త కేకే ప్రసాద్ బాబు అలెగ్జాండర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పి.బి చారి మాట్లాడుతూ.. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 1881లో స్కాట్లాండ్‌లో జన్మించారని తెలిపారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో అనేకమంది యుద్ధాలలో క్షతగాత్రులై అనేక ఇన్ఫెక్షన్స్‌తో చనిపోతుంటే పెన్సిలిన్ టీకాను కనుగొన్నారని పేర్కొన్నారు. జయప్రకాష్, ప్రసాద్ బాబు, రుక్కయ్య, కోమటి రవి, జయరాజ్, దశరథ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా హిరోషిమా డే నిర్వహించారు. దీని గురించి ప్రపంచ శాంతి సంఘం నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. అమెరికా సామ్రాజ్యవాద ఆధిపత్యం కోసం నాగసాకి మీద అనుబాంబులు వేసి లక్షలాదిమందిని హతమార్చిందని గుర్తు చేశారు. నేటికీ అక్కడి ప్రజలు అనేక వైకల్యాలతో జీవిస్తున్నారని అన్నారు. నేడు ప్రపంచ శాంతి ఎంతో అవసరం అవసరమని చెప్పారు. అనంతరం అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్రపటానికి సభికులందరూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, కోమటి రవి, ప్రసాద్ బాబు, గౌసియా, శోభా, శ్రీనివాసరావు, రుక్కయ్య, పార్థసారథి, జయరాజ్, దశరథ్ పాల్గొన్నారు.

స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు



- విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి
- స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్

నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక దినోత్సవ వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మెన్ రాపర్తి సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా కృషి చేసినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులందరికీ స్వాగతం చెబుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోత్స్న, అబ్బాస్, మానస, చంద్రశేఖర్, సంపత్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మేఘవర్ హైట్స్‌లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం యాంటీ లార్వా ఆపరేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, ఏఎంఓహెచ్ వెంకటరమణ, ఎంటమాలజీ ఏఈ రమేష్, కనకరాజు మెడికల్ డిపార్టుమెంట్ ఏఎన్ఎంలు వెంకటమ్మ, సరిత, అనూష, పారిశుధ్యం టీమ్ సూపర్‌వైజర్ కనకరాజు, లక్ష్మి, జవాన్ యాదగిరి, ప్రభాకర్, ఆశాలు, ఎంటమాజీ సిబ్బంది, స్థానిక నాయకులు పైళ్ల ప్రవీణ్, దుల్మిట్ట దయాకర్ రెడ్డి, ఉస్మాన్ మేఘవర్ హైట్స్, సెక్రటరీ రఘువేందర్ రెడ్డి, ఆంజనేయులు, సాంబ శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లారీ చాప్టర్ 1 సినిమా హిట్‌పై హర్షం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఇటీవల విడుదలైన లారీ చాప్టర్ వన్ సినిమా హిట్ కొట్టడంతో కో డైరెక్టర్ డి. భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఘట్కేసర్ మండల పరిధిలోని లారీ చాప్టర్ 1 సినిమాను చిత్రీకరించడంతో అందులో నటించిన హీరో, హీరోయిన్లు అద్భుతంగా నటించడంతో సినిమా హిట్ అయిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను తప్పకుండా చూడాలని కోరారు. ఈ సినిమాకు సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికీ డి. భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లలు ఆడుకునేందుకు పార్కు స్థలాలు ఏర్పాటు చేయాలి

- మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పార్కు స్థలాలను ఏర్పాటు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కలెక్టర్ మంగళవారం మొక్కలు నాటారు. అనంతరం ఏజీ కాలనీలో పార్కు స్థలాన్ని సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలు ఆటలు ఆడుకునేందుకు వీలుగా ఆటస్థలం ఉండాలని, గ్రౌండ్‌ను మట్టితో చదును చేసి సౌకర్యాలు కల్పించాలన్నారు. మున్సిపల్ పరిధిలో విశాలమైన బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని వీటికి అనుకూ లంగా టాక్స్ వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శైలజ, వైస్ చైర్మెన్ దామన్నగారి ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

- స్పెషల్ అధికారి కృష్ణారెడ్డి, మేయర్ శాంతి కోటేష్ గౌడ్
- సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం



నవతెలంగాణ - జవహర్ నగర్

తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని జిల్లా సంక్షేమ అధికారి, స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా జవహర్ నగర్ రెవెన్యూ కార్యాల యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపాలన్నారు. పిల్లలకు ఆరు నెలలు వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని తల్లులకు సూచించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, టీపీఎస్ శ్రవంతి, కార్పొరేటరు లావణ్య సతీష్ గౌడ్, ప్రేమల శ్రీనివాస్, శారదా మనోదర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారిణి స్వాతి, సూపర్వైజర్లు ధనలక్ష్మి, శైలజ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

తల్లిపాలలో పుష్కలమైన పోషకాలు

- పంచాయతీ సెక్రటరీ విజయకుమార్



నవతెలంగాణ- హైదరాబాద్ డెస్క్

తల్లిపాల్లో పుష్కలమైన పోషకాలు ఉన్నాయని, అవి ఎంతో శ్రేష్టమైనవని పంచాయతీ సెక్రటరీ విజయ్ కుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలకు వివరించారు. ముర్రుపాలల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించే పోషకలున్నాయని, బిడ్డ పుట్టిన గంటలోపు పిల్లలకు ముర్రుపాలు ఇవ్వాలని సూపర్వైజర్ రేణుక గర్భిణీలకు వివరించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుక అంగన్వాడీ టీచర్లు ఆర్యన్, రోటరీ క్లబ్ స్టూడెంట్స్, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

- మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు ప్రారంభం



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ 23వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను స్థానిక కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జమల్పూర్ నవీన్ కుమార్, బింగి లావణ్య సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి, కాలనీవాసులు ఎల్ల స్వామి, యాదయ్య, సుధాకర్, బ్రహ్మచారి, బాల చారి, సోమయ్య, రమేష్, రవి నాయక్ మురళి గౌడ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

బోర్ పనులను ప్రారంభించిన క్యానం రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని కమ్యూనిటీ హాల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మంగళవారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కొబ్బరికాయ కొట్టి బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధే లక్ష్యం అన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ వెంకటేష్, స్థానిక కాలనీవాసులు నాగరాజు, షేక్ ముంతాజ్, రవికుమార్, తులసి, నజీర్, నర్సింగ్, సుజాత, శమ్ము, తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా యాదమ్మ నగర్‌లో పలువురు శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ప్రేమ్ కుమార్ నిమ్మ అశోక్ రెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి చిట్టిబాబు మహేందర్ రెడ్డి స్వామి పెద్ద మొత్తంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. - నవతెలంగాణ అల్వాల్

అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తాం : మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-కీసర

నాగారంలో అభివృద్ధి పనులకు పెద్ద పీట వేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబరు 03 అయ్యప్ప కాలనీ, రాఘవేంద్ర కాలనీలో రూ. 12లక్షలతో చేపట్టుతున్న డ్రయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగారం మున్సిపాలిటీని అన్ని రంగలల్లో అభివృద్ధి చేసేందుకు పాలక వర్గం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

'వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సాయం చేయాలి'



నవతెలంగాణ-మల్కాజిగిరి, నేరేడ్‌మెట్

కేరళ వయనాడ్ బాధితుల కోసం ప్రతి ఒక్కరూ తోచినంగా ఆర్థిక సాయం చేయాలని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్ అన్నారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం కోసం మల్కాజిగిరిలో మాస్ ఫండ్ వసూలు చేశారు. ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడుతూ.. ఆర్థిక సహాయం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండ చరియలు, భారీ వృక్షాలు విరిగి పడటంతో వందలాది ఇండ్లు నేలమట్టం అయ్యాయని తెలిపారు. వందల సంఖ్యలో జనం చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఊర్లకు ఊర్లు నేలమట్టం అయ్యాయని పేర్కొన్నారు. శవాల ఆచూకీ దొరకని పరిస్థితి ఉన్నదని తెలిపారు. తవ్వేకొద్దీ శవాలు గుర్తు పట్టలేని స్థితిలో బయట పడుతున్నాయని వాపోయారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాల వల్ల సహాయక చర్యలు కొనసాగించలేని పరిస్థితి నెలకొన్నదని వెల్లడించారు. ఈ భీకర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ వరద బాధితులకు అండగా నిలబడి ఆర్థిక సహాయం పిలుపునిచ్చిందన్నారు. ఈ పిలుపుతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు అనేక మంది దాతలు చేయూత నిచ్చి ఆదుకోవడంలో ముందు వస్తున్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరిలో అనేకమంది సహాయం అందించారని చెప్పారు. దాతలకు సీపీఐ(ఎం) మండల కమిటీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి కేరళ ప్రభుత్వం మీద నిందలు వేయడం సిగ్గుచేట్టన్నారు. కేంద్రం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రతి పక్ష పార్టీల ప్రభుత్వాల పట్ల వివక్ష సరైంది కాదని హెచ్చరించారు. ఇప్పటికైనా బాధ్యతగా ఆలోచించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగరావు, కొండల్, మంగ, పార్టీ కార్యకర్తలు సరోజిని, యాదగిరి, రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఖమ్మం నివాసి అయిన షేక్ లతీఫ్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం చేయాలని మైనపల్లి హనుమంతరావు కోరగా వెంటనే స్పందించిన మైనంపల్లి వైద్యానికి రూ.2.50 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఉప్పల్‌లో ఆగిన స్కైవాక్ లిఫ్ట్



- లిఫ్ట్‌లో ఇరుకున్న ముగ్గురు విద్యార్థులు
- తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద మెట్రో రైల్ స్టేషన్‌కు సికింద్రాబాద్, రామంతాపూర్, ఎల్బీనగర్, వరంగల్ వెళ్లే మార్గాలకు అనుసంధానం చేసి ఉన్న స్కైవాక్ లిఫ్ట్ స్ట్రక్ అయ్యి లిఫ్ట్ ఆగిపోయింది. చాలా సమయం వరకు లిఫ్ట్ డోరు తెర్చుకోకపోవడంతో అందులో ఉన్న ముగ్గురు విద్యార్థులు భయందోళనకు గురై 100కు డయల్ చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, చాకచక్యంగా లిఫ్ట్ డోరును తీసి విద్యార్థులను బయటకు పంపించారు. గతంలో పలు మార్లు ఇలాంటి సంఘటనలు జరిగినా సంబంధిత అధికారుల పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఫ్ట్ డోరును తీసిన ట్రాఫిక్ కానిస్టేబుల్స్‌ను, అగ్నిమాపక సిబ్బందిని ప్రజలు అభినందించారు.

క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించాలి



- జవహర్ నగర్ వైద్యాధికారి సుష్మ
- ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

నవతెలంగాణ-జవహర్‌నగర్

క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జవహర్ నగర్ వైద్యాధికారి డాక్టర్ సుష్మ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, మాగ్నా కార్టా ఫౌండేషన్ సహకారంతో ఎల్‌జీ సౌజన్యంతో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుష్మ మాట్లాడుతూ.. మహిళల్లో ఎక్కువగా 35 శాతం మందికి గర్భాశయ ముఖద్వారం, రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నట్టు తెలిపారు. రొమ్ముల్లో గడ్డలు, ఏవైనా స్రావాలు జరిగిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. పురుషులలో గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువ సోకే ప్రమాదాలు ఉన్నాయని, మద్యపానం, ధూమపానం, జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అధిక బరువు ఉన్నవాళ్లు వ్యాయామం తప్పకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారతి, నర్సింగ్ స్టాఫ్ నాగరాణి, సుజాత, స్వాతి, హెడ్ నర్స్ ప్రమీల, సూపర్వైజర్ ఫాతిమా, పుష్పలత, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు శిశువుకు ప్రకృతి సహజ సిద్ధమైనవి, సురక్షితమైనవి, పుష్టికరమైనవే కాక సంపూర్ణ ఆహారం. కానీ బిడ్డకు తల్లిపాలు సరిగా అందడం లేదు. అందుకే ప్రతి ఏడాది ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటాం. నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ప్రస్తుత ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేక పోయింది. అందుకే తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు.

తల్లిపాలు
గట్టి పునాది



WABA (World Alliance for Breast feeding Action) అనే సంస్థ ఆధ్వర్యంలో WHO, UNICEF, IBFAN (International Baby Food Action Network) & BPNI (Breast feeding promotion NetWork of India) తదితర సంస్థలు ఈ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 120 దేశాలు 1991 నుంచి క్రమం తప్పకుండా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నాయి. తల్లులు శిశువు పుట్టిన ఒక గంటలోపు నుంచే తల్లిపాలు ఇవ్వడం ప్రారంభించాలని నిపుణులు చెబుతున్నారు. తల్లులు మొదటి ఆరు నెలలు పిల్లలకు తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలి. శిశువుకు రెండేండ్లు వచ్చే వరకు పాలను కొనసాగిస్తూనే సురక్షితమైన ఆహారాన్ని తినిపించే ప్రయత్నం చేయాలి. అయితే భారతదేశంలో కేవలం 42 శాతం మంది తల్లులు మాత్రమే బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగిస్తున్నారు. 55 శాతం మంది మాత్రమే బిడ్డకు ఆరునెలల పాటు తల్లిపాలు తాగిస్తున్నారు.

ముర్రుపాలు పట్టడం వల్ల

పౌష్టికాహార లోపంతో ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు పది మిలియన్ల మంది చిన్నారులు ఐదేండ్లలోపే మరణిస్తున్నారు. అందులో నాలుగు మిలియన్ల మంది చిన్నారులు పుట్టిన 28 రోజుల్లోనే మరణిస్తున్నారు. ఇక ఏడాదిలోపు మరణాలు ముఖ్యంగా విరేచనాలు, శ్వాసకోశ వ్యాధుల వల్ల సంభవిస్తున్నాయి. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టడం వల్ల దేశంలో ఏడాదికి రెండున్నర లక్షలమంది చిన్నారుల ప్రాణాలు కాపాడవచ్చని వైద్యులు తేల్చి చెప్తున్నారు. తల్లి ప్రసవం అయిన వెంటనే ఆమె స్తనాల నుంచి ప్రథమంగా కొలస్ట్రం అనే పసుపురంగు చిక్కటి పాలు వస్తాయి. వీటిని ముర్రుపాలు అంటారు. అవి బిడ్డకు అమృతంతో సమానమైనవి. ఒకరకంగా జీవితకాలం పని చేసే టీకా అని చెప్పవచ్చు. ఇవి పసికందు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడుతాయి. గుండె, చర్మ సంబంధ వ్యాధులు, ఉబ్బసం, ఆస్తమా, బీపీ, షుగర్ రాకుండా చేస్తాయి.

ఇతర ప్రయోజనాలు

- తల్లి పాల ద్వారా నవజాత శిశువుకు వ్యాధినిరోధకతను పెరుగుతుంది.
- తల్లి శిశివుకు పాల పట్టడం వల్ల తల్లి బిడ్డ మధ్య బంధం బలోపేతమవుతుంది.
- పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తల్లి పాలు అవసరం.
- తల్లిపాలు ప్రసవానంతర తల్లి పునరుద్ధరణకు సహాయపడుతుంది.
- తల్లిపాలివ్వడదం వల్ల రొమ్ము, అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.
- ప్రసవానంతర బరువు పెరగడం, కొవ్వును వేగంగా కోల్పోవడానికి తల్లిపాలు సహాయపడుతుంది.
- శిశువుకు అవసరమైన అన్ని పోషకాలను అందించడంతో పాటు, తల్లి పాలలో ప్రతిరోధకాలు, ఎంజైమ్‌లు వంటివి ఎన్నో ఉన్నాయి. ఇవి పిల్లలను అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుండి రక్షించాయి.

ఎన్ని సార్లు ఇవ్వొచ్చు

ఆరునెలల పాటు శిశువుకు రోజుకు 12 సార్లు పాలు తాగించాలి. ఈ పాలు తాగిన పిల్లల్లో స్థూలకాయం వచ్చే అవకాశాలు చాలా తక్కువ. ముర్రుపాలతో మొదటగా విసర్జించే నల్లటి మెకోనియం అనే మలంతో పాటు పచ్చకామెర్లు కలిగించే బైబిరూబిన్ అనే పదార్థం కూడా విసర్జించబడి మొదటి వారం కలిగే పచ్చకామెర్ల తీవ్రత తగ్గుతుంది. ఈ పాలలో విటమిన్ ఏ అధిక మోతాదులో ఉండడం వల్ల శిశువు కళ్లు ప్రకాశవంతంగా ఉంటాయి. ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి. నీళ్ల, తేనె, గ్లూకోజ్ నీరు, జంతువుల పాలు, బయటిపాలు ఏవీ ఇవ్వరాదు. దానివల్ల విరేచనాలు అవుతాయి. అంటువ్యాధులు సోకుతాయి. ఆరు నెలలపాటు తల్లిపాలివ్వడం వల్ల శిశువుకు శారీరక పుష్టి మాత్రమే కాక తల్లితో అనుబంధం ఏర్పడుతుంది. వేసవికాలంలో కూడా తల్లిపాలలో శిశువుకు కావలసినంత నీరు, పుష్టి కలిగించే పదార్థాలు ఉంటాయి. అందువల్ల తల్లి శిశువుకు విడిగా నీరు తాగించవలసిన అవసరం లేదు. శిశువు సంపూర్ణ మానసిక వికాసానికి గాను రెండేండ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలు తాగించాలి. శిశువుకు జబ్బు చేసినప్పటికీ తల్లిపాలు తాగించాలి. దాని వల్ల శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తల్లి అనారోగ్యంగా ఉన్నప్పటికీ బిడ్డకు తల్లిపాలు తాగించవచ్చు.

రోగాలతో పోరాడే శక్తినిస్తుంది

అమృతతుల్యమైన తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని కలిగిస్తాయి. తల్లిపాలలో ఉన్న ఇమ్యునోగ్లోబ్లిన్ యాంటీబాడీస్ వలే పనిచేసి శిశువుకు రోగాలతో పోరాడే శక్తినిస్తుంది. తల్లిపాలు సులభంగా జీర్ణమై త్వరగా శరీరంలో శోషించబడుతాయి. తల్లి స్తనాలను చీకటం ద్వారా శిశువు దవడలు దృఢంగా, దంతాలు ఆరోగ్యంగా పెరుగుతాయి. తల్లి పాలు తాగే సమయంలో తల్లి నుంచి శిశువుకు స్పర్శ ద్వారా వెచ్చదనం లభిస్తుంది. బిడ్డకు చక్కటి శారీరక, మానసిక, సాంఘిక, ఆరోగ్య అభివృద్ధికి తల్లిపాలు గట్టి పునాది. తల్లి శరీరంలోని ప్రమాదకర బ్యాక్టీరియా బిడ్డ శరీరంలోకి చేరినా కీడు చేయకుండా తల్లిపాలు నిరోధిస్తాయి. తల్లిపాలలో ఉన్న ప్రోటీన్స్, ఫ్యాట్, క్యాల్షియం తొందరగా గ్రహించబడతాయి. శిశువులను విరేచనాలు నిమోనియా నుండి రక్షిస్తాయి. అలర్జీ, చెవిలో ఇన్ఫెక్షన్లు నివారించడానికి దోహదపడతాయి.

తల్లికి మానసిక తృప్తి

శిశువుకు పాలివ్వడం వలన తల్లికి మానసిక తృప్తి లభిస్తుంది. శిశువు పట్ల గాఢమైన ప్రేమ ఏర్పడుతుంది. తల్లి పాలు అధికంగా తాగించటం వల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి అధికమవుతుంది. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. తిరిగి త్వరగా గర్భవతి కాకుండా కాపాడి ఒక విధంగా గర్భ నిరోధకంగా పనిచేస్తుంది. బిడ్డల మధ్య వ్యవధి పాటించగల్గుతారు. బిడ్డ తల్లి రొమ్ము స్పృశించి చీకడం వలన ఆక్సీటోసిన్ అనే పదార్థం తల్లి శరీరంలో విడుదల అవుతుంది. దీని వల్ల రక్తస్రావం నిలిచిపోయి తల్లి గర్భాశయం కుంచించుకుపోయి యథాస్థానంలోకి వస్తుంది. తల్లి గర్భిణిగా ఉన్నప్పుడు పెరిగిన అదనపు బరువును తల్లిపాలు ఇవ్వడం వల్ల తగ్గిస్తుంది. తల్లికి రక్తహీనత, ఎముకల బలహీనత నుండి రక్షణ కలిగిస్తుంది. కనుక తల్లిపాలు తల్లీబిడ్డలిద్దరికీ ఆరోగ్యాన్ని అందించే అమృతం.

వారోత్సవాల చరిత్ర


తల్లి పాలివ్వడాన్ని ప్రోత్సహించడానికి వరల్డ్ లయన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్ 1991లో స్థాపించబడింది. 1992లో తొలిసారిగా ప్రపంచ తల్లిపాలను వారోత్సవాలు జరుపుకున్నారు. ప్రారంభంలో ఈ రోజును ఏడాదిలో ఒక రోజు మాత్రమే జరిపేవారు. తర్వాత దాని ప్రాముఖ్యత, అవసరం గుర్తించి ప్రత్యేక వారంగా జరుపుకోవడం ప్రారంభించారు. ■

ఈ ఏడాది థీమ్

ప్రతి ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను వివిధ థీమ్‌లతో జరుపుకుంటారు. ఈ థీమ్‌లను వరల్డ్ అలయన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్ ఎంపిక చేస్తుంది. ఈ ఏడాది థీమ్ 'క్లోజింగ్ ది గ్యాప్ - అందరికీ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్'. అంటే ఈ ఏడాది లక్ష్యం అన్ని స్థాయిల తల్లులకు తల్లిపాలను సులభతరం చేయడం. ప్రతి తల్లి తన బిడ్డకి తల్లి పాలివ్వడాన్ని సులభతరం చేయడానికి అవసరమైన అవగాహన కల్పించేందుకు ఈ థీమ్ ఉపయోగ పడుతుంది. సవాలుతో కూడిన ప్రయాణాన్ని సాఫీగా సాగించేందుకు తల్లిపాలు ఇచ్చే తల్లులకు కుటుంబం, సమాజంతో పాటు ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల ద్వారా ఎలా తోడ్పాటు అందించాలనే దానిపై అవగాహన కల్పిస్తారు.

చెడు కొలెస్ట్రాల్‌కు చెక్

కొలెస్ట్రాల్ రెండు రకాలు. ఒకటి మంచి కొలెస్ట్రాల్, మరొకటి చెడు కొలెస్ట్రాల్. చెడు కొలెస్ట్రాల్‌ని LDL అంటారు. ఇది రక్తనాళాలలో అడ్డుపడి రక్తాన్ని గుండెకి చేరకుండా చేస్తుంది. దీని వల్లే గుండె పోటు, స్ట్రోక్ వంటి



సమస్యలొస్తాయి. కొలెస్ట్రాల్ తగ్గాలంటే బ్రేక్‌ఫాస్ట్‌లో మంచి ఐటెమ్ తీసుకోవాలి. ఎందుకంటే రాత్రంతా ఏం తినకుండా ఉంటాం. కడుపు ఖాళీగా ఉంటుంది. ఈ టైమ్‌లో మంచి ఫుడ్ తీసుకుంటే పోషకాలు త్వరగా బాడీ అబ్జార్వ్ చేసుకుంటుంది. అందుకోసం ఏయే ఫుడ్స్ తీసుకోవాలో తెలుసుకోండి.

- ఓట్స్ ఫైబర్‌కి మంచి మూలం. ఫైబర్ కొలెస్ట్రాల్‌ని కరిగించి బయటికి పంపుతుంది. ఇందుకోసం పీచుపదార్థాలు తీసుకుంటే గుండెకి మంచిది. ఓట్స్‌ని చాలా రకాలుగా తీసుకోవచ్చు. మసాలా ఓట్స్, పాలతో కలిపి తీసుకోవచ్చు.
- ఉదయాన్నే ఖాళీ కడుపుతో పచ్చసొనతో గుడ్లని తీసుకోండి. పాలకూర వంటి ఫైబర్ రిచ్ ఆకుకూరలు తినండి. ఫైబర్‌తో కూడిన ప్రోటీన్ తినడం వల్ల మీ కొలెస్ట్రాల్ కరుగుతుంది.
- బాదంని నానబెట్టి పరగడపున తినడం చాలా మంచిది. ప్రతిరోజూ బాదం తింటే చెడు కొలెస్ట్రాల్ 5 శాతం తగ్గుతుంది. వీటి పాలని తీసుకోవడం వల్ల రక్తంలోని మలినాలు కూడా తగ్గిపోతాయి.
- పనీర్‌ని తీసుకోవడం వల్ల కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. వీటిని కూరలా వండి తినవచ్చు. లేదా చపాతీ పిండిలో కలిపి పరాఠాల్లా కూడా చేసుకుని తీసుకోవచ్చు. ■

ట్యాక్స్ టెర్రరిజం

(మొదటిపేజీ తరువాయి)

రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇండియాలో ఇన్సూరెన్స్ కేవలం నాలుగు శాతమే ఉన్నదని, ప్రపంచ వ్యాప్తంగా అది ఏడు శాతంగా ఉందని, బీమా రంగంలో అసమానతలు ఉన్నాయని, 75 శాతం జీవిత బీమా పాలసీలు ఉన్నాయని, మరో 25 శాతం వైద్య బీమాలు ఉన్నట్టు ఒబ్రెయిన్ తెలిపారు. హెల్త్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని తగ్గించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా కేంద్ర ఆర్థిక మంత్రికి లేఖ రాసినట్టు ఆయన చెప్పారు. ప్రతిపక్ష ఎంపీలు కూడా ఈ డిమాండ్ చేసినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, ఆర్థిక మంత్రి కనీసం రోడ్డు, రవాణా శాఖ మంత్రి గడ్కరీ వ్యాఖ్యలనైనా పరిగణనలోకి టీఎంసీ నేత కోరారు. జీఎస్టీ మండలి మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకుంటుందని ప్రభుత్వం చెప్పిన తీరును ఒబ్రెయిన్ తిరస్కరించారు. ఆ వాదనలో వాస్తవం లేదన్నారు. మండలిలో ఎన్డీఏకు మెజారిటీ ఉన్నదని, కావాలంటే దీన్ని మార్చవచ్చని తెలిపారు.

రుణమాఫీ కోసం ఆందోళన వద్దు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రుణమాఫీ కాలేదంటూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కోరారు. సాంకేతిక సమస్యలతోనే 30వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదని స్పష్టం చేశారు. పొరపాట్లను సరి చేసిన అర్హులందర్నీ రుణవిముక్తి చేస్తామని పునరుద్ఘాటించారు. రుణమాఫీ కానీ రైతులు తమ వివరాలతో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్టుగానే రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 14న వైరా పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. అంతకు ముందు వ్యవసాయ, ఉద్యాన, ఆగ్రో, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, విత్తనాభివృద్ధి సంస్థల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టి రూ.7వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నోటిఫికేషన్ ప్రకారమే ఉపాధ్యాయ నియామకాలు?

(మొదటిపేజీ తరువాయి)

విడుదలయ్యే అవకాశమున్నది. పాఠశాల విద్యాశాఖ అధికారులు మాత్రం డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకటించిన రిజర్వేషన్ల ఆధారంగానే ఫలితాలు ప్రకటించాలని భావిస్తున్నారు. దానికి అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని సమాలోచన చేస్తున్నారు. ఈనెలాఖరులోగా డీఎస్సీ ఫలితాలు విడుదల చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. ఒకవేళ డీఎస్సీ ఫలితాలు విడుదల కాకముందే ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు వస్తే ఏంటనేది వేచిచూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను మార్చి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఎలాంటి మార్గదర్శకాలు విడుదల కానందున నోటిఫికేషన్‌లో ఉన్న రిజర్వేషన్లు, నిబంధనల ప్రకారమే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతనెల 18న ప్రారంభమైన డీఎస్సీ రాతపరీక్షలు సోమవారంతో ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేయగా, 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. 34,694 (12.39 శాతం) మంది గైర్హాజరయ్యారు. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఆర్సీసీఎం విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రయివేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఆర్సీసీఎం లాంటి కంపెనీలకు తగినంత మద్దతుతో పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్టు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు.

కేరళ ప్రజల సమైక్యతా తీరు భేష్

(మొదటిపేజీ తరువాయి)

కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని,ప్రజలను పొలిట్‌బ్యూరో అభినందించింది. కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్ర హోం మంత్రి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని పొలిట్‌బ్యూరో తీవ్రంగా నిరసించింది. మంత్రి చెబుతున్న వన్నీ తప్పుడు మాటలు, అసత్యాలేనని తేల్చింది. ప్రత్యేక బ్యాంక్ ఖాతాతో పార్టీ ఏర్పాటు చేసిన వాయనాడ్ రిలీఫ్ ఫండ్‌కు ఉదారంగా విరాళాలివ్వాల్సిందిగా ప్రజలకు పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి చేసింది.

ఎస్సీ ఉప వర్గీకరణపై సుప్రీం తీర్పు

స్పష్టమైన మార్గదర్శక సూత్రాల ప్రాతిపదికన షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణపై ఏడుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం (6-1) ఇచ్చిన తీర్పును పొలిట్‌బ్యూరో స్వాగతించింది. అదే సమయంలో, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ పరిధిలోనే క్రీమీ లేయర్‌ను ప్రవేశపెట్టేందుకు పార్టీకి గల స్థిరమైన వ్యతిరేకతను పొలిట్‌బ్యూరో పునరుద్ఘాటించింది. తీర్పులో భాగంగా కాకపోయినా, ఏడుగురు న్యాయమూర్తుల్లో నలుగురు క్రీమీ లేయర్‌ను ప్రవేశపెట్టేందుకు విడివిడిగానైనా అనుకూలంగానే అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మతోన్మాద పోకడలను దూకుడుగా అనుసరించడంపై

మోడీకి, బీజేపీకి భారత ప్రజలు ఈసారి స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదు. దాంతో ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. వాస్తవం ఇలా వున్నా, అంతా సర్వ సాధారణంగా వుంది అన్నట్లుగా మోడీ వ్యవహరిస్తున్నారు. బీజేపీ మెజారిటీ వున్న రాష్ట్రాల అసెంబ్లీల్లో మైనారిటీలను దారుణంగా లక్ష్యం చేసుకుంటూ కొత్త చట్టాలను రూపొందిస్తున్నారు. ఆ రకంగా మతోన్మాద పోకడలకు మరింత పదును పెడుతున్నారు. కన్వర్ యాత్రా మార్గంలో దుకాణాదారులు, వీధి వ్యాపారులు తప్పనిసరిగా తమ పేర్లు వున్న ఫలకాలను ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ప్రకటించాయి. మైనారిటీలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా మతోన్మాద ధోరణులు పెచ్చరిల్లేలా చేయడం ఈ ఆదేశాల లక్ష్యంగా వుంది. అయితే ఈ ఉత్తర్వుల అమలుపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. కులాంతర, మతాంతర వివాహాలను లక్ష్యంగా చేసుకుంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చట్టవిరుద్ధమైన మతమార్పిడి (సవరణ) బిల్లు, 2024ను తీసుకువచ్చింది. ఇలాంటి వివాహాలు చేసుకున్నవారికి శిక్షను పదేండ్ల నుంచి యావజ్జీవం వరకు పెంచింది. అస్సాంలో, ముస్లింలు, హిందువుల మధ్య 'భూ జిహాద్'గా పేర్కొంటున్న భూమి క్రయవిక్రయాలను నివారించేందుకు చట్టాన్ని తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి అనుమతితోనే ఇటువంటి లావాదేవీలు జరగగలవు! యూపీ తరహాలోనే లవ్ జిహాద్‌గా పేర్కొనే మతాంతర వివాహాలకు యావజ్జీవ శిక్షను ప్రవేశపెట్టే యోచన చేస్తున్నారు. మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం మహారాష్ట్ర ప్రత్యేక ప్రజా భద్రతా బిల్లును ప్రవేశపెట్టింది. పట్టణ ప్రాంత నక్సలిజాన్ని అణచివేసే పేరుతో అన్ని రకాల అసమ్మతులను నేరపూరితం చేయాలని ఈ బిల్లు కోరుతోంది. ఇది ఉపా కన్నా మరింత నిరంకుశమైనది.

చైనాతోనే పోటీ

పారిశ్రామికవేత్తలకు సులభంగా అనుమతులు

పెట్టుబడులు పెట్టండి :అమెరికా పారిశ్రామికవేత్తల రౌండ్‌టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తామన్నారు. అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ రాష్ట్రంలో కూడా ఉన్నాయనీ, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేదే తమ సంకల్పమని చెప్పారు. త్వరలోనే హైదరాబాద్‌లో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడతుందనీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) హబ్‌తో పాటు మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్‌లను నిర్మిస్తామన్నారు. సోమవారం న్యూయార్క్‌లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్‌పర్సన్‌లు, సీఈవోలు దీనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచిన పారిశ్రామిక క్లస్టర్లు, భవిష్యత్ ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై సీఎం రేవంత్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు.

9 జిల్లాల్లో ఇంజినీరింగ్ కాలేజీల్లేవు

(మొదటిపేజీ తరువాయి)

విద్యను చదవాలంటే పట్టణ ప్రాంతాలకు రావాల్సిందే. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉండి చదువుకోవాల్సిందే.

సీఎస్ఈ అనుబంధ కోర్సులోనే 60 శాతం సీట్లు

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) అనుబంధ కోర్సులకు భారీగా డిమాండ్ పెరుగుతున్నది. ఏటా ఆ కోర్సులో సీట్లు పెరుగుతున్నాయి. సివిల్, మెకానికల్, ఈఈఈ కోర్సులకు ఆదరణ తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఆయా కోర్సుల్లో సీట్లు తగ్గడంతోపాటు చేరే వారి సంఖ్య కూడా క్రమంగా దిగజారిపోతున్నది. 2020-21 విద్యాసంవత్సరంలో సీఎస్ఈ కోర్సులో 58,633 సీట్లున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో 1,12,069 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 67,248 సీట్లున్నాయి. అంటే 60 శాతం సీట్లు అందుబాటులో ఉన్నాయి. సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి కోర్ బ్రాంచీల్లో 2020 విద్యాసంవత్సరంలో 40,355 సీట్లుంటే, ప్రస్తుత విద్యాసంవత్సరంలో 30,900 సీట్లకు తగ్గాయి. చేరుతున్న వారి సంఖ్య 2020-21 విద్యాసంవత్సరంలో 22,916 (34.87 శాతం) మంది చేరితే, 2023-24 విద్యాసంవత్సరంలో 21,424 (23.54 శాతం) మందికి తగ్గిపోయారు. సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 2021-21 విద్యాసంవత్సరంలో 42,804 (65.13 శాతం) మంది ప్రవేశాలు పొందితే, 2023-24 విద్యాసంవత్సరంలో 69,577 (76.46 శాతం) మందికి పెరిగారు.

ఇంజినీరింగ్ కాలేజీలు లేని జిల్లాలు
ఆదిలాబాద్
కొమురంభీం ఆసిఫాబాద్
నిర్మల్
జయశంకర్ భూపాలపల్లి
వికారాబాద్
జోగులాంబ గద్వాల
నాగర్‌కర్నూల్
ములుగు
నారాయణపేట

సివిల్, మెకానికల్‌లో 75 శాతం సీట్లు భర్తీ

రాష్ట్రంలో ప్రస్తుత (2024-25) విద్యాసంవత్సరంలో 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 86,509 సీట్లున్నాయి. సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 61,329 సీట్లుంటే, 60,173 (98.12 శాతం) మందికి సీట్లు కేటాయించారు. 1,156 (1.88 శాతం) సీట్లు మాత్రమే మిగిలాయి. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అనుబంధ కోర్సుల్లో 16,573 సీట్లుంటే, 14,895 (89.88 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 1,678 సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 7,429 సీట్లుండగా, 5,591 (75.26 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 1,838 (24.74 శాతం) సీట్లు మిగిలాయి. ఇతర ఇంజినీంగ్ కోర్సుల్లో 1,178 సీట్లుంటే, 831 (70.54 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 347 సీట్లు మిగిలాయి.

కోర్ బ్రాంచీల ఆవశ్యకత ఉన్నది : శ్రీరాం వెంకటేష్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి

రాష్ట్రంలో ఐటీ రంగంతోపాటు కోర్ బ్రాంచీల ఆవశ్యకత ఎంతో ఉందని ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ చెప్పారు. తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరుగుతుందని వివరించారు. కోర్ ఇంజినీరింగ్ కోర్సులను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఏడాది సివిల్, మెకానికల్, ఈఈఈ కోర్సులు కన్వర్షన్‌కు ఇవ్వలేదని అన్నారు. డిమాండ్ ఉన్న కోర్సులకు దరఖాస్తు చేసుకున్న కాలేజీలకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ఆయా కోర్సుల్లో సీట్లు పెరిగాయని చెప్పారు.

కవితతో కేటీఆర్, హరీశ్‌రావు ములాఖాత్..

(మొదటిపేజీ తరువాయి)

వినిపించాలని స్పష్టం చేశారు. దీంతో బుధవారం ఈ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా, మంగళవారమే తాము బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్టు కవిత న్యాయవాది కోర్టుకు తెలిపారు. చట్ట ప్రకారం తనకు ఉన్న ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నందున, బెయిల్ పిటిషన్ వెనక్కి తీసుకుంటున్నట్టు నివేదించారు. అయితే ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్టు తెలిసింది. అందుకే ట్రయల్ కోర్టులో పిటిషన్ విరమించుకున్నట్టు సమాచారం. మరోవైపు సోమవారం కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో సానుకూల తీర్పు వస్తే, దాని ఆధారంగా బుధవారం ట్రయల్ కోర్టులో వాదనలు వినిపించాలని భావించారు. కానీ కేజ్రీవాల్‌కు చుక్కెదురు కావడంతో బెయిల్ పిటిషన్‌ను విరమించుకున్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు కేటీఆర్ నివాళి

ప్రొఫెసర్ జయశంకర్‌కు బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీలో ఆ పార్టీ నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలవేసి స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ తెలంగాణ కోసం జయశంకర్ జీవితమంతా కష్టపడ్డారో, ఆ తెలంగాణ సాధించుకున్నామన్నారు. గత పదేండ్లలో సవ్యమైన దిశలో తెలంగాణ నడిచిందని చెప్పారు. ఇప్పుడున్న పాలకులు కూడా జయశంకర్ ఆశయాలు నేరవేర్చే దిశగా కృషి చేయాలని కోరుతున్నామన్నారు. ఆయనకు ఘన నివాళి అర్పించేందుకు గత సీఎం కేసీఆర్ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాకు, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఆయన పేరు పెట్టారన్నారు.


9 నుంచి 14 వరకు నిరసనలు

9న నారాయణగూడ ఫ్లైఓవర్ కింద రైతులు, కార్మికుల ప్రదర్శన

14న రాత్రి జిల్లాల్లో కొవ్వొత్తుల ర్యాలీలు : కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని మోడీ సర్కారు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడాన్ని తప్పుబడుతూ ఈ నెల 9 నుంచి 14 వరకు నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్టు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. దేశవ్యాపితంగా అన్ని కార్మిక సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రైతుసంఘాలు, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు చేపడుతున్నా ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు నూతన కార్మిక శాఖ మంత్రికి మెమోరాండం సమర్పించి కార్మిక సంఘాల డిమాండ్లను ఆమోదించాలని కోరినా చర్చలకు పిలవకపోవడం దారుణమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం కార్పొరేట్లకు వత్తాసు పలకటం తప్ప కార్మికుల హక్కులను కాపాడే ఉద్దేశం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 3 క్రిమినల్ చట్టాలు ప్రశ్నించే పేదలను, కార్మికులను, ప్రజా ఉద్యమాలు చేసేవారిని జైళ్లలో పెట్టేలా ఉన్నాయన్నారు. ఆ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీరును నిరసిస్తూ ఆగస్టు 9న నారాయణగూడ ఫ్లైఓవర్ కింద కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. కళాకారులతో ఆటాపాటా కార్యక్రమాలు కూడా ఉంటాయని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 14న రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ప్రదర్శనలు చేస్తామన్నారు. ఆ నిరసనల్లో అన్ని సంఘాల సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెబ్బారామారావు, లక్ష్మణ్, ఎమ్‌డీ.అంజద్(హెచ్ఎంఎస్), జె.వెంకటేశ్(సీఐటీయూ), ఎంకే బోసు (టీఎన్‌టీయూసీ), విలాస్ (ఏఐటీయూసీ), పి.శ్యాంకుమార్(టీఎన్‌టీయూ), తదితరులు పాల్గొన్నారు.



నవచిత్రం

ఆద్యంతం నవ్విస్తాం



నయన్ సారిక, నార్నే నితిన్

కడుపుబ్బా నవ్వుకునే కామెడీ సినిమాలు రావటం అరుదుగా మారుతున్న తరుణంలో, కుటుంబ మంతా కలిసి నవ్వుకునేలా 'ఆయ్' చిత్రం ప్రేక్షకులకు ముందుకు రానుంది. జీఏ2 పిక్చర్స్ పతాకంపై నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్న చిత్రమిది. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మిస్తున్నారు.

ఈనెల 15న ఈ సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను చిత్ర యూనిట్ పిఠాపురంలో విడుదల చేసింది. ఈ ట్రైలర్‌ను టీడీపీ నాయకులు వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హీరో నార్నే నితిన్, నయన్ సారిక, నిర్మాత బన్నీ వాస్, డైరెక్టర్ అంజి కె.మణిపుత్ర, కో ప్రొడ్యూసర్ బాలు, టీడీపీ నాయకుడు వర్మ, ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ట్రైలర్‌లో ఎంతగా నవ్వించామో, సినిమా అంతా అలాగే ఎంజాయ్ చేస్తారు. నవ్వుతూనే చిన్న చిన్న ఎమోషన్స్‌ను చూపించాం. నిర్మాత బన్నీవాస్ ఎంతో సపోర్ట్ అందించారు' అని దర్శకుడు అంజి కె.మణిపుత్ర చెప్పారు.

హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ, 'ట్రైలర్ అందరికీ నచ్చే ఉంటుందని అనుకుంటున్నాను. సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుందంటే కారణం మా డైరెక్టర్, నిర్మాతలే. అంకిత్, కసిరెడ్డి లేకపోతే ఈ సినిమా లేదనే చెప్పాలి. పిల్లర్స్‌లా వాళ్లు కష్టపడ్డారు' అని తెలిపారు.

'ఆయ్'.. ఇది పక్కా గోదావరి జిల్లాల సినిమా. సినిమా థియేటర్ నుంచి బుగ్గలు, పొట్ట నొప్పితో బయటకు వస్తారని నేను గ్యారెంటీగా చెప్పగలను. పిఠాపురంలో సినీ వేడుకను నిర్వహించి కొత్త అడుగు వేశాం. భవిష్యత్తులో ఈ బాటలో మరింత మంది అడుగులు వేస్తారని నమ్ము తున్నాను. రామ్ మిర్యాలది పిఠాపురం అనేది నాకు తెలియదు. ఈ సినిమా సందర్భంలో ఆయన్ని కలిసినప్పుడే తెలిసింది. ఇక్కడ వ్యక్తి కాబట్టే నాయకి అనే సాంగ్‌తో పాటు మరో సాంగ్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు.

- నిర్మాత బన్నీ వాస్

పాగల్ వర్సెస్ కాదల్



విజయ్ శంకర్, విషిక

విజయ్ శంకర్, విషిక హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'పాగల్ వర్సెస్ కాదల్'.

ఈ చిత్రాన్ని శివత్రి ఫిలింస్ బ్యానర్ పై పడ్డాన మన్మథరావు నిర్మిస్తున్నారు. రాజేశ్ ముదునూరి దర్శకత్వం వహిస్తున్నారు. బ్రహ్మాజీ, షకలక శంకర్, ప్రశాంత్ కూచిబొట్ల, అనూహ్య సారిపల్లి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 9న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో ఘనంగా జరిగింది.

హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, 'ఈ సినిమాలో నేను కార్తీక్ అనే క్యారెక్టర్‌లో నటించాను. కార్తీక్ ఇన్నోసెంట్ అబ్బాయి. తన ప్రేయసి ప్రియతో ఇబ్బందులు పడుతుంటాడు. ఈ సినిమా ప్రేమలో ఉన్న ప్రతి లవర్ రిలేట్ చేసుకునేలా ఉంటుంది' అని తెలిపారు. 'నేను ప్రియ అనే క్యారెక్టర్‌లో నటించాను. బాయ్ ఫ్రెండ్‌ను అనుమానంతో ఇబ్బందులు పెడుతుంటుంది. నా క్యారెక్టర్ చూసి మేం మా బాయ్ ఫ్రెండ్స్‌ను ఇంతగా ఇబ్బంది పెట్టం అని అమ్మాయిలు అనుకుంటారు. నేను నటించిన 'కమిటీ కుర్రోళ్ళు'తో పాటు ఈ సినిమా కూడా ఈనెల 9న రిలీజ్ కావడం ఆనందంగా ఉంది' అని హీరోయిన్ విషిక చెప్పారు.

పవర్‌ఫుల్ ఐపీఎస్‌గా..



విశ్వక్ సేన్

హీరో విశ్వక్ సేన్ తన 13వ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశారు. దసరాతో భారీ బ్లాక్‌బస్టర్ అందించిన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెం. 8గా వస్తున్న ఈ చిత్రం గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో హై బడ్జెట్‌తో రూపొందనుంది. నూతన దర్శకుడు శ్రీధర్ గంటా రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యూనిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల్ని అలరించనుంది. విశ్వక్ పవర్‌ఫుల్ ఐపీఎస్ ఆఫీసర్‌గా ప్రీ-లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఫైర్ బ్యాక్ డ్రాప్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఎవ్రీ యాక్షన్ ఫైర్స్ ఏ రియాక్షన్ అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: శ్రీధర్ గంటా, డీవోపీ: కిషోర్ కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

రెగ్యులర్ షూటింగ్‌లో తెలుసు కదా..



సిద్ధు జొన్నలగడ్డ

హీరో సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ తర్వాత తన నెక్స్ట్ ప్రాజెక్ట్ 'తెలుసు కదా'తో అలరించ బోతున్నారు. స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్‌గా డెబ్యూ చేస్తున్నారు. టాప్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో సినిమాలని నిర్మించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మంగళవారం ప్రారంభమైంది. ఇది 30 రోజుల పాటు సాగే క్రూషియల్ షెడ్యూల్. ఇందులో టాకీ సీన్స్, మ్యూజిక్ నెంబర్స్ షూట్ చేస్తున్నారు. రాశీ ఖన్నా మొదటి రోజు షూటింగ్‌లో సిద్ధూతో కలిసి జాయిన్ అయింది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి మరో హీరోయిన్‌గా నటిస్తుండగా, వైవా హర్ష ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారు. సిద్ధూ జొన్నలగడ్డ తన పాత్ర కోసం స్టైలిష్ మేకోవర్ కావడం, ఇంటెన్స్ ప్రీ-ప్రొడక్షన్ మూవీ గ్రాండ్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌ను సూచిస్తుంది. నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ సినిమాని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, జ్ఞాన శేఖర్ బాబా సినిమాటోగ్రఫీని హ్యాండిల్ చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, శీతల్ శర్మ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: నీరజ కోన.

కమిటీ కుర్రోళ్లు అందర్నీ మెప్పిస్తారు : చిరంజీవి



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఈ సినిమా ఈనెల 9న రిలీజ్ కానుంది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. సినిమా విడుదల నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరోలు వరుణ్ తేజ్, సాయి దుర్గ తేజ్, అడివి శేష్, దర్శకుడు వెంకీ అట్లూరి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు.

వీడియో సందేశంలో చిరంజీవి మాట్లాడుతూ,'ఇప్పటికే నేను ఈ చిత్రాన్ని చూశాను. చాలా బాగుంది. మా నిహారిక మల్టీటాలెంట్. మంచి చిత్రాలు నిర్మిస్తూ తన అభిరుచిని చాటుకుంటోంది. ఈ చిత్రం గోదావరి చుట్టు పక్కల ప్రాంతాల్లో జరుగుతుంది. యదు వంశీకి ఇది మొదటి చిత్రం. అందరూ కొత్త వాళ్లు నటించారు. మంచి విజువల్స్ ఉంటాయి. అనుదీప్ సంగీతం బాగుంది. ఈ చిత్రం ప్రేక్షకుల్ని అలరిస్తుంది' అని తెలిపారు.

'ఇందులో ఎన్నో ఎమోషన్స్ ఉంటాయి. ఎండింగ్ మాత్రం ప్రముఖ నాయకుడ్ని చూసిన ఫీలింగ్ కలుగుతుంది' అని నాగబాబు అన్నారు. వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'ఈ చిత్రాన్ని నేను చూశాను. ఇలాంటి చిత్రం చూసి చాలా ఏళ్లు అయింది. ప్రతీ కుర్రాడికి ఈ కథ నచ్చుతుంది' అని చెప్పారు.

'ఈ టైటిల్ విన్నప్పుడే నాకు నా చిన్ననాటి రోజులు గుర్తుకు వచ్చాయి. ట్రైలర్ చూసినప్పుడు నాకు చాలా నచ్చింది. ఈ చిత్రం పెద్ద సక్సెస్ అవ్వాలి' అని సాయి దుర్గ తేజ్ అన్నారు.

అడివి శేష్ మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా నచ్చింది. ఈ చిత్రంలో అన్ని అంశాలను చూపించారు. ఓ జీవితాన్ని చూసినట్టుగా అనిపించింది' అని చెప్పారు. 'కొత్త వాళ్లైనా అందరూ అద్భుతంగా నటించారు. పదిహేను మంది కొత్త ఆర్టిస్టులను నేను ఇస్తున్నాను అనే తృప్తి నాకు కలుగుతోంది. సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది' అని నిహారిక కొణిదెల చెప్పారు.

బోల్డ్ బట్.. స్ట్రాంగ్

కావ్యా థాపర్



'నాకు డైరెక్టర్ పూరి జగన్నాథ్ హీరోయిన్ అవ్వాలని ఉండేది. 'ఇస్మార్ట్ శంకర్'కి ఆడిషన్ ఇచ్చాను. కానీ కుదరలేదు. ఇప్పుడు డబుల్ ఫన్, ఎంటర్‌టైన్‌మెంట్ ఉండే 'డబుల్ ఇస్మార్ట్'లో అవకాశం రావడం మరింత హ్యాపీగా ఉంది. పూరి విజన్ చాలా అద్భుతంగా ఉంటుంది. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను' అని కథానాయిక కావ్యాథాపర్ చెప్పారు. రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబోలో రాబోతున్న మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్'. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ కావ్యా థాపర్ మీడియాతో ముచ్చటించింది. 'రామ్, సంజయ్ దత్ లాంటి బిగ్ స్టార్ కాస్ట్ ఉన్న ఈ సినిమాలో నేనూ పార్ట్ కావడం చాలా హ్యాపీగా ఉంది. ఇందులో నా క్యారెక్టర్ చాలా బోల్డ్ అండ్ స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఏదైనా సొంతగా నేర్చుకునే అమ్మాయి. చాలా స్మార్ట్. అదే సమయంలో తనలో ఇన్నోసెన్స్ కూడా ఉంటుంది. ఇందులో నాకు ఫైట్ సీన్స్ కూడా ఉన్నాయి. రామ్‌తో డ్యాన్స్ చేయడం బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. తను చాలా ప్యాషనేట్ యాక్టర్. ఛార్మి నన్ను చాలా కేరింగ్‌గా చూసుకున్నారు. ఇస్మార్ట్ శంకర్ పెద్ద హిట్ అయ్యింది. డబుల్ ఇస్మార్ట్ డబుల్ బ్లాక్ బస్టర్ అవుతుంది. ప్రస్తుతం గోపీచంద్‌తో 'విశ్వం' సినిమా చేస్తున్నాను.



ఉగ్ర వీర వినేశ్!

- ఫైనల్లో భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్
- భారత్‌కు కనీసం సిల్వర్ మెడల్ ఖాయం
- ఒలింపిక్ చాంప్‌పై సంచలన విజయం
- ఫైనల్లో అడుగుపెట్టిన బల్లెం వీరుడు నీరజ్
- పారిస్ 2024 ఒలింపిక్స్

ఉగ్ర వినేశ్ ఫోగట్. భారత స్టార్ మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ సంచలనం సృష్టించింది. రికార్డు స్థాయిలో వరుసగా మూడోసారి ఒలింపిక్స్‌లో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్.. రికార్డులను బద్దలుకొట్టే ప్రదర్శనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఒలింపిక్ డిఫెండింగ్ చాంపియన్ యు సుసాకిని చిత్తు చేసిన వినేశ్ ఫోగట్.. ఒక్సాన లివాచ్ (ఉక్రెయిన్), లోపేజ్ (క్యూబా)లను సైతం మట్టికరిపించి ఫైనల్లోకి ప్రవేశించింది.

వినేశ్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు కనీసం రజత పతకం ఖాయం చేసింది. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగం ఫైనల్‌కు చేరుకున్న వినేశ్ ఫోగట్ పసిడి పతకమే లక్ష్యంగా దంగల్ చేయనుంది. బిజెపి మాజీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ ఆగడాలపై స్వదేశంలో వినేశ్ ఫోగట్ అలుపెరుగని పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అణిచివేయగా.. ఇప్పుడు ఆ వినేశ్ ఫోగటే పారిస్‌లో పంజా విసిరి దేశం గర్వపడేలా చేస్తోంది.

నవతెలంగాణ-పారిస్

యు సుసాకి (25) జపాన్ రెజ్లింగ్ దిగ్గజం. అంతర్జాతీయ కెరీర్‌లో (82-0) మంగళవారం వరకు ఓటమి ఎరుగని ఘన చరిత్ర ఆమె సొంతం. టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి పతకం, నాలుగు సార్లు ప్రపంచ చాంపియన్ కిరీటం ఆమె సొంతం. టోక్యో ఒలింపిక్స్‌లో ప్రత్యర్థికి కనీసం ఒక్క పాయింట్ కూడా కోల్పోకుండా పసిడి విజయం సాధించిన యు సుసాకి.. పారిస్ ఒలింపిక్స్‌లోనూ పసిడి ఫేవరేట్‌గా బరిలోకి దిగింది. మహిళల 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగం ప్రీ క్వార్టర్‌ఫైనల్లో భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌తో బౌట్‌లోనూ సుసాకినే ఫేవరేట్. మ్యాచ్‌కు ముందు అంచనాలను తగినట్టుగానే బౌట్ మరో ఏడు క్షణాల్లో ముగుస్తుందనే వరకు సుసాకి ఆధిక్యం నిలుపుకుంది. ప్రథమార్థంలో ఎదురుదాడి చేయలేక, ద్వితీయార్థంలోనూ అదే రీతిలో నిలిచి వినేశ్ ఫోగట్ రెండు పాయింట్లు కోల్పోయింది. జపాన్ రెజ్లర్ గెలుపు ఖాయమైందని అనుకున్న క్షణాల వ్యవధిలోనే వినేశ్ ఫోగట్ బౌట్ గతిని మార్చివేసింది. అప్పటివరకు ఎదురుదాడి చేయకుండా ఓపిగ్గా ఎదురుచూసిన వినేశ్ ఫోగట్.. సుసాకిని తలకిందులుగా చేసి మ్యాట్‌పై పడేసింది. ఏడు క్షణాల పాటు సుసాకిని కదలకుండా అదిమిపట్టేసింది. ఇటు భారత శిబిరం.. అటు జపాన్ శిబిరం సహా ప్రపంచ రెజ్లింగ్ అభిమానులు సైతం ఏమాత్రం ఊహించని ప్రదర్శన వినేశ్ ఫోగట్ చేసింది. యు సుసాకిని చిత్తు చేసి 3-2తో అద్వితీయ విజయం నమోదు చేసింది. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగం క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. యు సుసాకి ప్రథమార్థంలో, ద్వితీయార్థంలో ఒక్కో పాయింట్ సాధించింది. వినేశ్ ఫోగట్ బౌట్ ఆఖరు క్షణాల్లో మూడు పాయింట్లు ఖాతాలో వేసుకుంది. వినేశ్ ఫోగట్ టేక్‌డౌన్‌ను సుసాకి సవాల్ చేసింది. కానీ రిఫరీలు వినేశ్ ఫోగట్‌కు రెండు పాయింట్లకు తోడు అదనంగా మరో పాయింట్‌ను అవార్డు చేశారు. ఇక సుసాకిని వినేశ్ ఫోగట్ టేక్‌డౌన్ చేయటంతో కోచ్ ఆల్కోస్ పారిస్ నుంచి న్యూఢిల్లీకి వినపడేలా కేకలు వేశారు. అద్భుత విజయం అనంతరం కోచ్ ఆల్కోస్‌ను హత్తుకుని వినేశ్ ఫోగట్ ఆనందం పంచుకుంది.

ఫైనల్లో అడుగు : సెమీఫైనల్లో వినేశ్ ఫోగట్ ఏకపక్ష విజయం సాధించింది. క్యూబా రెజ్లర్ గజ్‌మాన్ లోపేజ్‌పై 5-0తో ఘన విజయం సాధించింది. మ్యాట్‌పై తిరుగులేని సత్తా చాటిన వినేశ్ ఫోగట్.. పాన్ అమెరికా చాంపియన్ లోపేజ్‌ను చిత్తు చేసింది. బుధవారం జరిగే పసిడి పోరుకు చేరుకుంది. అంతకముందు, కీలక క్వార్టర్‌ఫైనల్లోనూ వినేశ్ ఫోగట్ అదర గొట్టింది. ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానా లివాచ్‌పై 7-5తో మెరుపు విజయం నమోదు చేసింది. ప్రథమార్థంలో 2-0తో ఆధిక్యంలో నిలిచిన వినేశ్ ఫోగట్‌కు సెకండ్ హాఫ్‌లో ఒక్సానా నుంచి గట్టి ప్రతిఘటన ఎదురైంది. ద్వితీయార్థంలో వినేశ్ ఫోగట్ 2, 1, 2 చొప్పున పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. ఒక్సానా సైతం 2, 1, 1, 1 పాయింట్లతో రేసులోకి వచ్చినా రెండు పాయింట్ల తేడాతో వినేశ్ విజయం సాధించింది.

'ఈరోజు వరుసగా మూడు మెగా మ్యాచుల్లో విజయం సాధించిన వినేశ్ ఫోగట్ భారత సింహం. నాలుగుసార్లు వరల్డ్ చాంపియన్, డిఫెండింగ్ ఒలింపిక్ చాంపియన్‌ను, ఆ తర్వాత మాజీ వరల్డ్ చాంపియన్‌ను ఓడించింది. కానీ ఇక్కడ ఓ విషయం చెప్పదలచుకున్నాను. ఈ అమ్మాయి (వినేశ్)ని స్వదేశంలో అణిచివేశారు, హింసించారు. సొంతదేశంలో వీధుల్లోకి తీసుకురాబడింది. ఈ అమ్మాయి ప్రపంచాన్ని జయించబోతుంది కానీ.. మన దేశ వ్యవస్థ ముందు మాత్రం ఆమె ఓడిపోయింది'

- బజరంగ్ పూనియా, టోక్యో ఒలింపిక్స్ మెడలిస్ట్

ఫైనల్లోకి నీరజ్ చోప్రా : ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత సూపర్‌స్టార్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా పతక రేసు మొదలెట్టాడు. మంగళవారం పురుషుల జావెలిన్ త్రో అర్హత రౌండ్‌లో నీరజ్ చోప్రా బల్లెం అందుకున్నాడు. గ్రూప్-బిలో నిలిచిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే బల్లెంను 89.34 మీటర్ల దూరం విసిరాడు. ఈ సీజన్‌లో నీరజ్ చోప్రా అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మరో రెండు అవకాశాలను నీరజ్ చోప్రా వినియోగించుకోలేదు. గ్రూప్-ఏలో నిలిచిన కిశోర్ కుమార్ ఝా ఫైనల్స్‌కు అర్హత సాధించలేదు. తొలి ప్రయత్నంలో 80.73 మీటర్లు, మూడో ప్రయత్నంలో 80.21 మీటర్లు మాత్రమే బల్లెంను విసిరాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ అయ్యాడు. పసిడి రేసులో నీరజ్ చోప్రా పోటీదారులు జులియన్ వెబర్ (జర్మనీ) 87.76 మీటర్లు, పీటర్స్ అండర్సన్ (గ్రెనెడా) 88.63 మీటర్లు, అర్షద్ నదీమ్ (పాకిస్థాన్) 86.59 మీటర్లు ఫైనల్స్‌కు అర్హత సాధించారు. మెన్స్ జావెలిన్ త్రో ఫైనల్స్ గురువారం జరగనుంది.

ఆటలు



సమం చేస్తారా?

- 1-1పై టీమ్ ఇండియా గురి
- సిరీస్ విజయంపై లంకేయుల కన్ను
- భారత్, శ్రీలంక మూడో వన్డే నేడు
- మధ్యాహ్నం 2.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో..

భారత్, శ్రీలంక వన్డే సిరీస్. ఆఖరు మ్యాచ్ సమీకరణం ఎవరూ ఊహించనిది. ఆతిథ్య శ్రీలంక సిరీస్ విజయంపై కన్నేయగా.. టీమ్ ఇండియా మాత్రం సిరీస్ సమం చేయాలనే తపనతో కనిపిస్తుంది. స్పిన్ స్వర్గధామ పిచ్‌పై భారత్‌ను ఇరకాటంలో పడేసిన లంకేయులు అరుదైన వన్డే సిరీస్ విజయం ఆశిస్తున్నారు. భారత్, శ్రీలంక మూడో వన్డే సమరం నేడు.

నవతెలంగాణ-కొలంబో

రోహిత్ శర్మ, గౌతం గంభీర్ తొలి పరీక్షలోనే కఠిన సవాల్‌కు సిద్ధమయ్యారు. శ్రీలంకతో వన్డే సిరీస్‌లో 0-1తో వెనుకంజలో నిలిచిన భారత్.. సిరీస్ సమం చేసేందుకు ఆఖరు వన్డేలో బరిలోకి దిగుతోంది. నేడు సైతం లంకేయుల మాయజాలానికి విలవిల్లాడితే టీమ్ ఇండియా సుదీర్ఘ విరామం తర్వాత శ్రీలంకకు వన్డే సిరీస్‌ను కోల్పోనుంది. మహిళల జట్టు భారత్‌పై విజయంతో ఆసియా కప్‌ను సొంతం చేసుకోగా.. అసలంక సేన సైతం వన్డే సిరీస్ విజయంతో స్వదేశంలో సంబురాలకు తెరలేపాలని ఎదురుచూస్తున్నాడు.

కోహ్లి రాణించేనా? : విరాట్ కోహ్లి పేలవ ఫామ్ భారత్‌కు ఆందోళనగా మారింది. గత 15 ఇన్నింగ్స్‌ల్లో (అన్ని ఫార్మాట్లలో) కోహ్లి కేవలం ఒకే ఒక్క అర్థ సెంచరీ సాధించాడు. విరాట్ కోహ్లి ఫామ్ కోల్పోయినట్టు కనిపించటం లేదు. క్రీజులో మంచి టచ్‌తో పరుగులు సాధిస్తున్నాడు. కానీ ఇన్నింగ్స్ నిర్మించేలోపే వికెట్ కోల్పోతున్నాడు. టీ20 వరల్డ్‌కప్, ఇప్పుడు శ్రీలంక టూర్.. ఓ మెగా ఇన్నింగ్స్ బాకీ పడిన విరాట్ కోహ్లి నేడు కీలక మ్యాచ్‌లో పరుగుల వరద పారిస్తాడని జట్టు మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. టాప్ ఆర్డర్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ ధనాధన్ ఇన్నింగ్స్‌లతో కదం తొక్కుతున్నాడు. యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలవాల్సిన అవసరం ఉంది. గిల్, రోహిత్‌లకు విరాట్ తోడైతే.. నేడు మూడో వన్డేలో టీమ్ ఇండియా ఉప్పెనను కాచుకోవటం శ్రీలంకకు కష్టసాధ్యమే. మిడిల్ ఆర్డర్‌లో గౌతం గంభీర్ విశ్వాసం పొందిన శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ అంచనాలను అందుకోవటం లేదు. నాణ్యమైన బ్యాటర్లు ఇద్దరూ తేలిపోవటంతో స్వల్ప లక్ష్యాలను సైతం టీమ్ ఇండియా ఛేదించటంలో విఫలమైంది. ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, శివం దూబె మరింత క్రియాశీల పాత్ర పోషించేందుకు ఎదురుచూస్తున్నారు. స్పిన్ పిచ్‌పై చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ నుంచి జట్టు మరింత మాయజాలం ఆశిస్తోంది. లంకేయులపై నిప్పులు చెరిగే మహ్మద్ సిరాజ్.. అర్షదీప్ సింగ్‌తో కలిసి ఆఖరు మ్యాచ్‌లోనైనా మెప్పిస్తాడేమో చూడాలి.

శ్రీలంక ఉత్సాహం : ఆతిథ్య శ్రీలంక రెట్టించిన ఉత్సాహంతో కనిపిస్తోంది. బలమైన భారత్‌ను ఓ మ్యాచ్‌లో గెలుపు వాకిట నిలువరించి, మరో మ్యాచ్‌లో ఓడించిన లంకేయులు నేడు అదే స్ఫూర్తితో మరో గెలుపుపై కన్నేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

వైద్యసౌకర్యాల కుదింపు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

- కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల దేశవ్యాప్త మహా ధర్నాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యసౌకర్యాల కుదించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య సౌకర్యాల్లో కోత విధించడాన్ని నిరసిస్తున్న దేశవ్యాప్తంగా ధర్నా నిర్వహించారు. రైల్వే డిఫెన్స్, పోస్టల్, బీఎస్ఎన్ఎల్, పారామిలిటరీ తదితర పెన్షనర్ల నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ (ఎన్సీసీపీఏ) నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) అదనపు డైరెక్టర్ (ఏడీ) కార్యాలయాల ఎదుట మంగళవారం భారీ ధర్నాలు నిర్వహించి ప్రధాన మంత్రి తదితరులకు వినతి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ బేగంపేటలో వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్న ధర్నాలో ఎన్సీసీపీఏ డిప్యూటీ సెక్రెటరీ జనరల్ పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందించాలనీ, అదనపు మొత్తాలను డిమాండ్ చేసే విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీజీహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్లను పబ్లిక్ ప్రయివేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిపై ప్రయివేటీకరణ ప్రతిపాదనను విరమించుకోవాలని టాప్రా నాయకులు ఎస్.సోమయ్య విజ్ఞప్తి చేశారు. సీజీహెచ్ఎస్‌కు ఉద్యోగులు ప్రతి నెలా తమ జీతంలో చందా చెల్లిస్తున్నారనీ, రిటైరైన తర్వాత కూడా 120 నెలల సబ్స్క్రిప్షన్ చెల్లించారనీ, కానీ ఇప్పుడు ఆయుష్మాన్ భారత్‌తో లింక్ చేసి వైద్య సౌకర్యాలను కుదించాలనే నిర్ణయాన్ని రద్దు చేయాలని సీసీజీజీఓఓ జాతీయ చైర్మెన్ వి.కృష్ణ మోహన్ కోరారు. రైల్వే ఆస్పత్రుల్లో, సీజీహెచ్ఎస్‌లో నిపుణులైన వైద్యులను, పారామెడికల్, ఇతర సిబ్బందిని వెంటనే నియమించాలని ఏఐఆర్ఆర్ఎఫ్ అధ్యక్షులు స్వామి కోరారు. దేశవ్యాప్తంగా వేలాదిమందితో జరిగిన ధర్నాల్లో నాయకులు న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించనట్టైతే దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేస్తామనీ, ఐక్య ఉద్యమాలతో కలిసికట్టుగా పోరాడి సమస్యలను పరిష్కరిం చుకుందామని పిలుపునిచ్చారు. ఈ మహాధర్నాలో సీనియర్ నాయకులు ఎంఎస్ రెడ్డి, ప్రభాకర్ నాయర్, బీజేఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడూ రేపు ఊరూరా రచ్చబండ

- స్థానిక, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నద్ధంపై చర్చించాం : డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రుణమాఫీ రానివారికి న్యాయం జరిగేలా, రైతుల సమస్యలకు పరిష్కారం చూపే దిశగా బుధ, గురు వారాల్లో రాష్ట్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై ప్రధానంగా ఫోకస్ పెట్టబోతున్నట్టు తెలిపారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. బీజేపీ సీనియర్ నేత సుష్మాస్వరాజ్ వర్ధంతి నిర్వహించారు. అనంతరం వివరాలను మీడియాకు వెంకటేశ్వర్లు వివరించారు. రూ.2 లక్షల రుణమాఫీని అర్హులందరికీ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. కిసాన్‌మోర్చా హెల్ప్‌లైన్‌కు వేలాది బాధితులు ఫోన్లు చేస్తున్నారని తెలిపారు. రచ్చబండ కార్యక్రమాల అనంతరం రైతుల సమస్యల పరిష్కారం కోసం, రైతులకిచ్చిన ఏడు ప్రధాన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రశ్నించేలా, గోసపడుతున్న రైతులకు న్యాయం జరిగేలా సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం అయ్యేలా కార్యాచరణను రూపొందించుకుని ముందుకెళ్తామన్నారు. ఆగస్టు 15న హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

స్వస్థలాల్లోనే ఉపాధి

- వలసలపై అనాసక్తత మెజారిటీ యువత మనోగతం



న్యూఢిల్లీ : ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు వలస పోవడాన్ని గ్రామీణ యువత ఇష్టపడడం లేదు. తమ స్వస్థలాలకు సమీపంలోనే పనిని వెతుక్కోవాలని ఎక్కువ మంది భావిస్తున్నారు. యువకుల్లో 60 శాతం మంది, యువతుల్లో 70 శాతం మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని ఓ నివేదిక తెలిపింది. మెరుగైన అవకాశాల కోసం ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలను వదిలేయాలని 70-85 శాతం యువకులు కోరుకుంటున్నారు. వీరిలో ఎక్కువ మంది సొంత వ్యాపారాలు ప్రారంభించడంపై ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే యువతులు మాత్రం ఇందుకు భిన్నంగా ఆలోచిస్తున్నారని, ప్రభుత్వోద్యోగాలు సంపాదించి మంచి జీతం పొందాలని అనుకుంటున్నారని సోమవారం విడుదలైన 'స్టేట్ ఆఫ్ రూరల్ యూత్ ఎంప్లాయిమెంట్ రిపోర్ట్' తెలిపింది. యువతులు ఎక్కువగా ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాలని భావిస్తున్నారని, గుమస్తా ఉద్యోగాలు కోరుకుంటున్న వారు రెండో స్థానంలో ఉన్నారని ఆ నివేదిక వివరించింది. అమ్మకాలు, మార్కెటింగ్ ఉద్యోగాలపై వారు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఉద్యోగాలు చేయాలని అనుకునే యువకులు ఎక్కువగా టీచింగ్, అకౌంటింగ్, క్లరికల్ వృత్తులపై ఆసక్తి కనబరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ తరహా ఉద్యోగాలకు మంచి డిమాండ్ ఉంటోందని వారు చెబుతున్నారు. డెవలప్‌మెంట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (డీఐయూ) సంస్థ 21 రాష్ట్రాల్లో ఈ సర్వేను నిర్వహించింది. 26-35 సంవత్సరాల మధ్య వయసున్న యువకుల్లో 85 శాతం మంది ఉద్యోగాలు చేస్తున్నారని, సుమారు 10 శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారని సర్వే తెలిపింది. దీనికి భిన్నంగా యువతుల్లో కేవలం 40 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు చేస్తున్నారు. వేరే వృత్తిని చేపట్టాలని భావించే యువత ఆర్థిక మద్దతు పొందడంలో ఇబ్బందులు పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో అవకాశాలు పరిమితంగానే ఉన్నాయని సుమారు మూడో వంతు మంది చెప్పారు.

ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వండి

- లేకుంటే ఆందోళనలు తప్పవు
- యాజమాన్యానికి 327 యూనియన్ హెచ్చరిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లకు తక్షణం ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-327 డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం సెక్రటరీ జనరల్ ఇ శ్రీధర్ టీజీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీలకు లేఖలు రాసారు. వాటి కాపీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ట్రాన్స్‌కో జేఎమ్‌డీ శ్రీనివాస్‌కు పంపారు. ఆర్టిజన్లకు పదోన్నతుల అంశంపై మూడేండ్లుగా ముఖాముఖి కలిసినప్పుడు ఇస్తామని అధికారులు హామీ ఇస్తున్నారనీ, కానీ నేటికీ ఆ సమస్య అలాగే పెండింగ్‌లో ఉన్నదని గుర్తుచేశారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు విద్యుత్‌సంస్థల యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల ఆర్టిజన్లు సుదీర్ఘకాలంగా ప్రమోషన్లు కోల్పోయి, సాధారణ బదిలీలకూ నోచుకోలేదని తెలిపారు. ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకపోవడంతో ఆందోళనలు తప్పట్లేదనీ, భవిష్యత్ పోరాటాలకు విద్యుత్ సంస్థల యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టం ప్రకారం సమస్యల్ని పరిష్కరించి, శాంతియుత వాతావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

గృహలక్ష్మి పథకానికి 'ఊపిరి'



- మార్గదర్శకాల రూపకల్పనలో అధికారులు
- త్వరలో సీఎంకు నివేదిక
- ఆమోదం లభిస్తే అమలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పులను మళ్లీ తామూ చేయకూడదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. విధానాల రూపకల్పనలో తప్పులు, పొరపాట్లు లేకుండా ముందుకుపోవాలని నిర్ణయించినట్టు సమాచారం. నీళ్ళు, నిధుల విషయంలో అవే వ్యూహాలను అనుసరిస్తున్న రేవంత్ సర్కారు తాజాగా ఇండ్ల విషయంలోనూ అదే బాటలో వెళ్లాలని అనుకుంటున్నది. అందుకే, ప్రతి అడుగూ ఆచితూచి వేయాలనే యోచనలో ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు సొంత గూడు కోసం చేపట్టిన గృహలక్ష్మి పథకానికి కొత్త నిబంధనలు రూపొందించడం ద్వారా ఊపిరి పోయాలని భావిస్తున్నది. పథకాన్ని అమలు చేసేందుకు కలెక్టర్లకే అధికారాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. లబ్దిదారుల ఎంపికను కలెక్టర్ల స్వేచ్ఛకే వదిలేసి, తప్పొప్పులకు వాళ్లనే బాధ్యులను చేసేదిశగా కొత్త విధాన రూపకల్పనకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ పనిలో పడింది. ఈమేరకు ప్రత్యేకంగా ఒక నూతన విధానాన్ని తయారుచేసి సీఎం రేవంత్‌తోపాటు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి పంపనున్నారు.

ప్రాంతాల జనాభా ఆధారంగా గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపికను కలెక్టర్లు చేసేలా నిబంధనలు రూపొందించేందుకు కసరత్తు చేపట్టినట్టు తెలిసింది. సాధారణంగా ప్రభుత్వానికి సంబంధించిన ఏ గృహ నిర్మాణ పథకంలోనైనా ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం కోటా కల్పించడం సహజమని ఆ శాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. అయితే, ఈ పథకంలో మాత్రం కొత్త విధానానికి శ్రీకారం చుట్టాలని అధికారులు భావిస్తున్నట్టు తెలిసింది. జనాభా ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేయాలనే నిబంధనలు అమల్లోకి తెచ్చే ప్రయత్నాలు సాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80 శాతానికి పైగా గిరిజనులే నివసిస్తారు. అందుచేత, అక్కడ 1/70 చట్టం అమలులో ఉంటుంది. గిరిజనేతరుల చేతుల్లో భూమి ఉండేందుకు ఆస్కారం ఉండదు. ఒక వేళ ఉన్నా... 1960కి పూర్వం ఉన్న వారికే సొంత స్థలం కలిగి ఉండే అవకాశముంది. ఈ నేపథ్యంలో అక్కడ గిరిజనేతురులకు వారి జనాభా ఆధారంగా ఇండ్లు ఇవ్వడం కుదరదు. అలాగే హైదరాబాద్‌లోని పాతబస్తీతో ఇతర ప్రాంతాల్లో అధికంగా ముస్లీంమైనార్టీలు ఉంటారు. ఇక్కడ ముస్లీమేతర పేదలు సొంత స్థలం కల్గి ఉండేందుకు సాధారణంగా అవకాశం ఉండదు. రాష్ట్రంలోని ఇతర పట్టణ ప్రాంతాల్లో దళితులు సొంత స్థలం కల్గి ఉండే పరిస్థితి కూడా చాలా తక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తరహా పరిస్థితులను స్థానిక కలెక్టర్లు సముతుల్యం చేసి లబ్దిదారులను ఎంపికచేసేలా నిబంధనలు రూపొందించాలని అనుకుంటున్నట్టు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించే ఇండ్లలో జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అయితే, ఎక్కడ ఎంత ఇచ్చామో... ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో కలెక్టర్లు, లబ్దిదారులను ఎంపిక చేసిన అనంతరం ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించాల్సిన అవసరం ఉంటుందని గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులు అంటున్నారు.

ఈ 'గృహలక్ష్మి' పథకానికి అర్హత సాధించాలంటే వారికి ఎంత స్థలం ఇవ్వాలనే విషయంపై అధికారులు స్పష్టతకు రానట్టు తెలిసింది. గ్రామాల్లో ఎంత స్థలముంటే ఎంపిక చేయాలి ? పట్టణాల్లో ఎంత జాగా కావాలన్న దానిపై ఇతమిద్ధంగా ఒక నిర్ణయానికి రాలేదని సమాచారం.

డబుల్ బెడ్ రూం ఇండ్లను 125 గజాల్లో నిర్మించామనీ, దీనికి ఎంత భూమి అవసరమన్న దానిపై ముఖ్యమంత్రి, గృహ నిర్మాణ శాఖ మంత్రి, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శులు నిర్ధారిస్తారని తెలిసింది. పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలకు కనీసం 125 గజాల స్థలం ఉండే అవకాశం ఉంటుందా ? అనే అంశంపై అధికారులు సమాలోచనలు చేస్తున్నారు. చివరకు ప్రభుత్వ విధాన నిర్ణయమే కీలకం కానుంది. ఈ విధానానికి సీఎం, రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపితే, ఆనక అమలు వేగంగా జరుగుతుందని గృహనిర్మాణ శాఖ అధికారులు చెబుతున్నారు.

హరితనిధి లక్ష్యం నెరవేరాల్సింది

- అవసరమైతే సవరణలు చేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించండి : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హరితనిధి లక్ష్యం నెరవేరడానికి అవసరమైతే సవరణలు చేపట్టి, కచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, హరితనిధి రాష్ట్రస్థాయి కమిటీ చైర్మెన్ కొండా సురేఖ అటవీశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో హరితనిధి పురోగతిపై ఆమె సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సీఎం సెక్రెటరీ, తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎమ్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ (హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్ (కంపా) సువర్ణ, డిప్యూటీ సెక్రెటరీ శ్రీలక్ష్మి, డీసీఎఫ్ అపర్ణ, పలువురు డీఎఫ్ఓలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పచ్చదనం పెంపుదల ఉద్దేశించిన హరితనిధిని పారదర్శకతతో, జవాబుదారీతనంతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఆయా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో పాటు వివిధ వర్గాల నుంచి



హరితనిధి నిమిత్తం సమీకరించిన విరాళాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హరితనిధి ద్వారా చేపట్టిన పనుల వివరాలను ఆరా తీశారు. సివిల్ పనుల ద్వారా హరితనిధికి ఎంత మొత్తాన్ని సమీకరించాలో టెండర్ల మార్గదర్శకాల్లో ఖరారు చేయాలని ఆదేశించారు. హరితనిధిని అటవీశాఖ బలోపేతానికి వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. హరితనిధి కింద సేకరించిన మొత్తం, హరితనిధి ద్వారా చేపట్టిన ప్రాజెక్టుల వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను హరితనిధులతో మొత్తం మూడు దశల్లో 25 ప్రాజెక్టులను చేపట్టగా, 23 ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ. 26.63 కోట్లు ఖర్చు చేసినట్టు అధికారులు మంత్రికి వివరించారు. పలు ఫారెస్ట్ సర్కిళ్లలో హరితనిధులతో చేపట్టిన పనుల వివరాలను చెప్పారు. నర్సరీల ఏర్పాటు, అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటు, నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణ, శిక్షణ, ప్రణాళికల రూపకల్పన, అమలు, పర్యవేక్షణ తదితర పనులు చేపట్టినట్టు తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి నాల్గవ దశలో హరితనిధి కింద చేపట్టనున్న ఎఫ్‌బీవోల ట్రెయినింగ్, వనదర్శిని, తెలంగాణవ్యాప్తంగా వేర్వేరు జిల్లాల్లో 50 అర్బన్ ఫారెస్ట్ పార్కుల ఏర్పాటు తదితర ప్రతిపాదనలను వివరించారు.

వరంగల్ టూ మేడారం గ్రీన్ కారిడార్(బాక్స్ ఐటమ్)

హరితనిధి నిధులతో వరంగల్, ములుగు డీఎఫ్ఓల అధికార పరిధిలో వరంగల్ నగరం నుంచి మేడారం వరకు మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్, మీడియన్ ప్లాంటేషన్‌ను రూ. 6.63 కోట్లతో, వరంగల్, హన్మకొండ డీఎఫ్ఓల అధికార పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్, మీడియన్ ప్లాంటేషన్‌ను రూ. 5.6 కోట్లతో చేపట్టేందుకు స్టేట్ లెవల్ కమిటీ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో గ్రామపంచాయతీ, నీటిపారుదల శాఖ భూముల్లో నాటిని మొక్కల సంరక్షణకు రూ. 7.18 కోట్ల రూపాయలను ప్రభుత్వ విడుదల చేసింది.

మోడల్ స్కూల్ టీచర్లకు 317 జీవో అమలు

- హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 317 జీవో అమలు చేసేందుకు హైకోర్టు పచ్చజెండా ఊపింది. దీంతో మోడల్ స్కూళ్లలోని ప్రిన్సిపాళ్లు, పీజీటీ, టీజీటీలకు 317 జీవో అమలు కానుంది. ఆ జీవోను అమలుకు సంబంధించి 2022, ఆగస్టు 29న విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ ఇద్దరు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. ఆ జీవోను అమలు చేయొద్దని కోర్టును కోరారు. కోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఇంతకాలం మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టలేదు. ఇరుపక్షాల వాదనలు కోర్టు విన్నది. కోర్టును ఆశ్రయించిన ఇద్దరు ఉపాధ్యాయులను మినహాయించి మిగిలిన వారికి 317 జీవోను అమలు చేయొచ్చని ఆదేశించింది. దీంతో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పదోన్నతులకు ఉన్న అడ్డంకి తొలగిపోయింది.

త్వరగా కేటాయింపులు పూర్తి చేయాలి : యాకమల్లు

317 జీవో సమస్య తీరిపోయినందున బదిలీల కేసు తీర్పు వచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని టీఎంఎస్టీఏ రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు కోరారు. 317 జీవోకు అనుగుణంగా కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తున్నాం : జగదీశ్

కోర్టు ఉత్తర్వులను స్వాగతిస్తున్నామని పీఎంటీఏటీజీ రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీశ్ తెలిపారు. 317 జీవో ఉత్తర్వులను అమలు చేయాలనీ, పదోన్నతులను చేపట్టాలని కోరారు. బదిలీలకు సంబంధించిన కోర్టు ఉత్తర్వులు వెలువడగానే ఆ ప్రక్రియను చేపట్టాలని సూచించారు.

వ్యవసాయశాఖలో నియామక నిర్లక్ష్యం

పదేండ్లుగా పట్టింపులేని సర్కారు

- రేవంత్ సర్కారుపై గంపెడాశలు
- రాష్ట్ర వ్యాప్తంగా 917 ఖాళీలు
- కొత్త డివిజన్లు, మండలాల్లో ఇన్‌చార్జిలే దిక్కు
- ఐదేండ్లుగా కదలని పదోన్నతుల ప్రక్రియ పూర్తయితే మరో 539 పోస్టులకు ఛాన్స్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయాన్ని పాలకులు దండుగగా మార్చారనీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే వ్యవసాయం పండుగ అవుతుందంటూ నేతలు చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ శాఖను గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. ఆ శాఖలోని ఖాళీ పోస్టుల భర్తీపై కేసీఆర్ సర్కారు తీవ్ర నిర్లక్ష్యం చేసింది. రైతులకు సలహాలు, విత్తన సరఫరా, ఎరువుల పంపిణీ, సబ్సిడీలు, పంటల లెక్కింపు, దెబ్బతిన్న పంటలను అంచనా వేయడం, పంటలకు సోకే వ్యాధులు ఇలా ఎన్నో రకాల విధులను ఉద్యోగులు నిర్వహించాల్సి ఉంటుంది. వాటిని నిర్వహించాల్సిన ఉద్యోగులను నియమించకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పని ఒత్తిడి, పని భారం ఎక్కువైందని సిబ్బంది వాపోతున్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం కొత్త డివిజన్లు, మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. అందులోనూ ఇతర శాఖల ఉద్యోగులతోపాటు వ్యవసాయ సంబంధిత ఉద్యోగులను నియమించడంలో అలసత్వం కొనసాగింది. ఉన్న ఉద్యోగులకు పదోన్నతులు కూడా ఇవ్వలేదు. ఈ క్రమంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యోగులు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ ప్రభుత్వమైనా కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టడంతోపాటు తమకు పని ఒత్తిడి తగ్గించడం ద్వారా రైతులకు మరిన్ని సేవలందించే అవకాశం ఉంటుందని ఉద్యోగులు చెబుతున్నారు. సరైన సమయంలో పదోన్నతులు కల్పించడం ద్వారా మెరుగైన సేవలను అందిస్తామని చెబుతున్నారు.

సాగు పెరిగింది...భారమూ పెరిగింది

రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగినా అందుకు తగ్గట్టుగా పోస్టుల భర్తీ చేపట్టకపోవడంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 917 ఖాళీలున్నాయి. పదోన్నతుల ప్రక్రియ పూర్తయితే మరో 539 పోస్టులు పెంచుకునే అవకాశం ఉంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పదోన్నతుల దస్త్రం ముందుకు కదల్లేదనీ, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆ ప్రక్రియను పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.

వాస్తవానికి వ్యవసాయ అనుబంధ శాఖలైన మార్కెటింగ్, ఉద్యాన, సహకార, పశుసంవర్ధక శాఖల్లో పదోన్నతుల ప్రక్రియ మూడేండ్ల క్రితమే పూర్తైంది. వ్యవసాయ శాఖలో మాత్రం ఈ ప్రక్రియ అటకెక్కింది. కేవలం పది రోజుల్లో పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేస్తామనీ, కొత్త పోస్టులు మంజూరు చేస్తామని 2021లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. కనీసం సీనియారిటీ జాబితా కూడా తయారు చేయలేదు. రెండేండ్ల సర్వీసు నిండిన వారంతా ప్రమోషన్లకు అర్హులైనప్పటికీ.. ఐదేండ్లుగా ఎక్కడి వారక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు.

పదోన్నతులిలా...


వ్యవసాయ శాఖ ఉద్యోగులకు పదోన్నతులిస్తే 55 మందికి ఏవో నుంచి ఏడీఏగా, 47 మందికి ఏడీఏ నుంచి డీడీఏగా, 13 మందికి డీడీఏ నుంచి జేడీఏగా అవకాశం దక్కనుంది. నిబంధనల ప్రకారం ప్రతి జిల్లాకు డిప్యూటీ డైరెక్టర్ స్థాయి అధికారే డీఏవో (జిల్లా వ్యవసాయశాఖ అధికారి)గా ఉండాలి. కానీ రాష్ట్ర వ్యాప్తంగా 18 జిల్లాలకు ఏడీఏ (డివిజన్) స్థాయి అధికారులే ఇన్‌చార్జి డీఏవోలుగా కొనసాగుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వ్యవసాయ డివిజన్లకు ఏడీఏలను, కొత్తగా ఏర్పాటు చేసిన 128 మండలాలకు ఏవోలను నియమించలేదు. దీంతో అక్కడ కూడా ఇన్‌చార్జిలతోనే నెట్టుకొస్తున్నారు. వ్యవసాయశాఖలో 5,431 మంజూరైన పోస్టులుండగా, 4,514 మంది మాత్రమే పని చేస్తున్నారు.

ఇంకా 917 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయడంతోపాటు కొత్తగా ఏర్పాటైన డివిజన్లు, మండలాలకు అధికారులను నియమిస్తే అదనంగా మరో 539 పోస్టుల భర్తీకి అవకాశం ఉంటుంది. మరోవైపు ఐదో జోన్, ఆరో జోన్, సూపర్ న్యూమరీ పోస్టుల సమస్య కూడా ఉంది. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలనీ, కొత్త పోస్టులు మంజూరు చేయాలని అధికారులు కోరుతున్నారు.

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలను అరికట్టడంపై దృష్టి సారించండి

- ఎస్పీలు, నగర కమిషనర్లను ఆదేశించిన డీజీపీ జితేందర్
- నేరాలపై అర్ధవార్షిక సమీక్ష సమావేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్



రాష్ట్రంలో మాదక ద్రవ్యాల రవాణా, సైబర్ నేరాలు అరికట్టడంపై నిశితంగా దృష్టి సారించాలని అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లను రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఆదేశించారు. మంగళవారం నేరాలపై అర్ధవార్షిక సమీక్షా సమావేశాన్ని తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, అదనపు డీజీలు, ఐజీలు, డిఐజీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ..రాష్ట్రంలో మాదక పదార్థాల రవాణా అరికడుతున్నప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి స్మగ్లింగ్ పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సైబర నేరాలు సైతం విపరీతంగా పెరుగుతున్నాయని ఆయన చెప్పారు. వీటిని నివారించడానికి రాష్ట్ర స్థాయిలో యాంటీ నార్కోటిక్ బ్యూరో, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలను ఏర్పాటు చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. అదేసమయంలో, శాంతిభద్రతలు కూడా అదుపులోనే ఉన్నాయని చెప్పారు. ఇతర నేరాల విషయంలో పోలీసు శాఖ పూర్తిగా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారణ కోసం పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రత్యేకించి మహిళలు, చిన్నపిల్లలకు సంబంధించిన నేరాలపై నిశితంగా దృష్టిని సారించాలనీ, వాటి నివారణలో ఏ మాత్రం నిర్లక్ష్యం పనికిరాదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయనీ, అదే సమయంలో ప్రమాదాలు ఎక్కువ జరిగే హార్డ్ స్పాట్‌లను గుర్తించి నివారణపై మరింత దృష్టిసారించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించడానికి కృషి చేయాలని కోరారు. వివిధ నేరాలు, వాటి తీరుతెన్నుల గురించి రాష్ట్ర సీఐడీ అదనపు డీజీ శిఖాగోయెల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నేరాలను అరికట్టడంలో పోలీసు విభాగాల మధ్య సమన్వయం ఆవశ్యకతను ఆమె విపులంగా వివరించారు. రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు, ఐఎస్ఐ, తదితర ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు, వాటి స్థితిగతుల గురించి రాష్ట్ర ఇంటలిజెన్స్ అదనపు డీజీ బి.శివధర్‌రెడ్డి అధికారులకు వివరించారు. అవి ఎంత నియంత్రణలో ఉన్నా వాటి పట్ల నిరంతరం జాగృతతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ స్పెషల్ పోలీసు అదనపు డీజీ సంజీవ్‌కుమార్ జైన్, రాష్ట్ర పోలీసు వెల్ఫేర్ అదనపు డీజీ అభిలాష బిస్త్, పలువురు ఉన్నతాధికారులు తమ విభాగాలకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు అందజేశారు. దాదాపు 35 నేరాల్లో దోషులకు యావజ్జీ శిక్షను సాధించిన పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను రాష్ట్ర డీజీపీ జితేందర్ ఈ సందర్భంగా సన్మానించి సర్టిఫికెట్లను అందజేశారు.

షాద్ నగర్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఇలాంటి ఘటనలను సహించబోం : డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

షాద్‌నగర్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ఇందిరమ్మ రాజ్యం, ప్రజాప్రభుత్వంలో ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. షాద్‌నగర్ ఘటనపై అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం స్పందించారు. కేసు పూర్వపరాలు తెలుసుకొని బాధ్యులై న అధికారులపై చర్యలు తీసుకోవా లనీ, దళిత కుటుంబానికి అండగా ఉండాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడారు. చెప్పిన వెంటనే స్పందించిన ఆయన సంబం ధిత పోలీసు సిబ్బంది, అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధి కారులను ఆదేశించారు. భట్టి ఆదేశాల మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఒక సీఐ సహా ఆరుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

15 ఏండ్ల నుంచి రూ.5 వేలకే పనిచేస్తున్నాం

- జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించండి
- పీఆర్ కమిషనర్‌ను కోరిన ఉపాధి హామీ అటెండర్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టంలో భాగంగా 15 ఏండ్ల నుంచి రూ.5, 200 వేతనానికే పనిచేస్తున్నామనీ, జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్ఆర్ఈజీఎస్ అటెండర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ దివ్యదేవరాజన్‌కు, హిమాయత్‌నగర్‌లో పంచాయతీరాజ్ కమిషనర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ అటెండర్ల సంఘం అధ్యక్షులు దేవేందర్, నాయకులు షేక్ బీ పాషా మాట్లాడుతూ..ఎంపీడీవో కార్యాలయాల్లో 2010 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 540 మందిమి అటెండర్లుగా పనిచేస్తున్నామని తెలిపారు. కేవలం రూ.5,200 వేతనంతో పది గంటల పాటు పనిచేస్తున్నామని తెలిపారు. తమకు కనీసం వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పనులకు వెళ్లి ఐదారు గంటలు పనిచేస్తే రోజుకు రూ.300 చెల్లిస్తున్నారనీ, తమకు మాత్రం అరకొర వేతనం ఇస్తున్నారని వాపోయారు. ఆ జీతాన్ని కూడా మహిళా సంఘాల ద్వారా తీసుకుంటున్నామని చెప్పారు. కనీస వేతనం ఇచ్చి విధుల్లో మరణిస్తే ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని అధికారులను కోరామన్నారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అధికారులు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

జూలు నాగార్జున గౌడ్ ఆరోగ్యం విషమం

- కేజీకేఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జూలు నాగార్జున గౌడ్ ఆరోగ్యం విషమంగా ఉందనీ, సుప్రజ ఆస్పత్రి యజమాన్యం, సిబ్బంది కృషితో ఆయన ఆరోగ్యం మెరుగవుతోందని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లం కొండ వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం ముకుందపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు దేశగాని వెంకటేశం గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో తాడిచెట్టుపై ఉరేసుకున్నాడని తెలిపారు. ఆయన్ను కాపాడేందుకు నాగార్జున గౌడ్ చెట్టుపైకెక్కుతుండగా వెంకటేశం జారి ఇతనిపై పడడంతో ఇద్దరు కింద పడిపోయారని తెలిపారు. దీంతో నాగార్జున గౌడ్ మెడ నరాలకి బలంగా దెబ్బలు తగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రజా ఆస్పత్రి ఎండీ శిగ విజయ్ కుమార్ గౌడ్, కేజీకేఎస్ ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య తదితరులు ఆయన్ను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగార్జున గౌడ్‌కు ప్రభుత్వం ఆర్థిక సహకారాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

బిజినెస్

విదేశీ విమాన సంస్థలు రూ.10వేల కోట్ల జిఎస్‌టి ఎగవేత..!

- నోటీసులు జారీ చేసిన డిజిజిఐ

న్యూఢిల్లీ : భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న విదేశీ విమానయాన సంస్థలు దాదాపు రూ.10,000 కోట్ల వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) ఎగవేశాయని తెలుస్తోంది. దీనిపై ఆయా సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) నోటీసులు జారీ చేసింది. పది విమాన సంస్థలు పన్ను నోటీసులు అందుకున్నాయి. ఇందులో బ్రిటిష్ ఎయిర్‌వేస్, లుఫ్తాన్సా, ఒమన్ ఎయిర్, ఎమిరేట్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ తదితర సంస్థలున్నాయి. 2017 నుంచి 2024 మార్చి మధ్య కాలంలో భారత్‌లోని కార్యకలాపాలపై ఆయా సంస్థలు పన్నులు చెల్లించలేదని ప్రధాన అరోపణ. పన్ను చెల్లించడంలో ఆయా కంపెనీలు విఫలమైన నేపథ్యంలో డిజిజిఐ నోటీసులు జారీ చేసిందని సమాచారం. భారత్‌లో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, సిబ్బంది వేతనాలు, అద్దెలు చెల్లించాల్సి ఉంటుంది. చట్టపరంగా ఒక సంస్థ నుంచి మరో సంస్థకు చేసే చెల్లింపులు జిఎస్‌టికి లోబడే ఉంటాయని కానీ.. అవి తమకు వర్తించవని విమాన యాన సంస్థల వాదిస్తున్నాయి. డిజిజిఐ నోటీసులు తమను తీవ్ర నిరాశకు గురి చేశాయని ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఎటిఎ) తెలిపింది. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఈ విధానం లేదని తెలిపింది. ఈ సమస్యను వేగంగా పరిష్కరించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది.

బయోడీగ్రేడబుల్ సంస్థలతో డిఆర్‌డిఓ జట్టు

హైదరాబాద్ : ప్రపంచ వ్యాప్తంగా బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ ప్రోత్సాహానికి 40కి పైగా పరిశ్రమలతో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) భాగస్వామ్యం కుదుర్చుకుంది. డిఆర్‌డిఓలోని కె వీరబ్రహ్మం, ఆయన బృందం పిబిఎటి ఆధారిత బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్‌ను అభివృద్ధి చేసి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలతో మార్కెట్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆ సంస్థ తెలిపింది. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గించే దిశగా ఇది కీలక ముందడుగని పేర్కొంది. పెట్రోలియం ఉత్పత్తులు లేదా మొక్కల నూనెల నుంచి సేకరించిన బయోడీగ్రేడబుల్ పాలిమర్ అయిన పిబిఎటిని ఉపయోగించి బయోడీగ్రేడబుల్ ప్యాకేజింగ్ ఉత్పత్తులను అభివృద్ధి చేసినట్లు తెలిపింది.

11 వరకు అమెజాన్ గ్రేట్ ఫ్రీడం ఫెస్టివల్

న్యూఢిల్లీ : అమెజాన్ గ్రేట్ ఫ్రీడం ఫెస్టివల్‌ను ఆగస్టు 6 నుంచి 11 వరకు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ సేల్‌లో డిస్కౌంట్‌తో పాటు అదనంగా బ్యాంకు, కూపన్ ఆఫర్లతో స్మార్ట్ ఫోన్ల ధరలను భారీగా తగ్గించినట్లు పేర్కొంది. ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు యూజర్లు, ఎస్‌బిఐ ఖాతా దారులు ఇఎంఐ పేమెంట్స్ ద్వారా స్మార్ట్‌ఫోన్ బుక్ చేసుకుంటే 10 శాతం డిస్కౌంట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. అమెజాన్ ఫ్రెష్‌లో నిత్యావసర సరుకులపై 50 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని పేర్కొంది.

ఒకేసారి 50వేల ఉద్యోగులకు 10 రోజుల సెలవు

- కిరణ్ జెమ్స్ సంస్థ నిర్ణయం

అహ్మదాబాద్ : ప్రముఖ వజ్రాల తయారీ సంస్థ కిరణ్ జెమ్స్ ఒకేసారి తన 50,000 మంది ఉద్యోగులకు 10 రోజులు సెలవులు ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద వజ్రాల తయారీ సంస్థగా గుర్తింపు పొందిన ఈ సంస్థ ఆగస్టు 17-27వ తేది వరకు సెలవులను ఇచ్చింది. గుజరాత్‌లోని సూరత్ కేంద్రంగా కిరణ్ జెమ్స్ పని చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వజ్రాలకు పడిపోతున్న డిమాండ్ నేపథ్యంలో ఉత్పత్తిని నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. కంపెనీ చరిత్రలో తొలిసారిగా ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని కిరణ్ జెమ్స్ ఛైర్మన్ వల్లభాయ్ లఖానీ తెలిపారు.

అందుబాటులోకి పోకో ఎం6 ప్లస్ 5జి

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ పోకో తన కొత్త తన పోకో ఎం6 ప్లస్ 5జి ఫోన్ సహా బడ్స్ ఎక్స్1లను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఎం6 ప్లస్‌ను గ్లాస్‌డిజైన్, 108 ఎంపి కెమెరా వంటి ప్రధాన ఫీచర్లతో ఆవిష్కరించింది. 6జిబి, 128జిబి 6జీబీం128జీబీ స్టోరేజీ వేరియంట్ ధరను రూ.11,999గా, 8జిబి ర్యామ్, 128 జిబి స్టోరేజ్ ధరను రూ.13,499గా నిర్ణయించింది. రెండు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్లు పేర్కొంది.

మూడు సెషన్లలో రూ.22 లక్షల కోట్లు ఫట్

- సెన్సెక్స్ మరో 166 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడు సెషన్లలో పడిపోయాయి. మంగళవారం 166 పాయింట్లు నష్టపోయి 78,593కు తగ్గింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 63 పాయింట్లు కోల్పోయి 23,992 వద్ద ముగిసింది. నిఫ్టీ-50లో 29 స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. కాగా గడిచిన మూడు సెషన్లలో బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ ఏకంగా రూ.22 లక్షల కోట్లు ఆవిరయ్యింది. దాదాపు నాలుగు శాతం మార్కెట్ విలువ పతనమయ్యింది. ఆగస్టు ఒకటో తేదీన సెన్సెక్స్ 82,129 పాయింట్ల జీవిత కాల గరిష్టాన్ని తాకింది. ఆ తర్వాత నుంచి మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మంగళవారం ఇంట్రా ట్రేడింగ్‌లో 1000 పాయింట్ల గరిష్టానికి చేరినప్పటికీ.. ఆ తర్వాత బ్యాంకింగ్, టెలికం, ఆటో షేర్లలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో తుదకు 166 పాయింట్ల నష్టాన్ని చవి చూసింది. బిఎస్ఇ మిడ్ క్యాప్ 0.71 శాతం, స్మాల్ క్యాప్ 0.57 శాతం చొప్పున తగ్గాయి.

రుషిల్ డెకర్ అమ్మకాల్లో 16% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో రుషిల్ డెకర్ నికర అమ్మకాలు 15.91 శాతం పెరిగి రూ.223.50 కోట్లుగా నమోదయ్యాయి. ప్లైవుడ్, ఎండిఎఫ్ బోర్డ్స్, లామినేషన్స్ రంగంలోని ఈ కంపెనీ 2023 జూన్ త్రైమాసికంలో రూ.192.82 కోట్ల అమ్మకాలు చేసింది. ఇదే సమయంలో రూ.12.20 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ1లో 0.95 శాతం పెరిగి రూ.12.31 కోట్లుగా చోటు చేసుకున్నాయి.

ఎన్ఇసిసి లిమిటెడ్ లాభాల్లో 147 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : అంతర్జాతీయ, జాతీయ వాణిజ్య సరుకుల రవాణ సంస్థ నార్త్ ఈస్టర్న్ కారీయింగ్ కార్పొరేషన్ (ఎన్ఇసిసి) లిమిటెడ్ 2024 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో 147 శాతం వృద్ధితో రూ.3.67 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1.49 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో కంపెనీ అమ్మకాలు రూ.83.85 కోట్లుగా ఉండగా.. గడిచిన జూన్ త్రైమాసికంలో 7.42 శాతం తగ్గి రూ.77.63 కోట్లుగా నమోదయ్యాయి.

ఎల్ఐసి నుంచి నాలుగు కొత్త ప్లాన్లు

- యువ టర్మ్, డిజి టర్మ్ పాలసీలు
- మరో రెండు ఆన్‌లైన్ పథకాల ఆవిష్కరణ



హైదరాబాద్ : ప్రభుత్వ రంగ దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసి నాలుగు సరికొత్త పాలసీలను ఆవిష్కరించింది. యువ టర్మ్, డిజి టర్మ్, యువ క్రెడిట్ లైఫ్, డిజి క్రెడిట్ లైఫ్ పేరిట టర్మ్ పాలసీలను విడుదల చేసింది. టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించడంతో పాటు, లోన్ రీపేమెంట్స్‌లోనూ ఆర్థిక భద్రత కల్పించడం వీటి ముఖ్య లక్ష్యమని ఆ సంస్థ స్పష్టం చేసింది. యువ టర్మ్, క్రెడిట్ లైఫ్ అనేవి ఆఫ్‌లైన్ పాలసీదారులకు, డిజిటర్మ్, డిజి క్రెడిట్ లైఫ్ అనేవి ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయని ఎల్ఐసి తెలిపింది. యువటర్మ్, డిజిటర్మ్ పాలసీ నాన్ పార్టిసిపేటింగ్, నాన్ లింక్డ్, లైఫ్, ఇండివిడ్యువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్. ఈ పాలసీ తీసుకోవడానికి కనీస వయసు 18 ఏళ్లు. గరిష్ట వయసు 45 ఏళ్లుగా ఎల్ఐసి నిర్ణయించింది. కనీస సమ్ అష్యూర్డ్ రూ.50 లక్షలు. గరిష్ఠంగా రూ.5 కోట్ల బీమా హామీతో పాలసీ తీసుకోవడానికి వీలుంది. యువ క్రెడిట్ లైఫ్, డిజి క్రెడిట్ లైఫ్ ప్లాన్లు పూర్తిగా డిక్రీజింగ్ టర్మ్ పాలసీ తీసుకొనేందుకు కనీస వయసు 18 ఏళ్లు. గరిష్ఠ వయసు 45 ఏళ్లు. ఏళ్లు గడుస్తున్న కొద్దీ ఇందులో డెత్ బెనిఫిట్ కింద ఇచ్చే మొత్తం తగ్గుతూ ఉంటుంది.

మొక్కలు సరే... సంరక్షణేది...!

- నాటే రోజు ఆర్భాటం.. ఆ తర్వాత రక్షణ గాలికి
- నాటిన వాటిల్లో 80 శాతమే బతికినట్టు రికార్డులు
- టీ గార్డ్స్.. నీటి లభ్యత కరువు
- తొమ్మిదేండ్లలో 292 కోట్ల మొక్కలకు.. రూ.11,747 కోట్లు ఖర్చు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అడవిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడేదీ అడవే. అందుకే క్షీణించిన అడవుల్ని పునరుద్ధరించడం, అటవీ విస్తీర్ణాన్ని పెంచడమే లక్ష్యంగా హరిత హారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వంలో తొమ్మిది విడతల్లో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కొత్త ప్రభుత్వం కూడా మొక్కలు నాటేందుకు పూనుకుంది. జులైలో మొక్కలు నాటేందుకు చూపుతున్న ఆర్భాటం, ఆ తర్వాత వాటిని సంరక్షించేందుకు చూపని పరిస్థితి ఉంది. అందుకే నాటిన మొక్కల్లో సగమే బతికిబట్టకడుతున్నాయి. టీ గార్డ్స్ ఏర్పాటు చేయడం, నీరు పోయడంలో శ్రద్ధ చూపకపోవడంతో లక్షలాది మొక్కలు ఎండిపోతున్నాయి. రహదారులు, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం కాల్చివేతతో బతికిన మొక్కలు సైతం కాలిబూడిదవుతున్నాయి.

33 శాతం అడవులు ఉన్న రాష్ట్రంలో తెలంగాణను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో చేపట్టిన హరితహారం కార్యక్రమం మంచి ఫలితాల్నే ఇచ్చింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది విడతల్లో 292 కోట్ల మేర మొక్కల్ని నాటారు. ఇందు కోసం రూ.11,747 కోట్ల వరకు ఖర్చు చేసినట్టు అధికారిక వర్గాల సమాచారం. రాష్ట్రంలో 28 శాతం అడవులు విస్తరించాయని, మరో 5 శాతం అడవుల్ని పెంచితే 33 శాతానికి చేరుకుంటామని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోనూ 20.80 కోట్ల మొక్కల్ని నాటారు. 3.5 శాతం మేరకు అటవీ విస్తీర్ణం పెరిగినట్టు చెబుతున్నారు. అటవీ శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, మున్సిపల్, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ఉపాధి హామీ నిధుల ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి 22 రకాల మొక్కల్ని పెంచడం, వాటిని వర్షాలు పడగానే జులైలో నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులకు ఇరువైపులా, సింగూరు, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాలు, కాల్వల ఒడ్డున, బంజరు, కొండ భూములు, గృహ కాలనీలు, కమ్యూనిటీ స్థలాలు, భవనాలు, అర్బన్ పార్కులు, మున్సిపల్ పార్కులు, గ్రామ కంఠం భూములు, పారిశ్రామిక ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ఈ ఏడాది సంగారెడ్డి జిల్లాలో 35 లక్షలు, మెదక్ జిల్లాలో 34 లక్షలు, సిద్దిపేట జిల్లాలో 20.03 లక్షల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మూడు జిల్లాల్లోని నర్సరీల్లో పెంచిన మొక్కల్ని నాటేందుకు అధికారులు తీసుకెళు తున్నారు.

మొక్కల సంరక్షణ గాలికి..

మొక్కలు నాటే కార్యక్రమం ఆర్భాటంగా సాగుతున్నప్పటికీ ఆ తర్వాత వాటిని సంరక్షించే పనిని మాత్రం గాలికి వదిలేస్తున్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ మొక్కలు నాటి ఖర్చు రెండింతలు చూపారని తెలిసింది. సంగారెడ్డి జిల్లాలో సింగూరు ప్రాజెక్టు ప్రాంతంలో 500 మొక్కలు నాటితే ప్రస్తుతం పట్టుమని పది కూడా పెరగలేదు. ఆందోల్, పుల్కల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, కంగ్టి, సిర్గాపూర్ అనేక మండలాల్లోనూ నాటిన మొక్కలు కనిపించట్లేదు. మున్సిపల్, గ్రామ పంచాయతీల్లో నాటిన మొక్కలకు రక్షణ లేదు. టీ గార్డ్స్ ఏర్పాటు చేయకపోవడంతో మేకలు, ఆవులకు ఆహారంగా మారాయి. సిద్దిపేట జిల్లాలో రాజీవ్ రహదారికి ఇరువైపుల నాటిన మొక్కల్ని రక్షించడంలో శ్రద్ధలేదు. ఇటీవల కలెక్టరేట్ సమీపంలో రహదారి వెంట చెత్తాచెదారాన్ని తగుల బెట్టడంతో ఇరువైపుల పెరిగిన హరితహారం మొక్కలు కాలి బూడిదయ్యాయి. సంగారెడ్డి మండలంలోని కులబ్‌గూర్‌లో హరితహారం కింద ఖరీదైన మొక్కలు నాటారు. ఒక్కో మొక్కను రెండు నుంచి ఐదు వేల ఖరీదు చేసే ఔషధ మొక్కలు నాటారు. వాటికి నీళ్లు పోయకపోవడంతో ఎండిపోయాయి. ఇటీవల వాటి స్థానంలో మళ్లీ మొక్కలు తెచ్చి అధికారులు నాటించారు. బంజరు, కొండ ప్రాంత భూముల్లో తేమ తక్కువగా ఉండటం వల్ల వర్షాకాలంలోనే పచ్చపడి ఆ తర్వాత అవి ఎండిపోతున్నాయి. గీత వృత్తిదారులకు ఉపాధి కల్పించేందుకు నాటిన ఈత మొక్కలు సైతం 40 శాతం కూడా బతకలేదని సమాచారం. మెదక్ జిల్లాలో నర్సాపూర్, మనోహరాబాద్, వడియారం, పరికిబండలో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కుల్లో నాటిన మొక్కల సంరక్షణలోనూ నిర్లక్షం కొనసాగుతోంది.

హరిత హారం లెక్కలపై ఆరా

హరిత హారం పేరిట నాటిన మొక్కలెన్ని..? పెట్టిన ఖర్చెంత..? బతికిన మొక్కలెన్ని..? ఒకటికి రెండు మూడు సార్లు మొక్కలు నాటి బిల్లులు పొందిన వైనంపై ఆరా తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గత ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమంలో మాయ లెక్కలు చూపి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు తమ విచారణలో తేలిందని ప్రస్తుత ప్రభుత్వం చెబుతోంది. టీ గార్డ్స్ కొనుగోళ్ల సంఖ్యలోనూ తేడాలున్నాయంటున్నారు ప్రభుత్వ పెద్దలు. నీటిని పోసేందుకు అయిన ఖర్చులు, మొక్కల ఖరీదు, నర్సరీల్లో పెంచిన మొక్కల సంఖ్యపై ఆరా తీస్తున్నారు.

నిర్వహణ ఖర్చుల్లేకుండా రక్షణ ఎలా సాధ్యం

మొక్కలు నాటేందుకు అయ్యే ఖర్చులకు నిధుల్ని సమకూరుస్తున్న ప్రభుత్వం వాటిని రక్షించేందుకు మాత్రం శ్రద్ధ చూపట్లేదు. సామాజిక బాధ్యతగా మొక్కల్ని కాపాడుకోవాలని ఉపన్యాసాలు ఇవ్వడం వరకు బాగానే ఉన్నా నిర్వహణ ఖర్చులె వరిస్తారని పలువురు మాజీ సర్పంచ్‌లు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా సంరక్షణా చర్యలు చేపడుతు న్నామని, జీయో ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షణ పెరిగిందని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.

వాయనాడ్ ప్రమాదంలో 53 మంది విద్యార్థులు గల్లంతు



తిరువనంతపురం : వయనాడ్ కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో 53 మంది పాఠశాల విద్యార్థులు గల్లంతు లేదా మరణించి ఉంటారని కేరళ ప్రభుత్వం సోమవారం తెలిపింది. మంగళవారం వాయనాడ్‌లో రాష్ట్ర సాధారణ విద్యాశాఖ మంత్రి వి శివన్‌కుట్టీ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. అలాగే ముగ్గురు విద్యార్థులు తమ తల్లిదండ్రులు గల్లంతయ్యారని ఫిర్యాదు చేశారని చెప్పారు. అలాగే 49 మంది విద్యార్థుల కుటుంబాలకు చెందిన ఇళ్లు పూర్తిగా ధ్వంసం కావడం లేదా పాక్షికంగా దెబ్బతినడం జరిగిందని చెప్పారు. మెప్పాడిలోని వొకేషనల్ హైయర్ సెకండరీ పాఠశాల, వెల్లార్‌మలలోని బాలికల లోయర్ ప్రైమరీ పాఠశాల పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు. ప్రభుత్వం త్వరలో వీటిని పునర్మిస్తుందని వెల్లడించారు. కొండచరియలు విరిగిపడిన బాధితుల కోసం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించిన మోడల్ టౌన్‌షిప్‌లోనే ఈ పాఠశాలలను ప్రభుత్వం నిర్మించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అలాగే ఈ ప్రమాదంలో అనేక మంది విద్యార్థులు తమ కంప్యూటర్లు, సర్టిఫికెట్లు, పాఠ్యపుస్తకాలు, ఇతర స్టడీ మెటీరియల్‌లను పోగొట్టుకున్నారని, ప్రభుత్వం వీటిని భర్తీ చేస్తుందని చెప్పారు. బాధిత ప్రాంతాల్లో విద్యార్థులకు ఫస్ట్ టెర్మ్ పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేసినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం పునరావస కేంద్రాలుగా ఉపయోగిస్తున్న పాఠశాలల్లో వచ్చే 20 రోజుల్లో తరగతులను పున:ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు.

ప్లాంటేషన్ కార్మికులకు ఆర్థిక సాయం

కొండచరియలు విరిగిపడిన ప్రమాదం కారణంగా జీవనోపాధి కోల్పోయిన ప్లాంటేషన్ కార్మికులకు కేరళ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేస్తుందని మంత్రి శివన్‌కుట్టీ తెలిపారు. కార్మిక శాఖ ద్వారా ప్రాథమికంగా రూ. ఒక లక్ష చొప్పున ఒకొక్క కార్మికుడికి అందచేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు కూడా ఈ పథకం వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరిన ప్లాంటేషన్ కార్మికుల చికిత్స వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి చెప్పారు.

392కు చేరిన మృతుల సంఖ్య

వాయనాడ్ ప్రయాదంలో మృతుల సంఖ్య మంగళవారానికి 392కు చేరుకుంది. ఇంకా 180 మంది అచూకీ తెలియాల్సి ఉంది. ఈ వివరాలను కేరళ ఏడీజీపీ (శాంతిభద్రతలు) ఎంఆర్ అజిత్ కుమార్ తెలిపారు. ప్రమాద ఘటనలో సహాయక, గాలింపు కార్యక్రమాలు ఎనిమిదో రోజైన మంగళవారం కూడా కొనసాగినట్లు చెప్పారు. అలాగే, సహాయక, గాలింపు కార్యక్రమాలు తుది దశకు చేరుకున్నాయని, తరువాత దశల్లో సాధరణంగా చేరుకోలేని ప్రాంతాలపై దృష్టి పెడతామని చెప్పారు.

జెన్‌కోలో బదిలీలు చేపట్టండి

- తెలంగాణ విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని తెలంగాణ విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థికశాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తమ సమస్యల్ని తీసుకెళ్లాలని కోరుతూ విద్యుత్‌సౌధలోని టీజీజెన్‌కో డైరెక్టర్ (ఎఫ్ఏసీ)కి వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది మార్చి 31నాటికి పదేండ్ల సర్వీసు పూర్తిచేసుకున్న ఉద్యోగులను బదిలీ చేయాలని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నెహ్రూ, ఎస్ భాస్కర్ కోరారు. విద్యుత్‌సౌధలో పనిచేస్తున్న వారికి కూడా దీన్ని వర్తింపచేయాలని కోరారు. ఉద్యోగుల పిల్లల చదువులు, కుటుంబ బాధ్యతలకు ఇబ్బందులు లేకుండా బదిలీలు చేపట్టాలనీ, వ్యక్తిగతంగా ఒక స్టేషన్ నుంచి మరో స్టేషన్‌కు బదిలీలు కోరుకునే వారినీ పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు.

ఏపీలమద్యం దుకాణాల్లో రిజర్వేషన్!

గౌడ, ఈడిగ సామాజిక తరగతులకు ప్రాధాన్యత



అమరావతి : మద్యం దుకాణాల కేటాయింపుల్లో కొన్ని సామాజిక తరగతులకు రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. త్వరలో ప్రకటించనున్న నూతన మద్యం పాలసీలో ఈ మేరకు ప్రతిపాదించనున్నారని సమాచారం. మద్యం పెద్ద ఆదాయ వనరుగా మారడంతో రెండు దశాబ్దాలుగా ఈ వ్యాపారంలోకి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు చొరబడ్డారు. దీంతో సాంప్రదాయంగా కల్లుగీత వృత్తిలో వుంటున్న వారు ఈ రంగంలో కొనసాగలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గౌడ, ఈడిగలకు ప్రాధాన్యత ఇచ్చేలా మద్యం దుకాణాల కేటాయింపు ల్లో రిజర్వేషన్ విధానాన్ని అమలుచేయాలని నిర్ణయించినట్లు సమాచారం. సోమవారం జరిగిన కలెక్టర్‌ల రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఈ దిశలో కొన్ని సూచనలు చేశారు. గౌడ, ఈడిగ సామాజిక తరగతులవారు సాంప్రదాయంగా కల్లు విక్రయాలు చేస్తారని, వారికి మద్యం షాపుల్లో 15 నుంచి 20 శాతం షాపులను కేటాయించే అంశంపై ఆలోచన చేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే పొరుగున ఉన్న తెలంగాణలో ఈ తరహా విధానం అమలులో ఉండటం గమనార్హం. ఆ రాష్ట్రంలో మద్యం దుకాణాల్లో గౌడ సామాజిక తరగతికి 15 శాతం, ఎస్‌సిలకు 10, ఎస్‌టిలకు 5 శాతం షాపులు కేటాయిస్తున్నారు. రాష్ట్రంలోనూ ఈ తరహా విధానాన్నే అమల్జేయనున్నట్లు సమాచారం.

గడిచిన ఐదేళ్ల కాలంలో మద్యం విక్రయాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సిబిసిఐడి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. మరోవైపు నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు ఇచ్చేలా ఆరు రాష్ట్రాల్లో మద్యం విధానాన్ని అధ్యయనం చేసేందుకు నాలుగు కమిటీలను ఏర్పాటు చేసింది. ఉత్తర ప్రదేశ్, రాజస్తాన్, కేరళ, తమిళనాడు, తెలంగాణా, కర్నాటక రాష్ట్రాల్లో ఆయా కమిటీలు అధ్యయనాన్ని ప్రారంభించింది. ఆ కమిటీలు ఈ నెల 12 తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నాయి. ఆ నివేదిక ఆదారంగా రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించనుంది.

రెవెన్యూ శాఖలో పదోన్నతులు కల్పించండి

- డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రెవెన్యూ శాఖలో అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మంత్రిని పదోన్నతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ స్థాయిలో అనుభవం ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. రైతులకు మేలు చేసేలా, బలోపేతానికి ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కొత్త ఆ చట్టం-2024 ముసాయిదా చాలా బాగుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఆర్వోఆర్ చట్టంతో రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. దేశంలో ఉత్తమైన చట్టంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. దీంతో పాటు ఇటీవల 9 మంది తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కొత్త ఆర్వోఆర్ చట్టం ముసాయిదాకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించినందుకు సంఘం నేతలను మంత్రి అభినందించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాహనాల బిల్లులను సైతం త్వరగా మంజూరు చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కోరారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. గ్రామానికో అధికారిని నియమించే విషయంలో రెవెన్యూ శాఖలో అనుభవం ఉన్న వారికే అవకాశం ఇస్తే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు బి.గీత, ఎస్.నిర్మల, ఎల్. సుధా, రామ్మూర్తి, వెంకటేశం, ఎం.జయమ్మ విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు.

వరద కాలువకు గండి

- అనుముల మండలం మారేపల్లి 36 కి.మీ వద్ద భారీ గండి
- నీట మునిగిన పంట పొలాలు
- నీటి విడుదల నిలిపివేసిన నీటి పారుదల అధికారులు
- కంప చెట్లు, బండ రాళ్లు తొలగించాలని నవతెలంగాణలో వరుస కథనాలు



నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ అనుముల మండలం మారేపల్లి 36వ కి.మీ రాయి వద్ద మంగళవారం తెల్లవారుజామున సాగర్ వరద కాలువకు గండి పడింది. యాచారం నుంచి మారేపల్లి మీదుగా కొనసాగే కాలువకు ఒక్కసారిగా గండి పడటంతో పంటలు నీట మునిగిపోయాయి. సాగర్ వెనుక జలాల నుంచి లో లెవెల్ కాలువ ద్వారా ఈ నెల 2న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి నీటి విడుదల చేశారు. కాలువల మరమ్మతు పనులు చేయకపోవడంతో కంప చెట్లు మొలిచి నీటి ప్రవాహం ముందుకు సాగక.. ఒక్కసారిగా గండి పడిందని రైతులు తెలుపుతున్నారు. నీటి విడుదలతో పంటలు పండించుకుందామనుకున్న రైతుల్లో కాలువ గండితో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, గండిపడిన విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ అధికారులు కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. యుద్ధప్రాతిపదికన అధికారులు గండి పనులు చేపట్టనున్నట్టు సమాచారం. సాగర్ వరద కాలువ 85 కిలోమీటర్ల ఉండగా.. 36 డిస్ట్రిబ్యూటరీ కాలువలు ఉన్నాయి. వీటి ద్వారా 80 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు 200 చెరువులను నింపడం, 250 గ్రామాలకు తాగు నీరు అందిస్తున్నారు. ఇంత ప్రాముఖ్యత ఉన్న ఈ మెయిన్ వరద కాలువ, డిస్ట్రిబ్యూటరీలు అస్తవ్యస్తంగా మారడంలో అధికారుల నిర్లక్ష్యమే కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. రెండేండ్లుగా సాగర్ డ్యామ్ నిండకపోవడంతో సాగునీరు లేక ఇబ్బందిపడ్డ రైతులు.. ఈ యేడు సాగర్ జలాశయం నిండి నీరు విడుదల చేయడంతో ఆనంద వ్యక్తం చేస్తున్న రైతుల ఆశలు.. ఐదు రోజులకే చెల్లాచెదురై పోయింది. సాగర్ కాలువల్లో రెండేండ్లుగా పేరుకుపోయిన కంపచెట్లు, బండరాళ్లు తొలగించకపోవడంతో నీరు విడుదల చేసిన ఐదురోజుల్లోనే గండి పడిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో కాలువల స్థితిగతులను పరిశీలించి మరమ్మత్తులు చేయించాల్సిన అధికారులు నీళ్ల విడుదల చేసే వరకు కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో నీళ్లకు ఎలాంటి అడ్డంకి లేకుండా సమస్యను పరిష్కరించాలని రైతులు వేడుకున్నా ఫలితం లేకుండా పోయింది. అంతేకాదు, 'నవ తెలంగాణ'లో వరద కాలువల్లో కంపచెట్ల తొలగింపు' చేయాలని వచ్చిన వరుస కథనాలు అధికారుల దృష్టికి వెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన గండి పూడ్చి శాశ్వత పరిష్కారం చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

రెండు, మూడు రోజుల్లో మరమ్మతులు చేపట్టి నీటిని విడుదల చేస్తాం: ఏఎంఆర్పీ జేఈ మల్లయ్య

మంగళవారం తెల్లవారుజామున అనుముల మండలం మారేపల్లి వద్ద వరద కాలువకు గండి పడింది. రైతుల ద్వారా విషయం తెలుసుకొని వెంటనే నీటివిడుదల నిలిపి వేశాం. అక్కడికి జిల్లా నీటి పారుదల అధికారులు, ఏఎంఆర్పీఎస్ ఈ. నాగేశ్వర్ రావు అక్కడికి వెళ్లి పరిశీలిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో మరమత్తులు చేపట్టి నీటి విడుదల చేస్తాం. రైతులు ఆందోళన పడొద్దు.

ఫిజి పురస్కారం అందుకున్న రాష్ట్రపతి



సువా : ప్రస్తుతం ఫిజి పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం కంపానియన్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ఫిజిని అందుకున్నారు. మంగళవారం ఈ అవా ర్డును అందుకున్న సందర్భంగా ద్రౌపది ముర్ము మాట్లాడుతూ రెండు దేశాల మధ్య సంబంధాలను కొనియాడారు. అలాగే ఫిజితో మరింత బలమైన, దృఢమైన, సంపన్నమైన సంబంధాలను ఏర్పాటు చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఫిజి పార్లమెంట్‌ను ఉద్దేశించి కూడా ఆమె ప్రసంగించారు.

విస్తీర్ణం పరంగా భారత్, పిజిల మధ్య చాలా వత్యాసం ఉన్నప్పటికీ ఈ రెండు దేశాల్లోనూ శక్తివంతమైన ప్రజాస్వామ్యం వంటి అనేక ఉమ్మడి అంశాలు ఉన్నాయని అన్నారు. కాగా, ఫిజి, న్యూజిలాండ్, తైవాన్-లెస్టే దేశాల్లో ఆరు రోజుల పర్యటన కోసం సోమవారం రాష్ట్రపతి న్యూఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లారు.

మళ్లీ ఆసుపత్రిలో చేరిన అద్వానీ

న్యూఢిల్లీ : మాజీ ఉప ప్రధానమంత్రి, బిజెపి నాయకులు లాల్ కృష్ణ అద్వానీ మంగళవారం ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. 96 ఏళ్ల అద్వానీ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, ఆయన్ను పరిశీలనలో ఉంచామని వైద్యులు తెలిపారు. గత నెల జూలై 3న కూడా అద్వానీ అపోలో ఆసుపత్రిలో చేరారు. ఒకరోజు తరువాత డిశ్చార్జీ అయ్యారు. దానికి వారం రోజుల ముందు కూడా అద్వానీ వృద్ధాప్య వయస్సు సంబంధిత సమస్యలతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఒక రోజు తరువాత డిశ్చార్జ్ అయ్యారు.